VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

# విశాలాంధ్ర

702893

నంపుటి 18 నంచిక 245] విజయవాడ 10—12—1968 మంగళవారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు ఆదివారం నంచిక 15 పైసలు

| | ఏజంటుద్వారా | పోస్టుద్వారా |
|---|---|---|
| నంవత్సరానికి | రు 44-00 | రు 68-00 |
| 6 నెలలకు | రు 22-00 | రు 29-00 |
| 3 నెలలకు | రు 11-25 | రు 14-50 |
| నెలకు | రు 3-75 | రు 5-00 |

100% తెలివైన సూటింగులకు, షర్టింగులకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు
గవర్నరుపేట • విజయవాడ

# హర్యానా కాంగ్రెస్ నుంచి 16 మంది శాసనసభ్యుల నిష్క్రమణ

## శ్రీ భగత్‌దయాళ్‌శర్మ అధ్వర్యాన 43 మందిసభ్యులతో క్రొత్తగ్రూపు ఏర్పాటు

### ఆరు నెలలయినా గడవకముందే బన్సీలాల్ ప్రభుత్వానికి తుది ఘడియలు

చండీగఢ్, డిసెంబరు 9

హర్యానా శాసనసభలోని 16 మంది కాంగ్రెస్ శాసన సభ్యులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ భగత్‌దయాళ్‌శర్మ నాయకత్వాన కాంగ్రెస్‌పార్టీకి రాజీనామాచేసి నేడు ప్రతిపక్షంలో చేరారు.

ఈ రాజీనామాల ఫలితంగా శాసనసభలో కాంగ్రెస్ సంఖ్యా బలం 82 కి తగ్గిపోయింది. ప్రతిపక్ష ఐక్య సంఘటన బలంకి పెరిగింది. సభలోని మొత్తం స్థానాలు 81. ఒక స్థానం ఖాళీగావుంది.

రాజీనామా చేసిన సభ్యులు శ్రీ బి. డి. శర్మ నాయకత్వాన ప్రతిపక్షంతో ఐక్య సంఘటనను ఏర్పరచుకున్నారు

రాజ్యసభ సభ్యుడైన శ్రీ శర్మ నేడిక్కడ పత్రికాగోష్ఠిలో ఈ విషయాన్ని ప్రకటించారు. మరో కాంగ్రెసు శాసనసభ్యుడు శ్రీ దయాకిషన్ కూడా పత్రికాగోష్ఠికి హాజరైనారు.

తన పక్షానికి చెందిన ముగ్గురు సభ్యులను ప్రభుత్వం డిస్మిస్ చేసినందున వారు వండీఘర్ చేరుకోలేక పోయారని శ్రీ శర్మ చెప్పారు.

క్రొత్త ఐక్య సంఘటనకు సంయుక్త విధాయక్ దళ్ అని నామకరణం చేశారు. దానిలో జనసంఘ్, విశాల హర్యానా పార్టీ, స్వతంత్ర పార్టీ భారతీయ క్రాంతి దళ్ ఇండిపెండెంట్లు వున్నారు.

ఈ పరిణామ తదుపరి కొలది సేపటికి ప్రతిపక్ష నాయకుడు శ్రీ రావు బీరేంద్రసింగ్ ఇతర పార్టీల ప్రతినిధులతో గవర్నర్ శ్రీ ధర్మవీర తిని కలుసుకోనేందుకు రాజభవన్‌కు వెళ్ళారు.

#### శర్మ బహిష్కరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 9

కాంగ్రెసుపార్టీ సభ్యత్వంనుండి హర్యానా మాజీ ముఖ్యమంత్రి శ్రీ భగవత్ దయాళ్ శర్మ నేడు సస్పెండ్ చేయబడ్డారు.

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ ఏకగ్రీవంగా గైకొన్న ఈ నిర్ణయాన్ని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేటి ఉదయం ఇక్కడి పత్రికాగోష్ఠిలో ప్రకటించారు.

పార్లమెంటరీ పార్టీ నేటి ఉదయం అత్యవసర సమావేశం జరిపి బన్సీలాల్ మంత్రివర్గానికి తన మద్దతును ఉపసంహరించుకోవాలని శ్రీ శర్మ, అతని అనుయాయులు గైకొన్న నిర్ణయం వల్ల ఏర్పడిన పరిస్థితిని పరిశీలించింది

తిరుగుబాటు శాసనసభ్యులకు సంబంధించి నంత వరకు ఎంటువంటి చర్యలు తీసుకొనుట లేదని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

ఎంత మంది ఈ తిరుగుబాటు వర్గంలో చేరింది ఇప్పటికిప్పుడే తెలియలేదని ఎరిసి తిని గమనిస్తున్నామని ఆయన చెప్పారు.

ఏవిధమైన క్రీవర్యలు తీసుకోవలదని ఆయన హర్యానా కాంగ్రెస్ శాసనసభ్యులకు విజ్ఞప్తి చేశారు.

హర్యానా కాంగ్రెస్‌లో గట్టి వ్యక్తి అయిన శర్మను బహిష్కరించాలన్న నిర్ణయం ఏకగ్రీవంగా జరిగింది. ఇంతవరకు ఎరిస్థితిని చక్కదిద్దుటలో కాంగ్రెస్ అధ్యక్షుని పాత్రపై సభ్యులలో విన్నాభిప్రాయాలు వ్యక్తమైనవి శ్రీ శర్మ బహిరంగంగా ధిక్కారణ వైఖరి తీసుకున్నారని, నాయకత్వం దృఢంగా వ్యవహరించాలని భావించారు. పార్టీ లో క్రమశిక్షణను పరిరక్షించాలను కున్నారు.

ఇటువంటి ఎద్దరులను కొనసాగ నివ్వరాదు. క్రమశిక్షణా రాహిత్యాన్ని సహించరాదు అని నిజలింగప్ప చెప్పారు.

సభ్యత్వంనుండి సస్పెండ్ చేయడం పార్టీ నిబంధనావళిలోని తొలి క్రమశిక్షణా చర్య. కాంగ్రెస్ టికెట్‌పై శాసనసభకు ఎన్నికైనవారు సంస్థకు అనుకూలంగానే వుండాలన్నారు.

ఫిరాయింపుదారులను కొందరిని తీసుకొనేందుకు మంత్రివర్గాన్ని విస్తృతం చేయవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీబన్సీలాల్‌ను కోరుతారా? అన్న ప్రశ్నకు జవాబిస్తూ ముఖ్యమంత్రి ఏమి చేయబోతున్నదన్న విషయమై తామేమీ చెప్పబోవటంలేదని శ్రీ నిజలింగప్ప చెప్పారు. నేటి హర్యానా పరిణామాలను ఆయనతో చర్చిస్తానని, అన్నారు మాత్రమే ఏమివర్యతీసుకోవాలో నిర్ణయిస్తాం అన్నారు.

కేంద్ర పార్లమెంటరీ పార్టీ సమావేశానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్, ఆహార మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం. ఎరిశ్రమల మంత్రి శ్రీ ఫకృద్దీన్ అలీ అహ్మద్‌లు హాజరైనారు.

#### 42 మంది సభ్యులచే గవర్నర్‌కు మెమో సమర్పణ

బన్సీలాల్ మంత్రివర్గం మైనారిటీగా మారిపోయిందని తెలియచేసేందుకు 41మంది హర్యానా శాసనసభ్యులు శ్రీ రావు బీరేందర్ సింగ్ నాయకత్వాన రాష్ట్ర గవర్నరు శ్రీ ధర్మవీర్‌ని నేడుకలుసుకున్నారు.

42మంది శాసన సభ్యులు సంతకం చేసిన మెమోరాండం వారు గవర్నరుకు సమర్పించారు. హర్యానా శాసనసభలో మొత్తం 79 మంది సభ్యులు వున్నారు. శ్రీ బి. డి. శర్మ అనుయాయులు శ్రీ దయా కిషన్ నేడు శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేయటంతో శాసన సభలో రెండు ఖాళీలు వున్నాయి.

మెకారిటీ కోల్పోయినందుకు బన్సీలాల్‌ను రాజీనామా చేయవలసిందిగా కోరాలని, ఒక వేళ రాజీనామా చేసేందుకు శ్రీ బన్సీలాల్ నిరాకరించినట్లయితే మంత్రివర్గాన్ని డిస్మిస్ చేయాలని వారు ఇచ్చిన మెమోరాండంలో గవర్నరును కోరారు.

## తెలంగాణా కౌల్దారీ సవరణ చట్టం

### శాసనమండలి ఆమోదం

హైదరాబాదు, డిసెంబరు 9

ఆంధ్ర ప్రదేశ్ (తెలంగాణా ప్రాంత) కౌల్దారీ, వ్యవసాయ భూముల (సవరణ) చట్టాన్ని, ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంత) భూమిశిస్తు సవరణ చట్టాన్ని నేడు శాసనమండలి ఆమోదించింది. శాసనసభలోగదే ఆమోదించింది

ఆంధ్రప్రదేశ్ భూమిశిస్తు (హెచ్చింపు) బిల్లుపై చర్చ జరిగుతూండగా నేటి సమావేశం ముగిసింది.

## నల్లసముద్రంలోకి అమెరికా డిస్ట్రాయర్ల ప్రవేశం

ఇస్తాంబుల్, డిసెంబరు 9

రెండు అమెరికా డిస్ట్రాయర్లు నేడు భారతీయ కాలమానంప్రకారం 11.30 గంటలకు బొస్పరస్‌ద్వారా నల్లసముద్రంలోకి ప్రవేశించాయి.

మధ్యధరా ప్రాంతంనుండి నిన్న మధ్యాహ్నం బయలుదేరి రాత్రి అంతా మర్మర్‌సముద్రంలో గడిపాయి.

అమెరికా డిస్ట్రాయర్లు నల్లసముద్ర ప్రవేశం కమ్యూనిస్టు అని సోవియట్ యూనియన్ హెచ్చరించింది. గతంలో మూడిరిగానే సోవియట్ ఆక్షేపణ లెమీంద ఇతర దేశాల నౌకలు నల్లసముద్రంలో ప్రవేశించిన మూడిరిగానే అమెరికా నౌకలు మామూలు కార్యక్రమంలో భాగంగా ప్రవేశించినాయని అమెరికా రక్షణ శాఖ పేర్కొన్నది

## గుంటూరులో మహిళాపాఠశాల

### డిసెంబరు 23 నుండి 29 వరకు

హైదరాబాదు, డిసెంబరు 9

రాష్ట్ర మహిళాపాఠశాల యీ నెల 23 నుండి 29వ తేదీవరకుగుంటూరులో జరుగుతుంది. కావున జిల్లాకు యిద్దరు, లేక ముగ్గురు మహిళా కార్మికులను పంపించవలసిందిగా కోరుకున్నారు.

విప్లవాభివందనాలతో,
ఎన్ రాజశేఖరరెడ్డి,
ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి.

## ఉపాధ్యాయ నాయకులు శ్రీ చెన్నుపాటిలక్ష్మయ్య మృతి

విజయవాడ, డిసెంబరు 9

ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాతల్లో ప్రముఖులు, ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఉపాధ్యాయ సమాఖ్య అధ్యక్షులు శ్రీ చెన్నుపాటి లక్ష్మయ్య నేటి మధ్యాహ్నం 2 గంటల 5 నిమిషాలకు ఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యాలయంలో మృతి జెందారు.

కొంత కాలంగా ఆయన అస్వస్థులుగా వుంటున్నారు. శ్రీ లక్ష్మయ్య వయస్సు 58 ఏండ్లు. ఆయనకు ఒక కుమారుడు, ఒక కుమార్తె, ముదునలి తండ్రి వున్నారు.

శ్రీ లక్ష్మయ్య గుంటూరు జిల్లా, నరసరావు పేట తాలూకా వేలూరు గ్రామంలో జన్మించారు.

శ్రీ లక్ష్మయ్య ఎరిస్థితి రాత్రి విషమించింది. తర్వాత ఆయన తనను ఉపాధ్యాయ సమాఖ్య కార్యాలయానికి తీసికెళ్ళమని కోరారు. ఉపాధ్యాయ సమాఖ్య కార్యాలయంలోనే ఆయన తుది శ్వాస వదిలారు.

శ్రీ లక్ష్మయ్య ఉపాధ్యాయ చారిత్ర సంస్థాపకులు, సంపాదకులు.

1968 వరకు ఆయన శాసనమండలి సభ్యులుగా వున్నారు.

1942 నుంచి ప్రాథమిక ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాణానికి, విరామ మెరుగక పాటుపడిన వ్యక్తి శ్రీ లక్ష్మయ్య.

## రాయలసీమ కరువునివారణకు కేంద్ర ఆర్థిక సహాయం పూజ్యం

### శాసనసభలో ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, డిసెంబరు 9

రాయలసీమ కరువు నివారణకు కేంద్ర ప్రభుత్వం 1968-69 సంవత్సరానికి ఇంత వరకూ ఎలాంటిఆర్థిక సహాయమూఅందిం చలేదని ముఖ్యమంత్రినేడు శాసనసభప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

అయితే మైనర్ యిరిగేషన్, టూరిస్టు పరిక్షణకూ పథకాలను నిర్వహించేందుకూ ఒక ప్రత్యేక పైలట్ పథకాన్ని 1968 - 69 కి రు. 30.10 లక్షలవ్యయంతో ఆమోదించిందని, అనంతపురం జిల్లాలో నిరంతరం కరువు వాత పడుతున్న ప్రాంతాలకు యిది వర్తిస్తుందని అన్నారు. ఈమొత్తంలో 75 శాతం అంటే రు. 22.64 లక్షలు కేంద్రం భరించాలనీ, ఈ మొత్తంలో రు. 18.11 లక్షలు రుణంగానూ, రు. 4.53 లక్షలు గ్రాంటుగానూ యివ్వాలని చెప్పారు

ఈ సంవత్సరం అనంతపురం జిల్లాలో ఈ ప్రత్యేక పైలట్ పథకాన్ని అమలుజరపడానికి అవసరమైన నిధులు కేటాయించబడిన యన్నారు.

శ్రీమతి ఈశ్వరీబాయి అడిగిన ప్రశ్నకు జనసంబంధశాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ సమాధానం చెబుతూ, ప్రెస్ అక్రెడిటేషన్ కమిటీని తిరిగి ఏర్పాటుచేసే విషయం పరిశీలనలో వుందన్నారు.

శ్రీ రత్నసభాపతి అడిగినప్రశ్నకు మంత్రి సమాధానంచెబుతూ, జనసంబంధశాఖ అడిషనల్ డైరెక్టరుగా ఒక స్త్రీనియమించే విషయం ప్రభుత్వ పరిశీలనలో వుందన్నారు.

శ్రీ రామవరెడ్డి అడిగిన ప్రశ్నకు పరిశ్రమలమంత్రి శ్రీ పి. వి. గురుమూర్తి సమాధానం చెబుతూ, అంధ్రలో ప్రభుత్వ రంగంలో ఎరువుల ఫ్యాక్టరీ నెలకొల్పడానికి ఇండియన్ ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ దర్యాప్తు పూర్తి అయిందన్నారు.

శ్రీ పి. సత్యనారాయణరాజు అడిగిన ప్రశ్నకు సమాధానంచెబుతూ, బొగ్గుకోసమే ఎరువుల ఫ్యాక్టరీ 1970 జులై నాటికల్లా పూర్తికాగలదని భావిస్తున్నామని, ఈ ఫ్యాక్టరీ తొలిదశ నిర్మాణానికి రు. 8 కోట్ల 2 లక్షలు వ్యయమవుతుందనీ, ఇదిసాలీనా రు. 2½లక్షల విలువచేసే ఎరువులను ఉత్పత్తి చేస్తుందనీ అన్నారు.

డా॥ టి. ఎస్. మూర్తి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ 1966-67 సంవత్సరానికి సింగరేణి బొగ్గు గనులకు రు 9.90 లక్షల నష్టం వచ్చిందన్నారు. ఈ ఎరిస్థితిని నివారించడానికి ఈ కంపెనీ అనేక చర్యలు తీసుకుంటుందన్నారు.

## వాయిదా తీర్మానం త్రోసివేస్తూ స్పీకర్ రూలింగ్

### శాసన సభ్యుని ఇంటిపై దాడి సమస్యపై స

హైదరాబాదు, డిసెంబరు 9

"ప్రభుత్వం పూర్తి వివరణ జరపవలసిన పటనగా నేడు దీనిపై భావిస్తున్నాడు. అటువంటి జరిగిన ఎరిస్థితుల దృష్ట్యా ఏ చర్య తీసుకోడం ఉచితమనిభావిస్తే ప్రభుత్వం అట్టి చర్య తీసుకోవాలి" శాసన సభ సభ్యుడు శ్రీయస్. రాఘవరెడ్డి యింటిపై నవంబరు 24వతేదీ అర్ధరాత్రి పోలీసులుజరిపిన సోదాపై అన్ని ప్రతిపక్షాల నాయకులు, ఇండిపెండెంటు సభ్యుల మొత్తం 12 మంది ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానంపై శాసనసభ స్పీకరుశ్రీ బి వి సుబ్బారెడ్డి రూలింగియిస్తూ పై విధంగా తెలిపారు.

స్పీకరు పైమాటలు చెప్పి, తీర్మానాన్ని త్రోసివేశారు.

## భీముని పట్నంలో ఉపాధ్యాయులకు వేతనాలు నాస్తి

### శాసన సభలో మంత్రి వెల్లడి

హైదరాబాద్, డిసెంబరు 9

విశాఖజిల్లా భీమునిపట్నంలో మునిసిపాలిటీ అధ్యర్యాన ఒక అప్పర్ ప్రైమరీ స్కూలుతోపాటు ఏడు ఎలిమెంటరీస్కూళ్లు, ఒక హయ్యర్ సెకండరీ స్కూలు కలవని నేడు శాసనమండలిలో శ్రీ యస్. టి. పి వి. కూర్మాచార్యులు సావధాన ప్రశ్నకు విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సమాధానం చెప్పారు.

ఎలిమెంటరీ స్కూళ్లలోను, అప్పర్ ప్రైమరీ స్కూల్‌లోను 27 మంది ఉపాధ్యాయులు, హయ్యర్ సెకండరీ స్కూల్లో 28 మంది ఉపాధ్యాయులు లేరని అన్నారు. వారి నెల వేతనాలకు మొత్తం పైన రు. 12,700ఖర్చు అవుతుంది మునిసిపాలిటీకి 1968 69 సంవత్సరానికి రు. 60,000 లు గ్రాంటు వస్తుంది. కాని 1968-67 సంవత్సరానికి రు. 27 000మాత్రమే వెల్లించబడింది. ఆ మునిసిపాలిటీలోని ఒకటిన్నర గ్రాంటుకు రు 61,734-12 పైసలు అదనంగా దాచేసినందున, మిగిలిన గ్రాంటు యివ్వలేదు.

నిధులు లభించనందుకు 1968 నవంబరు నెలకు ఉపాధ్యాయులతోసహా మొత్తం సిబ్బందికి వేతనాలు యివ్వలేదు.

గత శనివారం మచిలీపట్నంలో హరిజన దినోత్సవం జరిగి ది. ఎలందపాలెంలో ఈ ఉత్సవం జరిగింది.

## శ్రీ డి. నరసరాజుకు సొలిసిటర్ జనరల్ పదవి?

న్యూఢిల్లీ, డిసెంబరు 9

ఆంధ్రప్రదేశ్ మాజీ అడ్వకేట్ జనరల్ శ్రీ డి. నరసరాజు త్వరలో సొలిసిటర్ జనరల్‌గా నియమించబడవచ్చునని విశ్వసనీయంగా తెలుస్తోంది.

## శాసనమండలిలో ప్రతిపక్షం వాకౌట్

### అభివృద్ధి పన్ను బిల్లుకు నిరసన

హైదరాబాద్, డిసెంబరు 9

అభివృద్ధి పన్ను బిల్లు (అడ్వాన్సు బెటర్‌మెంట్ లెవీ)ను వ్యతిరేకిస్తూనూ, అధికారపక్షం మొండి వైఖరిని నిరసిస్తూనూ, నేడు శాసనమండలిలో ప్రతిపక్షసభ్యులందరూ వాకౌట్ చేశారు.

ఈ బిల్లువల్ల రైతాంగం ఇంకా ఎక్కువ ఇక్కట్లపాలు కావలసివస్తుందని సభ్యులు హెచ్చరించారు.

జనసంఘ సభ్యుడు శ్రీ రామారావు మాట్లాడుతూ, 1955 లో ప్రభుత్వం తాను చెప్పిన దానిని తానే అమలు జరపడంలేదని విమర్శించారు. కుంటూ వెంటూవున్న సన్నకారు రైతాంగం తమభూమిని సాగులోకి తెచ్చుకోలేనిపరిస్థితులలో ఈబిల్లు, ఈసన్నకారురైతుల ఇక్కట్లను ఇనుమడింపు చేస్తుందని, ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తాము వాకౌట్ చేస్తున్నామనీ అన్నారు

దీనిపై రెవిన్యూమంత్రి శ్రీ వి వి రాజు సమాధానం చెబుతూ ఎది లక్షలు ఖర్చుపెట్టి నీటి వాడుదల సౌకర్యాలు కల్పించడానికి ఈ అభివృద్ధి లెవీని విధించడానికి ప్రభుత్వం ప్రయత్నపెడుతున్నదని అన్నారు. 66 శాతం రైతులు అభివృద్ధి లెవీలో 3/5 వంతులు చెల్లిస్తే, అ డబ్బు వసూలైనతరువాత ఎరిశ్రమ పూర్తి చేసే బాధ్యత ప్రభుత్వంపై వుంటుందన్నారు.

దీనిపై కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు ప్రసంగిస్తూ 1955 లో చేసిన శాసనం ప్రకారం యిప్పుడీ పన్ను విధించరాదని చెప్పారు. నీటి సౌకర్యాలు అందిన తరువాత మూడు సంవత్సరాల అనంతరం 20 దఫాలలో ఈ లెవీని వసూలు చేస్తామని లోగడ చెప్పిందనీ, సూత్రప్రాయంగా తమకున్న భూమిని సాగులోకి తెచ్చుకోలేని సన్నకారు రైతులు ఇంకా అనేక బాధలకు లోనుకావలసి వస్తుందని అన్నారు.

కరువు కాటకాలకు నిలయమైన రాయలసీమలో పులిచెందుల కాల్వను రు. 3 కోట్లతో నిర్మిస్తామని చెప్పి, తరువాత రైతులపై లెవీ విధించడం జరిగింది. అసలే రైతాంగం రుణభారంతో కృంగిపోతుంటే వారిపై ఈ విరమైన అభివృద్ధి పన్నులువేయడంలాల విచారకరమైన విషయమని శ్రీ వై. వి. కె. విమర్శించారు.

అంతేగాక కె సి. కెనాల్ క్రింద అనంగా నీరునుపొందేవారికేగాక, అన్నిపొలాల మీద లెవీ విధించడం జరిగిందన్నారు.

ఈ నాడు ప్రభుత్వం ప్రతి విషయం

(మిగతా 2 వ పేజీలో)

## అంధ్ర హెల్తు సర్వీసు గౌరవ కార్యదర్శి ప్రభృతుల అరెస్టు

### దొంగ వర్తకం చేస్తుండగా నిఘా శాఖచే పట్టివేత

హైదరాబాదు, డిసెంబరు 9

ఆంధ్ర ఉచిత హెల్తు సర్వీసు గౌరవ కార్యదర్శి శ్రీమతి కుమారుస్సీనా బేగం, సాంఘిక కార్యక్రమాల నిర్వహణకు ఏర్పడిన క్రిస్టియన్ సంస్థలో వ్యక్తిగత సంబంధాలు పెట్టుకుని, భువనగిరి తాలూకాలోని వనస్థర్తి గ్రామంలో అమెరికా గోధుమలను కొంతమందిద్వారా అమ్మించేందుకు విలవ చేసింది.

ఈమె ఆంధ్ర ప్రదేశ్ స్పెషల్ అండ్ పోలీసు సీనియర్ రిజర్వుడుఇన్‌స్పెక్టర్ భార్య.

అమెరికా ఉచితంగా యిచ్చిన వస్తువులను భువనగిరిలో అమ్ముతున్నట్లు నిఘాశాఖకు తెలిసింది. కుమారుస్సీనా బేగం నిఘా సంబంధించిన ఒకఏజంటు వద్దనుండి సత్యనారాయణ అనే వ్యక్తి 48 బస్తాల గోధుమలు కొన్నట్లు అచూకీ తెలిసింది. ఒకబస్తా గోధుమలు వెంకయ్యఅనేవ్యక్తికొన్నాడు. సత్యనారాయణ అమెరికా గోధుమలు అమ్ముతుండగా పంచాయతీదార్ల సమక్షంలో పట్టుబడ్డాడు. అతని యింటి సోదాచేసి 41 బస్తాల గోధుమలు స్వాధీనం చేసుకున్నారు. భువనగిరి రూరల్ పోలీసు స్టేషన్‌లో కేసు రిజిష్టరు చెయ్యబడింది.

కుమారుస్సీనా బేగం, శ్రీమతి బేగం భర్త హిజ్బేన్‌షాప్సు, బేగం ఏజంటు గులాం హుస్సేన్, ఎం. సత్యనారాయణ (కనవర్తి వాస్తవ్యులు) క్రిస్టియన్ సొసైటీతోసంబంధం గలవారుగా తెలియవస్తున్నది. మరికొందరు అరెస్టుచేయబడినట్లు నిఘాశాఖ తెలియచేసింది. మొత్తం పై నిఘాశాఖ 10 735 బస్తాల అమెరికా గోధుమలు పట్టుకుంది. వీరందరిపైన కేసులు పెట్టబడుతున్నాయి.

## మరో ఏడేండ్లనాటికి శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి

### రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, డిసెంబరు 9

శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టు పూర్తికావటానికి మరో 7 సంవత్సరాలు పడుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో చెప్పారు.

వచ్చే మార్చి మాసాంతానికి ఈ ప్రాజెక్టు నిర్మాణార్థం మొత్తం రు. 22 కోట్లు వ్యయం అవుతుందని అన్నారు. నాగార్జునసాగర ప్రణాళికలో ఈ ప్రాజెక్టు కోసం రు. 15 కోట్లు కేటాయించటం జరిగిందని తెలిపారు. అయితే రు. 30 కోట్ల మొత్తానికే ప్రణాళికా సంఘం ఆమోదించిందని ఆయన అన్నారు. అంటే ఈ ప్రాజెక్టు ఎని 4 వ ప్రణాళిక అయిన తర్వాత అయిదో ప్రణాళికా కాలానికి కూడా మిగులుతుందని అన్నారు

నాగార్జున ప్రణాళికా కాలానికి ప్రాజెక్టు ఎత్తు 660 అడుగులు పూర్తవుతుందని ప్రాజెక్టు పూర్తయినాక ఎత్తు 850 అడుగులు వుంటుందని అన్నారు.

## విజయవాడలో అగ్నిప్రమాదం

విజయవాడ, డిసెంబరు 9

విజయవాడ, మూడవరోడ్డులో ప్రభుత్వ కళాశాల ప్రక్క వీధిలో నేటి రాత్రి సుమారు 4 గంటలకు ఒక పాక అగ్నిప్రమాదానికి ఆహుతయింది.

ఆ పాకలో అద్దె కుటుంబాలవారు నివశిస్తున్నారు. సుమారు రు 2000 ల నష్టం సంభవించినట్లు అంచనా వేయబడింది.

ప్రమాదంలో యిద్దరికి శరీరం కాలగా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు.

## మూడేండ్లలో బిర్లాలచే రు. 150 కోట్లు ఆర్జన

న్యూఢిల్లీ, డిసెంబరు 9

1963-64 నుంచి 1966 - 67 సంవత్సరంలోగా బిర్లాల ఆస్తులు రు. 144.8 కోట్లు పెరిగాయని పరిశ్రమల అభివృద్ధి శాఖామంత్రి శ్రీ ఫకరుద్దీన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

శ్రీమతి యం. తల్వార్ ప్రశ్నకు మంత్రి జవాబు యిస్తూ ఇవి తాత్కాలిక అంచనా మాత్రమేనని అన్నారు.

1963-64 లో బిర్లాల ఆస్తుల విలువ రు 292 7 కోట్లు వుండగా ప్రస్తుతం రు. 437 5 కోట్లకు పెరిగాయని అంటే సుమారు 47 శాతం మేరకు వారి

(మిగతా 2 వ పేజీలో)

హెచ్చరిక
మీ వూరికే వస్తున్నాడు!
భయంకర బడాచోర్

నేటి పంచాయితీ రాజ్‌నుండి సమితి పరిషత్ రాష్ట్రాల వరకు ప్రజాపాలన పేరుతో ఇటు ప్రజలను అటు ప్రభుత్వాని దోపిడిచేస్తూన్న పెద్దమనుష్యుల అరాచకాలను కళ్లకు కట్టినట్లు చూపే ఉత్తమ సాంఘిక చిత్రం అని ఆబాలగోపాలం మెచ్చుకుంటున్న చిత్రం



ఎ.ఎన్.సి.సైనాన్సియర్స్ సమర్పిస్తు
సుగంధి ఫిక్చర్సు
గ్రామదేవతలు
దర్శకత్వం సి.యస్.రావు B.A.Lit. * సంగీతం పెండ్యాల * నిర్మాతలు బాబ్బిబాబు
కెమెరా నాగ్ రెడ్డి
VIJAYA
M.G.RANGA

కె. సి. కెనాల్ ప్రాంతంలో

# నిరుపేద రైతాంగంపై దారుణంగా పెనాల్టీలు

## ఒక్క కర్నూలు జిల్లాలోనే రు. 30 లక్షలు విధింపు; శాసనసభలో శ్రీ పూల సుబ్బయ్య విమర్శ

హైదరాబాదు, డిశంబరు 9

కర్నూలు కడప కెనాల్ ప్రాంతంలోని బీదరైతులపై దారుణమైన మొత్తాల్లో పెనాల్టీలను విధించిన ప్రభుత్వాన్ని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పూల సుబ్బయ్య నేడు శాసనసభలో తీవ్రంగా విమర్శించి, వాటినితక్షణం రద్దుచెయ్యాలని డిమాండు చేశారు ఒక్క కర్నూలుజిల్లాలోనే రు. 30 లక్షల మేరకు యీ పెనాల్టీలువిధింపబడ్డాయని శ్రీ పూల సుబ్బయ్య తెలియజేశారు.

శ్రీయుతులు పి. ఒ. సత్యనారాయణరావు, పూల సుబ్బయ్య జి తిమ్మారెడ్డి, ప్రభృతులు తదితరులు ప్రవేశపెట్టిన సావధాన తీర్మానంపై మాట్లాడుతూ శ్రీ పూలసుబ్బయ్య యీ విషయం చెప్పారు.

బంజరు భూములను సాగుచేసి, జాతికి అవసరమైన ఆహార ధాన్యాలను సమకూర్చుటానికి కృషి చేస్తున్న బీదరైతులపై యీ పెనాల్టీల విధింపు అన్యాయమని శ్రీ సుబ్బయ్య అన్నారు.

బీద రైతులపై విధించిన యీ పెనాల్టీ తగరదనికి రు. 600 వరకు ఉందనీ అది కాహారోత్పత్తికి ప్రభుత్వం తీసుకొన్న యీ చర్యవలాత్పద్రపడుతుందో తనకు తోచడటం లేదనీ కాంగ్రెస్‌సభ్యులు శ్రీ ప్రభగడ కోటయ్య విమర్శించారు.

కర్నూలుజిల్లాలోని ఒక్క ఆళ్ళగడ్డ తాలూకాలోనే రు. 18 లక్షలమేరకు పెనాల్టీలు విధింపబడ్డాయని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జి. తిమ్మారెడ్డి చెప్పారు. లోకలైజేషన్ పూర్తయేవరకైనా ప్రభుత్వం ఆగియుండవలసిందని ఆయనఅన్నారు

సావధాన తీర్మానానికి జవాబిస్తూ రివెన్యూ మంత్రి శ్రీ పి. వి. రాజు కె. సి. కెనాల్ ప్రాంతంలో అనుమతి లేకుండా సాగుచేసిన రైతులనుండి పెనాల్టీల వసూలు నిలుపుచెయ్యబడిందని చెప్పారు. అదే విధంగా, తూర్పు గోదావరిజిల్లా రాజోలు తాలూకాలో కూడా పెనాల్టీల వసూళ్ల నిలుపు చెయ్యబడ్డాయని చెప్పారు.

కృష్ణాజిల్లాలోని అక్రమ సాగుదార్లనుండి పెనాల్టీల వసూళ్ళ సమస్య జనవరిలో మాత్రమే తలఎత్తుతుందనీ, ఆప్రాంతపురైతు లేదన్నా అర్థిస్తుంపుకుంటే ప్రభుత్వం పరిశీలిస్తుందనీ రివెన్యూ మంత్రి చెప్పారు.

అక్రమసాగుపై పెనాల్టీల విధింపును, మంత్రి ఇలవరుస్తూ ఏదో ఒక విధమైన క్రమబద్ధీకరణ లేక పోతే సాగయ్యే భూమికంతటికీ నీటిని సరఫరా చెయ్యటం దుస్సాధ్యమై పోతుందనీ, పలితంగా ఎల్లప్రాంతాల్లో అరాజకం ప్రబలుతుందనీ. రి వెన్యూ మంత్రి చెప్పారు.

లోకలైజేషన్ కార్యక్రమంలోని లోపాలను పరిశీలించి, వాటిని సరిదిద్దేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని కూడా రివెన్యూమంత్రి చెప్పారు.

## గుంటూరు జిల్లా పంచాయితీరాజ్ సమావేశం

[విశాలాంధ్ర విలేకరి]

గుంటూరు, డిసెంబరు 9

గుంటూరుజిల్లా పంచాయితీరాజ్ సమావేశం నిన్న జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టరు శ్రీ యం. వెంకటరత్నం అధ్యక్షతన జరిగింది పంచాయితీ రాజ్ చాంబర్ అధ్యక్షులు శ్రీ మోపర్తి పున్నయ్య చౌదరి సభ్యులకు స్వాగతం చెప్పారు

జిల్లాలోని వివిధ పంచాయితీల నుండి సర్పంచులు, సమితుల అధ్యక్షులు హాజరైనారు.

కలెక్టరు శ్రీ వెంకటరత్నం మాట్లాడుతూ గాంధీ శత జయంత్యుత్సవాల సందర్భంగా ప్రతి గ్రామాన ఒక మాతర కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు

పంచాయితీలు గ్రామాల అభివృద్ధికి, ప్రజలను ఉద్ధరించే కార్యక్రమాలను చేపట్టకపోతే ప్రజా విశ్వాసాన్ని కోల్పోతాయని అన్నారు.

పంచాయితీలు తిరిగి అప్పు తీర్చే పథకాలను రూపొందించుకున్నట్లయితే షెడ్యూలు వ్యాపారులనుండి రుణాలు తీసుకొనేందుకు ప్రభుత్వం హామీగా వుంటుందన్నారు.

జిల్లాలో రు. 60 లక్షలను పంచాయితీలు ఇచ్చినట్లయితే రు. 40 లక్షలు షెడ్యూలు వ్యాపారులు అప్పుగా యిస్తాయన్నారు ఈ ఏడాది కోటి రూపాయలతో కూడిన పథకాలను అమలు జరిపేందుకు ప్రభుత్వం సిద్ధంగా వుందన్నారు. పంచాయితీలు గ్రామస్థుల అంగీకారంపై ఎవరికి ఇంత అని భూమిపై పన్ను వేయవచ్చు నన్నారు.

జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ మేడూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ, జిల్లాలో 1024 పంచాయితీలు వున్నాయని, అధికార వికేంద్రీకరణ జరిగిందేగాని అభివృద్ధి నెరవేరలేదనే అపోహ కలదని ఎల్లలకు విద్యావ్యాప్తి కనబడి కలిగించాలన్నారు. వ్యత్యాసాలు లేకుండా పాఠశాలలు ఒకేచోట నిర్మింపబడాలన్నారు

నడికుడి పంచాయితీసర్పంచ్ శ్రీ మందపాటి నాగిరెడ్డి మాట్లాడుతూ గాంధీజయంతులు అడియాసలైనవని కంచికచర్లవంటి సంఘటనలు. సాంఘికదురాచారాలు సాగిపోతున్నాయని విమర్శించారు. పంచాయితీలకుగల అధికారాలు పరిమితమని రివెన్యూ, పంచాయితీల ద్వంద్వపాలనకుప్రజలు నిజంగానష్టపడుతుపడ్డాయి భూములు దేవునికి నైవేద్యంపెట్టే స్థితిలో లేవని కాబట్టి వానిని అమ్మి పంచాయితీలకు 0.50 పైసలు వడ్డీవంతున అప్పుగా యిస్తే ఉపయోగకర మన్నారు. రైతాంగంపై ఇప్పటికే పన్నులభారం అధికమైందన్నారు.

శ్రీకరణం రంగారావుప్రసంగిస్తూ, మన గ్రామాలు 20 సంవత్సరాల క్రితం ఏ స్థితిలో వున్నవో నేను కూడా అందుకు భిన్నంగా లేవన్నారు గ్రామాల అభివృద్ధికి పంచాయితీల ఆదాయం ఆధారం గా పేటికి అప్పులు మంజూరు చేయాలన్నారు. వెంగళరావు కమిటీ సిఫారసులను అమలుజరపాలని చెప్పారు.

శ్రీయూదనిగంట రంగయ్య, డి వి బుచ్చిరావు, నంద్యాల ఆంజనేయరెడ్డి, పట్టాభి రామారావు తదితరులు ప్రసంగించారు.

మధ్య నిషేధ, ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావు సమాధానమిస్తూ, వ్యవసాయాభివృద్ధిపైపన్ను విధించే అభిప్రాయం ప్రభుత్వానికి లేదని, కేవలం సూచనమాత్రమే చేసిందన్నారు.

దేవాలయాల భూములు అమ్మే అధికారం ప్రభుత్వానికి లేదని, అది ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమన్నారు. జిల్లా లో తీర్థప్రాంతం ఎక్కువగా వున్నదని, కాబట్టి మత్స్య పరిశ్రమ అభివృద్ధికి చేపల పెంపకానికి పంచాయితీలు పూనుకోవాలన్నారు. రెండుషిఫ్టింగ్ హార్బర్లు, మత్స్యకారులకు సహాయంగా ఒక లైట్ హౌస్ నిర్మాణం విషయం ప్రభుత్వం యోచిస్తున్నదన్నారు.

## యు. పి. టీచర్ల సమ్మెపై చర్చకు రాజ్యసభ నిరాకరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 9

ఉత్తరప్రదేశ్‌లోని ఉపాధ్యాయ సమ్మెపై చర్చ జరపాలని, యిందుకుగాను అవసరమైన ప్రశ్నోత్తరాల సమయాన్ని ఎత్తివేసి, ఆ సమయంలో ఈ చర్చ జరపాలని ఎస్.ఎస్.పి సభ్యుడు శ్రీ రాజ్ నారాయణ్ నేడు రాజ్యసభలో డిమాండ్ చేశారు.

నేడు సభ ప్రారంభం అవగానే శ్రీ రాజ్ నారాయణ్ ఉత్తరప్రదేశ్‌లో ఉపాధ్యాయులూ విద్యార్థులూ దాదాపుగా కొట్టడం, కాల్పులు సాగిందడంపై నిరసిస్తూ, ఈ సమస్యపై చర్చ జరపాలని డిమాండ్ చేశారు.

దీనిని యం. సి. భార్గవా తదితర కాంగ్రెస్ సభ్యులు వ్యతిరేకించారు.

## మంగుళూరులో 34 మంది బీడీ కార్మికుల అరెస్టు

మంగుళూరు, డిసెంబరు 9

నిషేధాజ్ఞలను ఉల్లంఘించారనే అభియోగంపై నేడు 6గురు స్త్రీలతో సహా 34 మంది బీడీ కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు.

కేరళలోని మలబార్ జిల్లా ప్రాంతంలో బీడీ తయారీ ఫ్యాక్టరీ యూనిట్లను మూసివేసినందుకు నిరసనగా స్థానికఫ్యాక్టరీ ముందు సత్యాగ్రహం జరిపేందుకు, నినాదాలు చేసుకుంటూ, ప్రదర్శనగా వెళుతున్న కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు.

సత్యాగ్రహం జరిపే స్థానిక ఫ్యాక్టరీ వాలంటీర్లతోపాటు సత్యాగ్రహం జరిపేందుకు 50 మంది కార్మికులు ఈరోజు కేరళ నుండి యిక్కడికు వచ్చారు.

## రు. 66 లక్షల విలువగల బంగారం పట్టివేత

బొంబాయి, డిసెంబరు 8

దాదాపు రు. 66 లక్షల ఖరీదు చేసే 38,000 తులాల దొంగ బంగారం నేడు సెంట్రల్ ఎక్సైజ్‌శాఖ అధికారులు పట్టుకున్నారు. ఈ బంగారాన్ని రెండుకార్లలో రవాణా చేస్తుండగా పట్టుకోవటం జరిగింది.

సెంట్రల్ ఎక్సైజ్‌అధికార్లకుఅందినసమాచారం ప్రకారం వారు కొలాబ జిల్లా సరిహద్దు మార్గంవద్ద కాపలా కాశారు. ఆటువైపుగా వస్తున్న కారును ఆపి, పరిశీలించగా బంగారం బయటపడింది. కారుడ్రైవరు చీకటిలో తప్పించుకొన్నాడు. సెంట్రల్ ఎక్సైజ్ అధికార్లనుండి అందిన సమాచారంతో, పోలీసులు మరో కారును శాసనవద్ద ఆపి, డ్రైవరును డిటైన్ చేసి, కారును పరిశీలించగా బంగారం దొరికింది. రెండు కార్లనుండి మొత్తం 38 000 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సంవత్సరంలో సెంట్రల్ ఎక్సైజ్ అధికారులు రు. 8 కోట్ల విలువగల దొంగ బంగారాన్ని పట్టుకున్నారు.

## లీషావ్‌చీ పరారీ?

హాంగ్‌కాంగ్, డిసెంబరు 9

చైనా అధ్యక్షుడు లీషావ్‌చీ, ఇక్కడి మంగోలియాలోని మావో వ్యతిరేక కేంద్రానికి "జయప్రదంగా పారిపోయారని ఒక చైనా వార్తాపత్రిక షిఏపావో" నేడు ప్రకటించింది.

చైనా నుండి యిక్కడికి వచ్చిన ఒక వ్యక్తి ఈ విషయాన్ని తెలిపినట్లు ఆ పత్రిక రాసింది. కాంటన్ నుండి పెలువడే పత్రిక టా టుంగ్‌పావ్ "లీషావ్‌చీ అనేకమంది తన సహచరులతో కలిసి రహస్య రైలు ప్రయాణాల ద్వారా యిన్నర్ మంగోలియాకు తప్పించుకు పోయారని" వ్రాసిందని అవ్యక్తి తెలిపినట్లు ఈ పత్రిక పేర్కొంది.

లీషావ్‌చీ తప్పించుకపోవడానికి ప్రయత్నించడం ఇది రెండవసారు. మొదటిసారి తప్పించుకొని పోవడానికి ప్రయత్నించగా ఆయనను మావో ముఠా కాల్చి గాయపరిచారని ఈ పత్రికరాసింది.

గుజరాత్ రాష్ట్రంలో దువారన్ థర్మల్ కేంద్రం విస్తరణ ప్రాజెక్టుకు ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ ప్రారంభోత్సవంచేశారు.

ప్రస్తుత యుగంలో సర్వతోముఖాభివృద్ధికి విద్యుత్, ఆయిల్, ప్రధానమైనవని, ప్రజలు తమంతట తామే దేశాభివృద్ధికి పనులను నేకరించాలని అన్నారు.

# దిగుమతి వాణిజ్య పరతుల ఉల్లంఘన

## అక్రమాలు జరిపిన కంపెనీల పేర్లు దాయటానికి రాజ్యసభలో మంత్రి యత్నం

న్యూఢిల్లీ, డిసెంబరు 9

ఎగుమతి, దిగుమతి వాణిజ్య నిబంధనలను ఉల్లంఘించిన వారిపేర్లు బయట పెట్టకుండా, వారిని ప్రభుత్వం రక్షించుతున్నదని కొంతమంది కాంగ్రెస్ సభ్యులు ఈరోజు రాజ్యసభలో విమర్శించారు.

గత 15 ఏండ్లలో ఈ నిబంధనలను ఉల్లంఘించిన సందర్భాలలో ప్రభుత్వం ఎవరెవరి మీద చర్యలు తీసుకున్నదని శ్రీ కృష్ణ కాంత్ అడిగిన ప్రశ్నకు డిప్యూటీ వాణిజ్యమంత్రి మహ్మద్ షఫీకుర్షీ జవాబిస్తూ సమాచారం సేకరించి సభముందుంచుతానని అన్నారు.

1967-68 లో 2½ లక్షం దిగుమతి రైసెన్సులు మంజూరు చేయబడినాయని, వాటిలో 40 రైసెన్సుల విషయంలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు ప్రభుత్వదృష్టికి వచ్చిందని మంత్రి అన్నారు. 37 కేసుల విషయమై చర్యలు జరుగుతున్నదనీ, రెండు కేసుల విషయంలో డిపార్ట్‌మెంటల్ చర్యలు తీసికోబడుతున్నాయని, మరో మూడు కేసులను ఎత్తివేయడం జరిగిందని అన్నారు.

ఎవరెవరిమీద గత 15 ఏండ్లలో కేసులు పెట్టారో పేర్లు కావాలని శ్రీ ఎ. జి. కులకర్ణి, శ్రీ కృష్ణకాంత్‌లు కోరారు.

అమీన్‌చంద్ ప్యారీలాల్ గ్రూప్ కంపెనీల మీద ఏమిచర్యలు తీసుకున్నారని వారు అడిగారు. పార్లమెంటరీ కమిటీలు పేర్కొన్న కేసుల్ని ఏమిచేశారని ప్రశ్నించారు.

ఎంతమంది గుత్తపెట్టుబడిదార్లు దిగుమతి నిబంధనలను ఉల్లంఘించుతున్నారో తెలవటానికి మంత్రి నిరాకరించుతున్నారని సభ్యులు ఫిర్యాదు చేశారు.

### ఇనుము, ఉక్కు మాజీ కంట్రోలర్‌పై కేసు

1959 లో ఉక్కు దిగుమతికి సంబంధించిన కేసుల విషయమై ఇనుము ఉక్కు మాజీ కంట్రోలర్‌పై ప్రభుత్వం కేసు పెట్టిందని మరో ప్రశ్నకు జవాబుగా శ్రీ పి. సి. సేథి అన్నారు.

మరో నల్గురు అధికార్లమీద కేసులు పెట్టడం జరిగిందని అన్నారు.

అమీన్‌చంద్ ప్యారీలాల్ కంపెనీ అవకతవకలగురించి పర్యావృత్తేయ వలసిందిగా కిమ్యూనిస్టులు, కేంద్ర అవకాశ పరిశోధక సంస్థకోరిందని మంత్రి అన్నారు.

సర్కార్‌కమిటీ నివేదిక వచ్చినతర్వాత నాలా ప్రభుత్వం సంబంధం వల్ల ప్యారీలాల్ కంపెనీకి కొత్త లైసెన్సులు మంజూరు అవుతాయా? అని కులకర్ణి అడిగారు.

సర్కార్ కమిటీ సిఫారసులను కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం ఆమోదించిందనీ మంత్రి జవాబు చెప్పారు.

మూడేండ్లపాటు ఆ కంపెనీపై ఇనుము, ఉక్కు కంట్రోలర్ ఆఫీసు నిషేధం విధించిందని, ప్రభుత్వ వాణిజ్యాన్ని ఆ కంపెనీకి యివ్వకుండా రద్దుచేసిందని అన్నారు. కంట్రోలర్ ఉత్తర్వులను ప్యారీలాల్ కంపెనీ కోర్టులో సవాలుచేయగా కంట్రోలరు ఉత్తర్వు చెల్లనేరదని కోర్టు తీర్పునిచ్చిందని మంత్రి అన్నారు.

కోర్టు తీర్పు దృష్ట్యా ఏమి చేయాలి అనే విషయమై ప్రభుత్వం పరిశీలించుతున్నదని అన్నారు.

## ప్రముఖ నర్తకుడు ఉదయశంకర్‌కు తీవ్ర అస్వస్థత

కాలిఫోర్నియా, డిసెంబరు 9

ప్రస్తుతం అమెరికాలో పర్యటిస్తున్న ప్రఖ్యాత భారతీయ నృత్యకారుడు ఉదయశంకర్ మెదడులోని రక్తనాళాలు గడ్డకట్టి జబ్బులో ఇక్కడ ఆస్పత్రిలో వున్నారు. ఆయన పరిస్థితి నిన్నటి నుండి అత్యంత ప్రమాదకరంగా వున్నది "కాని ఆయన ధోంచేస్తున్నారని ఎరిస్థితి దాగానే వున్నట్లు కనిపిస్తున్నదనీ అయన కార్య శ్రీమతి అమలా శంకర్ చెప్పింది.

# శాశ్వతంగా కాంగ్రెస్‌తో తెగతెంపులు:

## హర్యానా తిరుగుబాటు నాయకుని ప్రకటన

చండీఘర్, డిసెంబరు 9

తాను వెనుకంజవేసి తిరిగి కాంగ్రెస్‌లోచేరేదిలేదనిహర్యానా కాంగ్రెస్ తిరుగుబాటు నాయకుడు శ్రీ భగత్ దయాళ్ శర్మ నిన్నసాయంత్రం ప్రతిపక్ష శాసన సభ్యుల సమావేశంలో చెప్పారు.

శ్రీ శర్మ ప్రతిపక్ష సభ్యుల సమావేశంలో అర్ధగంటసేపు పాల్గొన్నారు.

తాను బాగా యోచించే నిర్ణయాన్ని గైకొన్నానని, ఇక కాంగ్రెస్‌లో వుండబోనని అయన ప్రతిపక్ష సభ్యులకు చెప్పారు.

తన తిరుగుబాటువర్గ శాసన సభ్యుల సమావేశానికి రావలసిందిగా శ్రీ శర్మ, రావు బీరేంద్ర సింగ్‌కు, ఇతర ప్రతిపక్ష నాయకులకు ఆహ్వానం అందజేశారు.

భగత్ దయాళ్ గ్రూపు సభ్యులు కాంగ్రెస్‌ను వదలాలని కృతనిశ్చయంతో వున్నారని శాసన సభ్యుడొకరు అభిప్రాయపడ్డారు. తిరుగుబాటువర్గ సభ్యుల సమావేశానికి హాజరైన తదుపరి ప్రతిపక్ష నాయకులు చెప్పారు.

### రాష్ట్రపతి పాలన?

రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన విధింపవలసిందిగా గవర్నర్ శ్రీ బి. ఎన్. చక్రవర్తికి సలహా ఇవ్వాలని ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ యోచిస్తున్నట్లు తెలియవచ్చింది.

కేంద్ర కాంగ్రెసు నాయకులలో సమాలోచనల నిమిత్తం శ్రీ బన్సీలాల్ ప్రస్తుతం ఢిల్లీలో వున్నారు.

### నిజలింగప్ప యోచన

అభిప్రాయభేదాల పరిష్కార సంప్రదింపులకు ఎట్టిపరిస్థితులలోను తాను భగత్‌దయాళ్ శర్మను ఆహ్వానించబోనని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యస్. నిజలింగప్ప చెప్పారు.

తనవిషయాన్ని కాంగ్రెస్‌అధిష్ఠాన వర్గానికి ఎంపుచేయవలసిందీ. చర్చలు జరగాలని కోరవలసింది శ్రీ శర్మే నని నిజలింగప్ప చెబుతున్నారు. అలాజరిగితే శర్మవాదనను సానుభూతితో పరిశీలించగలమని అన్నారు.

## పూల్‌పల్లి ఘటనల వెనుక అమెరికా గూఢచారిశాఖ హస్తం

### కేరళ ఉగ్రవాద నాయకుని వెల్లడి

తిరువనంతపురం, డిసెంబరు 8

పూల్‌పల్లి, తెలిచ్చేరీలవద్ద జరిగిన ఘటనల వెనుక కేంద్ర గూఢచారిశాఖ, అమెరికా గూఢచారిశాఖ పున్నదని కేరళ ఉగ్రవాద నాయకుడు శ్రీ కె. పి. ఆర్. గోపాలన్ పేర్కొన్నారు.

ఇండోనీషియాలో మాదిరిగా విజయమైన కమ్యూనిస్టులను దిక్కతోచనీయేందుకు కేంద్ర గూఢచారిశాఖ ఈ కుట్రపన్నింది ఇక్కడకు దగ్గరవున్న గ్రామంలోజరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ గోపాలన్ అన్నారు.

ప్రస్తుతం మార్క్సిస్టుపార్టీ అనుభవిస్తున్న అధికారంలో నిజమైన ప్రజాతంత్రమాన్ని చేపట్టనందుకు శ్రీ గోపాలన్ మార్క్సిస్టుపార్టీని, కేరళ ముఖ్యమంత్రి నంబూద్రిపాద్‌ను విమర్శించారు. కేరళ బహిష్కరణ ఘటన ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ అధికారదాహంగల వ్యక్తని శ్రీ గోపాలన్ పేర్కొన్నారు.

### వినోదపు పన్ను బిల్లు

## ఆంధ్ర ఫిలిం వాణిజ్య మండలి విజ్ఞప్తి

విజయవాడ, డిసెంబరు 9

ఈ రోజు రాష్ట్ర శాసనసభ ముందుకు ద్వితీయ పఠనార్థం రానున్న ఆంధ్రప్రదేశ్ వినోదపు పన్ను (నవరణ) బిల్లు పట్ల, సహేతుక మయిన, న్యాయమైన వైఖరిని అవలంబించాలని, నవరణ బిల్లును ఉపసంహరించాలని, ఆంధ్ర ఫిలిం వాణిజ్య మండలి శాసనసభ్యులను అభ్యర్థించింది.

బిల్లును ఉపసంహరించకపోతే, కనీసం థియేటర్ల మేనేజిమెంటుపై జరిమానా విధించటానికి వీలుగా ప్రభుత్వానికి అధికారం దఖలు పర్చే క్లాజునయినా ఉపసంహరించాలని కోరింది

థియేటర్లలో కొంతమంది ప్రేక్షకులు టిక్కెట్లు లేకుండా వట్టుబడితే థియేటర్ మేనేజిమెంటుపై చర్యతీసుకోవాలని కొందరు సభ్యులుచేసిన సూచనపట్ల ఫిలిం వాణిజ్య మండలి నిరసన వ్యక్తం చేసింది.

ప్రేక్షకుల్లో ఎవరయినా కావాలని టిక్కెట్ చూపించకపోతే అందుకు శక్తి థియేటర్ మేనేజిమెంటుకు ఏదే అవకాశం వుందని వాణిజ్యమండలి అన్నది.

రైల్వే ప్రయాణీకులు మాదిరిగా టికెట్ తీసుకుని థియేటర్‌లో ప్రవేశించవలసిన బాధ్యత ప్రేక్షకులమీద వుండాలనే రివిన్యూ మంత్రి సూచన సరైనదని వాణిజ్యమండలి అభిప్రాయపడింది

హైదరాబాద్‌లోని రాజబహదూర్ వెంకటరామిరెడ్డికళాశాలలో భారతీయ సాంస్కృతిక ప్రదర్శనలను రాష్ట్ర విద్యామంత్రి ఈ నెల 8 న ప్రారంభించారు.

## బిర్లాల ఆర్జన

(1 వ పేజీ తరువాయి)

అస్తులు పెరిగాయి.

ఇదే కాలంలో జాతీయ అస్తుల్లో పెరుగుదల కనిపించలేదని చెప్పారు.

డాక్టర్ శ్రీమతి మంగళదేవి తల్వార్, తదితరులు అడిగిన ప్రశ్నకు నేడు రాజ్యసభలో పారిశ్రామికాభివృద్ధి శాఖామంత్రి జవాబిస్తూ బిర్లాలతోబాటు 8 కంపెనీలకు సంబంధించిన వివరాలను చెప్పడించారు. కంపెనీ వ్యవహారాలశాఖ 1955 లో ఏర్పడిందనీ, అంతకుముందు కంపెనీ అస్తిపాస్తుల వివరాలు రాష్ట్ర ప్రభుత్వాలకు సమర్పించబడేవనీ శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ చెప్పారు.

1963-64 లో పై ఎనిమిది ప్రభుత్వేతర కంపెనీల అస్తిపాస్తులు యీ క్రింది విధంగా ఉన్నాయి:

బిర్లాలు: రు. 292 70 కోట్లు. 1956 నుండి పెరుగుదల శాతం 5.5.

మార్టిన్ బర్న్స్: రు. 149 62 కోట్లు. పెరుగుదల శాతం 2.7.

కమానీలు: రు. 12.1 కోట్లు. పెరుగుదల 2 శాతం.

లార్సెన్ అండ్ టూబ్రో: రు. 22.2 కోట్లు, పెరుగుదల 3 శాతం.

మఫత్‌లాల్: రు. 45 9 కోట్లు. పెరుగుదల .8 కోట్లు.

సాహూజైన్: రు 67.7 కోట్లు. పెరుగుదల 1 2 శాతం.

బర్డ్ హీల్డర్స్: రు 60.1 కోట్లు. పెరుగుదల 1 శాతం.

జె కె సింఘానియా: రు 59.29 కోట్లు పెరుగుదల 1 శాతం.

1963-64 లో యీ ఎనిమిది కంపెనీల మొత్తం: అస్తులు రు. 709.5 కోట్లు.

1956 అంతేలతో పోలిస్తే వాటి పెరుగుదల 12 శాతం.

ఆటు తర్వాత సత్యులడిగిన అనేక అనుబంధ ప్రశ్నలకు జవాబిస్తూ శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ 1966-67 కోసం బంధించిన రెండు కంపెనీల వివరాలను యీ విధంగా తెలిపారు.

జాతీయ అస్తులు: 1963.64 లో రు. 417.7 కోట్లు కాగా, 1966-67లో రు.416.3 కోట్లు.

1963.64 లో రు. 292.7 కోట్లున్న బిర్లాల అస్తులు 1966-67 రు 437.5 కోట్లకు పెరిగాయి అంటే 49 శాతం పెరిగాయన్నమాట.

పారిశ్రామిక లైసెన్సింగు విధానదర్యాప్తు సంఘానికి రెండు మాసాల్లో వెలువడుతుందనీ, ఆ సంఘ నివేదికలో కంపెనీల్నుంటి అస్తిపాస్తుల వివరాలూ ఉంటాయనీ, అది అందగానే సభముందుంచబడుతుందనీ శ్రీ అహ్మద్ చెప్పారు.

1961-62 కు 1965 66కు మధ్య బిర్లాలకు ద్రవ్యసంస్థలనుండి రు. 8.3 కోట్ల రుణాలు లభించాయనీ, బిర్లాల వాటాల విలువ రు. 1 6 కోట్లనీ, రు 1.1 కోట్ల విలువైన బిర్లాల డిబెంచర్లను ఆ ద్రవ్యసంస్థలు రద్దు చేశాయని శ్రీ అహ్మద్ వివరించారు.

అదే సమయంలోమఫత్‌లాల్‌కు రు. 14 3 కోట్లు రుణం ముట్టిందనికూడా శ్రీ అహ్మద్ చెప్పారు.

## కేరళలో కేంద్రం కుట్రలను మార్క్సిస్టు పార్టీ భగ్నంచేస్తుంది

### శ్రీ సుందరయ్య హెచ్చరిక

కలకత్తా, డిసెంబరు 8

కేరళలోని బహిష్కరణ ఘటన ప్రభుత్వాన్ని కూలద్రోయటానికి కేంద్రప్రభుత్వం సాహసించినట్లయితే, ఆ కుట్రలను భగ్నంచేసేందుకు అవసరమైన చర్యలన్నింటినీ తీసుకుంటుందని మార్క్సిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య నేడిక్కడ హెచ్చరించారు.

దండంలో జరిగిన మార్క్సిస్టుపార్టీ పశ్చిమబెంగాల్ రాష్ట్రశాఖ 11 వ మహాసభలో ఉపన్యసిస్తూ, సమ్మెచేసిన కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంఘ నాయకులను అరెస్టుచెయ్యమని కేంద్రం జారీచేసిన హుకుములను తిరస్కరించిన పాపానికిగాను కేరళ ప్రభుత్వం రాష్ట్రాంగపట్టాన్ని భిక్కరించిందని కేంద్రం ఆలగోలం చేస్తోందని, శ్రీ సుందరయ్య అన్నారు.

రాష్ట్రాంగ పట్టంలో వివిధవాదోపరతనాన్ని కేరళ ప్రభుత్వ చర్య బహిర్గతం చేసి, రాష్ట్రాంగ పట్టాన్ని సవరించవలసిన అవసరాన్ని రుజువు చేసిందని ఆయన చెప్పారు.

కేరళ రాష్ట్రంలోని మాపుమూల ప్రాంతాల్లోని రెండు పోలీసు స్టేషన్లపై కొద్ది మంది సశస్త్రధారి వాదులు దాడిచేస్తే, దాని మూలంగా ఏదో పుట్టి మునిగిపోయినట్లు కేంద్రం అల్లరిచేసి, ఆ పటనంనుండి రాజకీయ ప్రయోజనాలు సాధించే ప్రయత్నం చేస్తోందని శ్రీ సుందరయ్య అన్నారు. ఆ పటనంలో పెద్ద ప్రాముఖ్యం ఏమీ లేదని కేరళ ప్రభుత్వం చెప్తూవుంటే, దాన్ని పెద్దదిగా చెప్పి పెట్టి, రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపించాయన్న వాదంతో బహిష్కరణ ఘటనను ప్రకటన్నాన్ని కూలద్రోయటానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని శ్రీ సుందరయ్య ఆరోపించారు.

## రాష్ట్రోద్యోగులకు ముఖ్యమంత్రి మొండిచెయ్యి

హైదరాబాద్, డిసెంబరు 9

కేంద్ర ప్రభుత్వంతో సమంగా రాష్ట్ర ఉద్యోగులకు డి. ఎ. ఇవ్వటంగాని, లేదా వారి వేతనాలను రివైజ్ చేయటం గాని ఇంతట్లో జరగదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర శాసన సభలో స్పష్టం చేశారు

వేతన సంఘం నిపారసులను పరిశీలించి, వేతనాల సమన్వ్యవస్థీకరణ విషయమై ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేయటానికి అధికార్ల కమిటీని నియమించామని అన్నారు.

సత్యుల ఉపప్రశ్నలకు మంత్రి జవాబు చెప్తూ, 6 వ పైనాన్స్ కమిషన్ నివేదిక సంతృప్తికరంగా లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తన ఉద్యోగులకు డి. ఏ. పెంచటంవల్ల రాష్ట్రం ఎదుర్కొనే చిక్కుల్ని ఢిల్లీ దృష్టికి తెస్తానని అన్నారు.

శ్రీ రాజేశ్వరరావు (కమ్యూనిస్టు): నిత్యం ధరలుపెరిగిపోతుంటే కడుపుభరత్వం పెంచ నట్లయితే ఉద్యోగుల్లో అసంతృప్తి మరింత పెరుగుతుంది.

## ఇటలీలో వామపక్ష ప్రభుత్వ స్థాపనకై లూగీలాంగో పిలుపు

రోమ్, డిసెంబరు 9

ఇటలీలో వామపక్ష ప్రత్యామ్నాయ ప్రభుత్వ స్థాపనకై వామపక్ష శక్తులన్నీ సమైక్యం కావాలని ఇటలీ కమ్యూనిస్టునాయకుడు లూగీలాంగోవిన్నుఒకపిలుపునిచ్చారు

మారియానో రూమర్ నాయకత్వాన కమ్యూనిస్టేతర మధ్యే మార్గ ప్రభుత్వం ఏర్పాటుకు జరుగుతున్న ప్రయత్నాలు విఫలమైనప్పటినుండి రూమర్ నాయకత్వాన తాము అధికారానికివస్తే ఇటలీలో భారీఎత్తున విద్యాసంస్కరణలు తీసుకరావడానికీ, ప్రభుత్వ పెన్షన్లు హెచ్చింపడానికీ, ఇటలీ వ్యవసాయ విధానాలను పునర్వ్యవస్థీకరించడానికీ క్రిస్టియన్ డెమొక్రటిక్ పార్టీ, సోషలిస్టు రిపబ్లికన్ పార్టీలు ఒక ఒప్పందానికి వచ్చాయి. ఈ మూడు పార్టీలు మొన్న సంప్రదింపులు సాగిస్తూ వుండగానే వచ్చే వారంలో ఇటలీలో సమ్మె వెల్లువ తప్పదని కార్మిక సంఘాలు ప్రకటన చేశాయి

## శాసనసభ నుండి ఇద్దరు జనసంఘ సభ్యుల వాకౌట్

హైదరాబాద్, డిసెంబరు 9

స్పానిష్ మిషనరీ, పాదర్ ఫెరర్‌కు రాష్ట్రంలో అవాసం కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయించినందుకు నిరసనగా నేడు రాష్ట్ర శాసనసభలోని యిద్దరు జనసంఘ సభ్యులు వాకౌట్ చేశారు.

ఈ ఉదంతంపై జనసంఘ సభ్యుడు శ్రీ ఎ. మాధవరావు ఒక కాల్ అటెన్షన్ తీర్మానం ప్రతిపాదిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం పాదర్ ఫెరర్ ఆంధ్రలో నివసించడానికి అనుమతించినందుకు తీవ్రంగా నిరసించారు

దీన

# ప్రజా సేవాదళ్ విన్యాసాలు

## విశాఖ జిల్లా శిక్షణా శిబిరం ముగింపు సందర్భంగా

విశాఖపట్నం, డిసెంబరు 9

భీమిలి తాలూకా గుడివాడలో గతనెల 20 వ తేదీన ప్రారంభమైన విశాఖ జిల్లా కమ్యూనిస్టు సమితి వలంటీర్ పారాశాల యీ నెల 4 వతేదీన ముగించే సందర్భంగా మొన్న 1 వ తేదీన తగరపు వలసలో వాలంటీర్లకు ఏడుగు ఎన్నికలు జరిగాయి. తదుపరి బహిరంగ సభజరిగింది.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి పార్లమెంటు సభ్యులు యం. వి. భద్రం సహాయ కార్యదర్శి శ్రీ వెలగా వీరభద్రరావు. కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు యం. భద్రమూర్తి శర్మ, గురుమూర్తి హాజరయినారు

గుడివాడ గ్రామంలోని వలంటీర్ శిక్షణా శిబిరం నుండి యూనిఫారాలు ధరించిన వలంటీరదళం "జై జై జై; అరుణ పతాకకు జై" అన్న గేయాన్ని పాడుతూ లయబద్ధంగా అడుగులు వేస్తూ గుడివాడ తగరపువలస గ్రామాల్లోనూ, జూట్ మిల్ ఏరియాలోనూ మార్చింగ్ చేశాడు.

ఈ రెండు గ్రామాల ప్రజలు మార్చింగ్ యెంతగానో ఆకర్షించింది. అదివారం వంతరోజు కావడాన తగరపువల్ల సంతకువచ్చిన అనేకగ్రామాలప్రజలు ఇదివరలో జిల్లాలో కమ్యూనిస్టుపార్టీ కార్యకలాపాల సందర్భాలకి కుతూహలం పున్న యీ మార్చింగ్ విగూర్చి మరునాటినుండి తమ గ్రామాల్లో చెప్పుకోనారంభించారు

వలంటీర్ శిక్షకులు శ్రీ ఏ. యస్. యన్. రాజు, పూజారి బాలరాజుల నాయకత్వాన తర్వాత సిద్ధార్థలో కవాతుప్రదర్శనజరిగింది. శిక్షణను చేసిన వందనాన్ని జిల్లా కమ్యూనిస్టు పార్టీ నాయకులు స్వీకరించారు

తర్వాత జరిగిన సభకు జిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ గిరుతూరి నర్సింహులు అధ్యక్షత వహించారు భీమిలి తాలూకాపార్టీ కార్యదర్శి, జిల్లాసమితికార్యవర్గ సభ్యులు శ్రీ గుజ్జు రామానాయుడు స్వాగతం చెప్పి, కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన్ని, వలంటీర్ శిక్షణల్ని వివరించి చేశారు.

శ్రీ యం భద్రమూర్తిశర్మ మాట్లాడుతూ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాన్ని ప్రతిఘటించడానికి దేశంలో కేంద్ర కార్మికసంస్థలు తలపెట్టిన సంయుక్త దేశ వ్యాపిత కార్యాచరణను వివరించారు.

శ్రీగురుమూర్తి కమ్యూనిస్టుపార్టీ వలంటీర్ దళం ప్రాంతీయ కుల, మత విద్వేషాల్ని రెచ్చగొట్టే సేనల వంటిది కాదనీ, కార్మిక రైతు మైనలు పీడిత వర్గాలపై ప్రకృతిగాని, దుర్మార్గులుగా చేసే దోపిడీలనుండి రక్షించుకోడానికి ఉపయోగపడే సేవాసంస్థ అని వివరించారు.

శ్రీ వెంగా వీరభద్రరావు సమాజంలో అట్టడుగున పడిపున్న వ్యవసాయకూలి, రైతువర్గాలపైన హరిజనులపైన ఈరోజున దేశంలో 20 ఏళ్ళ కాంగ్రెసు పాలన ధర్మమా అని జరుగుతున్న దాడులను ప్రస్తావించి, వాటినుండి రక్షణకు కూడా కమ్యూనిస్టు వలంటీర్దళం ఉద్దేశింపబడిందన్నారు.

శ్రీ యం. వి. భద్రం దేశరాజకీయ పరిస్థితిని వివరిస్తూ సోషలిజం నెలకొల్పిన రష్యా, తదితర సోషలిస్టు దేశాలు సాధించిన శాస్త్రీయ, సాంకేతిక అభివృద్ధిని వర్ణిస్తూ, భారతదేశంలో కూడా సోషలిజం స్థాపనన్నే ధ్యేయంగా పెట్టుకొన్న ఐక్యకార్యాచరణ ఒక్కటే ఈ నాటి చెడుగులకు విరుగుడన్నారు.

వందన సమర్పణతో సభ జయప్రదంగా ముగిసింది. (వి. వి.)

## రాష్ట్ర జనసంబంధ శాఖ మంత్రికి మెమోరాండం

### రాజమండ్రి పౌరులచే

రాజమండ్రి డిసెంబరు 9

ఇండ్ల స్థలాలు కేటాయించమని, ప్రెస్ క్లబ్బుకు స్థలం మంజూరు చేయమని, తమ పిల్లలకు విద్యా వగైరా సౌకర్యాలు కలిగించే బాధ్యత ప్రభుత్వంమీద వుందని, స్థానిక పౌరులు రాష్ట్ర జనసంబంధశాఖామంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌కుఒకమెమోరాండం సమర్పిస్తూ అందులో పేర్కొన్నారు

సహకార పద్ధతిపై ప్రింటింగు ప్రెస్సు ఏర్పాటు చేసుకొనే అవకాశం కల్పించాలని కూడా అందులో కోరారు.

## గారపాటు హాస్టల్ మేనేజర్ అక్రమ చర్యలు

గుంటూరు డిశంబరు 9

గాంధీజీపేర హరిజన హాస్టలు గుంటూరు జిల్లాకా గారపాటులో స్థాపించి పున్నారు అయితే హాస్టలు మేనేజరు పిల్లలను చిత్రహింసలకు గురిచేయుచున్నాడు పిల్లలకు సరియైన పద్ధతిలో భోజనమీనంత ఆహారం పెట్టుటలేదు. గాంధీమహాత్ముని పేరుపెట్టుకొని తప్పుడుగా అక్రమముద్దులు అవలంబిస్తున్నాడు ఈ మేనేజరు పద్ధతిపై గారపాటు హాస్టల్విద్యార్థులు

వీరి అక్రమవర్తనను అరికట్టి హాస్టళ్ళలోని పిల్లలకు తగు వసతులు కల్పించవలసిందిగా గుంటూరు జిల్లా యువజన వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ మన్నవ వెంకటేశ్వర్లు ప్రకటిస్తున్నారు

## 'అణువైపత్రి' ఆవిష్కరణ

### తమిళ అణుశాస్త్రజ్ఞుల సంఘం

బొంబాయి, డిసెంబరు 8

తమిళవాడో వెలువడిన అణు విజ్ఞానానికి సంబంధించిన "అణువైపత్రి"అనేగ్రంథాన్ని ఉత్తర బొంబాయిలో బొంబాయి తమిళ సంఘంవారు భారత అణు విజ్ఞాన పితగా ఎదిగిపోతున్న డాక్టర్ హోమీ భాభా స్మృతికి నేడు అంకితం చేశారు.

బొంబాయి మేయరు డాక్టర్ ఆర్. ఎన్. పిలకర్ణి యీ గ్రంథాన్ని శ్రీ॥ శ్రీ॥ హోమీ భాభా సోదరుడు శ్రీ జె. జె. భాభాకు లాంఛన పూర్వకంగా సమర్పించాడు.

ఇటువంటి శాస్త్రీయ గ్రంథాన్ని తయారు చేయటానికి విషయంపై సంపూర్ణమైన అధికార ముండటమే కాక తమిళభాషపై కూడా విశేషమైన అధికార ముండాలనీ చెపుతూ. యీ పుస్తకాన్ని తయారుచేసిన తమిళ యువ శాస్త్రజ్ఞులను తమిళనాడ్ విద్యాశాఖ మంత్రి నెడుంజెజియన్ అభినందించారు.

విజ్ఞానశాస్త్ర గ్రంథాలను ప్రాంతీయ భాషల్లో గ్రంథాలను తయారు చెయ్యగలిగినప్పుడు యితర విషయాలపై కూడాప్రాంతీయ భాషల్లో గ్రంథాలను తయారుచేయటం ఎందుకు సాధ్యంకాదో తనకు బోధపడలేదని శ్రీ నెడుంజెజియన్ అన్నారు.

అంతర్జాతీయ భాషగా ఇంగ్లీషుకు విజ్ఞాన శాస్త్రాల అధ్యయనంలో అపూర్వమైన స్థానమున్న మాట నిజమే అయినా, జపాన్‌వలెనే, భారతదేశం కూడా యీ అంశాలన్నింటినీ ప్రజోపయోగం కోసం భారతీయ భాషల్లోనికి అనువదించాలని ఆయన చెప్పారు.

తమిళనాడు ప్రభుత్వం గత నాలుగేళ్ళ కాలంలో 180 గ్రంథాలను తమిళ భాషలోనికి అనువదింప జేసిందని కూడా శ్రీ నెడుంజెజియన్ వెల్లడించారు.

16 ప్రకరణాలు కలిగిన యీ తమిళ గ్రంథాన్ని 27 మంది రచయితల బృందం తయారు చేసిందని బొంబాయి తమిళ సంఘాధ్యక్షులు శ్రీ కె. యస్. కృష్ణస్వామి చెప్పారు.

'అణువైప్రతి'ని ఆవిష్కరిస్తూ అమిత శక్తి సంఘాధ్యక్షులు డాక్టర్ విక్రమ్ సారాబాయి ప్రాంతీయ భాషలో యింతటి గ్రంథాన్ని తయారుచేసిన తమిళ రచయితల బృందాన్ని విశేషంగా కొనియాడారు.

## జాతీయ లేబర్ కమిషన్ సమావేశం ముగింపు

న్యూఢిల్లీ డిసెంబరు 7

అంతర్జాతీయ ట్రేడ్ యూనియన్ల కాన్ఫెడరేషన్ ఆసియా ప్రాంత కార్యాలయ. విరిగ ప్రభుత్వ శాఖల ప్రతినిధులవద్ద నుండి సాక్ష్యాన్ని సేకరించడంతో, మూడు రోజులుగా జరుగుతున్న జాతీయ కార్మిక కమిషన్ సమావేశం నేడు ముగిసింది.

భారత ప్రభుత్వ అర్థికశాఖ కార్యదర్శులు హోం మంత్రిత్వ శాఖ భారత సామాజిక సంస్థ కార్మిక, ఉద్యోగశాఖల ప్రతినిధులు కొందరు పార్లమెంటు సభ్యులు తమసాక్ష్యాలు యిచ్చారు.

ట్రేడ్ యూనియన్‌ల గుర్తింపు, వివాదాల పరిష్కారం, ట్రేడ్ యూనియన్‌ల అధికారాలు, వివిధ స్థాయిల వేతనాలు, కనీస వేతనాల ఉద్దేశం వగైరా విషయాలపై ఐ. సి యస్ టి. యు ప్రతినిధులవద్ద నుండి సమాచారాన్ని, వివరణలను లేబరు కమిషన్ సేకరించింది.

రెండవ వేతనసంఘం కనీస సిఫార్సులపైన ప్రధానంగా ఆధారపడి, ప్రస్తుతం అవసర ప్రాతిపదికపై ఏర్పడిన వివాదం దృష్ట్యా, వేతనాలను నిర్ణయించే విషయం పరిశీలించాలని ప్రభుత్వ ఆర్థికశాఖ కార్యదర్శులు తెలిపారు

సంయుక్త సంప్రతింపుల యంత్రాంగానికి సంబంధించిన సమస్యలపై హోంశాఖ కార్యదర్శితోను, తదితరులతోను చర్చించారు.

కార్మిక, ఉద్యోగ శాఖల అధికారులు కార్మిక నిబంధనావళి, కార్మిక న్యాయశాఖ, అవసర ప్రాతిపదిక వేతనం, యూనియన్ల గుర్తింపు, కార్మికశాఖ నిర్వహణకు చెందిన వివిధ అంశాలను చర్చించారు.

కొన్ని ప్రధానమైన ప్రాంతాల విషయంలో పరిశీలనాంశాలపైన, తాము సేకరించిన సాక్ష్యాన్ని వివరిస్తూ కమిషన్ ఒక పత్రాన్ని తయారు చేసింది.

## శ్రీ బందా మృతికి పలువురి సంతాపం

హైదరాబాద్, డిసెంబరు 9

ప్రముఖ ఆంధ్ర స్టేజినటులు శ్రీ బందా కనకలింగేశ్వరరావు మరణ వార్త విభ్రాంతి కలిగించిందని ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు తెలియచేశారు.

నటనిగా, అర్థనైజర్‌గా, దర్శకునిగా ఆయన ప్రతిభ చెప్పదగినదన్నారు.

శ్రీ బందా మృతికెందరని వినగానే విభ్రాంతి కలిగిందని, ఆయన మరణంవల్ల కూచిపూడి నృత్యానికి గొప్పనష్టం కల్గిందని నాట్యాచార్య శ్రీ కోరాడ తమ విచారాన్ని వ్యక్తం చేశారు.

## ఫారెస్టు భూములు పేదలకు పట్టాలివ్వాలి

### మానుకోట తాలూకా కమ్యూనిస్టు సమితి అభ్యర్థన

మానుకోట, డిసెంబరు 9

అడవులకు పనికిరాని ఫారెస్టు భూములను పేదలకు పట్టాలివ్వాలని ఇటీవల సమావేశమైన మానుకోట తాలూకా కమ్యూనిస్టు సమితి ప్రభుత్వాన్ని కోరింది.

కె సముద్రలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కొండవల్లి గోపాలరావు హాజరైనారు.

పార్టీ సభ్యత్వం పెంచి చేర్పించాలని కోటా తీసుకున్నారు

ప్రజాసంఘాలను పటిష్టవంతం చేసేందుకు తగు కార్యక్రమం తీసుకున్నారు.

తరువునుసులు చేపట్టాలని ప్రజాసేవాదళ శిక్షణా శిబిరం నడపాలని పలు తీర్మానాలు చేశారు.

## డిసెంబరు 9 నుండి నౌకాదళ వారోత్సవం

న్యూఢిల్లీ, డిసెంబరు 8

నౌకాదళ వారోత్సవం డిసెంబర్ 9నుండి 15 వ తేదీ వరకు జరుగుతుంది. ఈ సందర్భంగా దూరదేశాలలోవున్నభారతీయ నౌకలు, నావికులు భారతదేశం వస్తారు డిసెంబర్ 15 వ తేదీన జరిగే 'నౌకాదినం'లో అందరు పాల్గొంటారు.

ప్రజలలో, నౌకాదళానికి దగ్గర సంబంధాలు చేసేందుకుగాను భారతదేశంలోని వివిధ రేవులలో నౌకలను నౌకాదళ వారోత్సవ సందర్భంగా పంచుతారు.

'నౌకాదినం' సందర్భంగా తంతి,తపాలా శాఖాత్యేకతపాలాబిళ్ళను విడుదలచేస్తుంది. ఈ నూతన స్టాంపుపై భారతదేశంలో మొదటి సారిగా తయారయి ఇటీవల జరిపిన యుద్ధనౌక 'నీలగిరి' చిత్రం వుంటుంది.

## ఐ. యన్. టి. యు. సి. నాయకుల విచ్ఛిన్న చర్యలు

### కమ్యూనిస్టు నాయకుని ఖండన

కల్యాణఖని, డిసెంబరు 9

గత మాసంలో కళ్యాణఖని ప్రాంతంలో, నూతనంగా ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ కాలరీ మజ్దూర్ సంఘ ఆధ్వర్యాన ఏర్పాటైన బహిరంగసభలో ఐ. ఎన్ టి. యు సి. నాయకులు శ్రీ సంజీవరెడ్డి ఏ ఐ.టి.యు.సి కి వ్యతిరేకంగా చేసిన కార్మికులను రెచ్చగొట్టే ప్రసంగంపై పట్టణకమ్యూనిస్టు నాయకులు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు.

ఈ బహిరంగసభలో ఉపన్యసించిన వారంతా ఏ. ఐ. టి యు. సి. కి వ్యతిరేకంగా, కార్మికులను రెచ్చగొట్టే ధోరణిలో మాత్రమే మాట్లాడారు.

ఈ సభకు ప్రధాన అతిథిగా వచ్చిన కార్మిక మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి సమక్షంలో ఐ ఎన్ టి. యు సి. నాయకులు తమశక్తి, సామర్థ్యాలను గురించి బాగా పూదుసుకున్నారు.

సిరిపూర్ కాగజ్‌నగర్, మధ్య వివసించే కార్మికులకు మందిర్వాల ఐ ఎన్.టి.యు.సి. చేస్తున్న సహాయం తెలుసునని అందువల్ల రెండు సంవత్సరాలనాడు ఏర్పాటైన యిప్పటివరకు కార్మికులకు ఎలాంటి సహాయాన్నం దండక గుడిసెనంగా బాగా పూదుకుంటున్న యీ ఐ. ఎన్. టి. యు. సి., సింగరేణి కాలరీస్ కార్మికులను అంత తేలికగా మోసం చేయజాలదు. అంతేగాక కార్మికుల. వారి న్యాయమైన కోర్కెలను త్రోసివుచ్చేందుకు ఐ. ఎన్ టి. యు. సి. కంపెనీతో సహకరించిన విషయం సింగరేణి కాలరీస్ కార్మికులకు బాగాతెలుసు.

కార్మికులను కంపెనీ రిక్రెంట్‌మెంట్ చేయబూనినపుడుకార్మికులకుసాయపడకపోగా కంపెనీవారికి ఎలోకంగా ఐ. ఎన్. టి యు సి సహకారం యిచ్చింది.

### ఎ. ఐ. టి. యు. సి పై అభాండాలు

వాలంటరీ పద్ధతిని ప్రవేశపెట్టడం కార్మికులకు హానికరమని ఎ.ఐ టి యు.సి.కార్మికులను మోసం చేసిందని యిప్పుడు ఐ.ఎన్. టి యు సి. నాయకులు చెప్తున్నారు

రామగుండం ఏరియాలో, యింకా అనేక యితర సంస్థలలో యిదే పద్ధతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టి. కార్మికులనుక్రెంట్‌మెంట్‌కూడాచేసినప్పుడు వారేమి చేశారో ఐ. ఎన్. టి. యు సి. నాయకులు మేము అడగవచ్చా?

ఆయన దీనిని ఖండించగలరా? రామగుండం కర్మాగారంలో తమ కార్మికులకు ఎందుకు సహాయ పడలేకపోయారు?

బహిరంగసభకు హాజరైన ప్రజాసంఖ్యను చూచి తమకు బ్రహ్మాండమైన మద్దతు వున్నదని ఐ ఎన్. టి. యు. సి. భావిస్తుందేమో కాని ఆ హాజరైన వారంతా ఐ.ఎన్. టి. యు. సి. కి చెందినవారు కారని. బలవంతాన వారు రప్పింపబడ్డారని వారిలో అనేకమందిబలవంతంగాషాపులుమూయించి. రప్పింపబడ్డ మందమారి, రామకృష్ణపూర్‌కు చెందిన వ్యాపారులని. డ్యూటీలను వెళ్తున్న కార్మికులను తప్పుకు నలహా చిచ్చి ఆరోజున ఆపారని ఐ ఎన్. టి యు. సి. వారికి తెలియదా?

ఇక్కడ ఐ.ఎన్.టి.యు.సి నెలకొల్పబడిన తర్వాత గూండాయిజం పెరిగిపోయి, తుది పిప్పలకు హాజరయ్యేందుకు కార్మికులకు రక్షణ లేకుండా పోయింది.

### ఐక్య పోరాటాలకు ఎప్పుడూ సిద్ధమే

సింగరేణి కాలరీస్‌లో కార్మికుల న్యాయమైన కోర్కెల సాధనకై కృషి చేసేందుకు ఐ. ఎన్ టి. యు. సి. ని అహ్వానిస్తాం. కానీ. విచ్ఛిన్నకర పద్ధతిని రూపొందించేందుకు మాత్రం కాదు.

ఆంధ్రప్రదేశ్ సింగరేణికాలరీస్ మజ్దూర్ సంఘం తమకు మంత్రిగారి మద్దతు వున్నట్లు తెలియజేయడానికి మాత్రమే వారు కల్యాణఖని తలవని తలంపుగా మంత్రిని రప్పింపబడినట్లు మేము భావించవచ్చా?

ఐ. ఎన్. టి. యు. సి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సింగరేణి కాలరీస్ కార్మికులకు సహాయం చేయాలనే నట్టదలవుంటే. అదనంగా పెరిగిన 36 పైసల కరువు భత్యాన్ని 1968 ఏప్రియల్ నుండి చెల్లించమని సింగరేణికాలరీస్ అధికారులను ఎందుకు ఒత్తిడిచేయరు? బొగ్గు పరిశ్రమ యింకా అనేక యితర సంస్థల్లో వేతన సంఘాన్ని కంపెనీ ఎందుకు అమలు పెట్టదు? బెంగాల్, బీహార్ గనుల్లో అమలు పెట్టబడిన సర్దార్ల సమస్యగురించి సింగరేణి కాలరీస్ కంపెనీలో యిప్పటివరకు ఎందుకు ఆలోచించలేదు? సత్యమైన యీ విషయాలన్నీ తమకు తెలియవని మంత్రిగారు గానీ. ఐ ఎన్. టి. యు. సి. నాయకులు గానీ చెప్పగలరా?

కనుక. ఐ ఎన్. టి. యు. సి. జిల్లాల మార్పిడివలనగాలకు, పర్యటనలకు, నాయకత్వానికి మోసపోవద్దని సింగరేణి కాలరీస్ కంపెనీ కార్మికులకు - సానుభూతిపరులకు విజ్ఞప్తి చేస్తున్నాము

## తిరువూరు డాక్టర్ల అక్రమార్జన

### విచారణకై ప్రజల ఆందోళన

తిరువూరు, డిసెంబరు 9

తిరువూరులోని ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్‌ల (దంపతులు) అక్రమార్జన మూలంగా సరైన వైద్యం లభించక పేద ప్రజలు, చివరకు ప్రభుత్వ ఉద్యోగులు సైతం అనేక యిబ్బందులకు గురికాక తప్పని స్థితి ఏర్పడింది. ప్రాణాపాయ స్థితిలోనైనా ముడుపు చెల్లించనిదే ఆ ఆస్పత్రిలో స్థానం లేకుండా పోయింది.

తిరువూరులో ఒకే ఒక ప్రభుత్వఆసుపత్రి వుంది. దీనికి 35 మైళ్ళ లోపున మరెక్కడా ప్రభుత్వ ఆసుపత్రి అంటూ లేదు ప్రక్కనున్న మధిర తాలూకా గ్రామాల నుండికూడా రోగులు ఈ ఆసుపత్రికే వస్తూ వుంటారు, అందువల్ల రోగుల వత్తిడి కూడా గణనీయంగా వుంటుంది.

ఈ ఆసుపత్రిలో ఒక లేడీ డాక్టర్, ఒక డాక్టర్ వుంటున్నారు. ఈ డాక్టరు దంపతులు మారు సంవత్సరములనుండి యిక్కడ పని చేస్తున్నారు, ప్రభుత్వ జీతంకంటే ప్రయివేటు ఆదాయమే వీరికి ఎక్కువ లభించుతుంది. అక్రమార్జనే, పరమార్థంగా, ఎందుకొన్నందున, రోగులయెడ డాక్టర్ల తుడవలసిన, ఆదరణ అప్యాయత వీరిలో ఇసుమంతయినా కన్పించదు.

ప్రసవ వేదనలో వున్న స్త్రీగాని, ప్రమాద స్థితిలోవున్న రోగికాని ముడుపు చెల్లించితేనే సరైన వైద్యం చేయబడుతుంది.

రోగి యొక్క స్థితి గతిని గమనించి కూడా తమకు యేమాత్రం సొమ్ము లభించదని భావిస్తే యేదో ఇంటి సాకు చూపెట్టి. యే పెద్ద అసుపత్రికో వెళ్ళమని పంపివేయటం అలా పంపబడిన ఒక నిస్సాగ్యురాలు ఊరు దాటక ముందే ప్రసవవేదన రాగా పేరొక ఆసుపత్రిలో కాన్పు చేయడం జరిగింది.

గత్యంతరంలేక మూడవ లంసివచ్చిన కేసుకు భరింపలేని మందులు తెప్పించుకొనుటకు ప్రాణ ఇవ్వటం వారాన్తిలో ఆ వైద్యం మానుకొని మరో పోటికి వెళ్ళటం జరుగుతున్నది.

రోగి ఆపాయస్థితిలో వున్నాడని గమనించి నప్పటికీ, వారి అదుర్దాను అవకాశంగా తీసుకుని డబ్బు రాబట్టుకోవటం, అలానే యీ ఆసుపత్రికో చికిత్సకు అవకాశం లేకున్నప్పటికీ. యెంతో కొంత తీసుకొని అనంతరం యే గుంటూరో వెళ్ళితేతప్ప లాభంలేదని చెప్పడం జరుగుతున్నదని స్వానుభవంతో తెలియజేసిన వారున్నారు.

విషగ్రస్తులైన రోగి కూడా డబ్బిచ్చి వైద్యం చేయించుకోవలసిన దుస్థితిపట్టింది. కాని రోగి బ్రతకలేదు. ఇలాంటి సంఘటనలు విచారణకు వచ్చే సందర్భంలో ప్రత్యక్ష సాక్ష్యాలు లభించుతాయి.

ఈ ఆస్పత్రిలో నిర్వహించబడిన సంతాన నిరోధక ఆపరేషన్స్ ఉద్యమం సందర్భంలో కూడా ప్రభుత్వం రోగులకు నిర్దేశించిన విధంగా జరుగకుండా ఎన్నోగూడుపుఠాణీలు జరిగాయని తెలుస్తోంది.

అభయకు ప్రభుత్వపు ఉద్యోగులకు కూడా పై ఇబ్బందులు తప్పటం లేదు

పరీక్ష చేసిన కేసుకు రూపాయ చొప్పున పేదవారి సహాయానికని హుండీలో నిర్బంధంగా వేయించుకొని "అ నిధి" యేమైందో వారి యెవరికి తెలియదు

పేదరోగులకు స్థానంలేక ఈ ఆసుపత్రికో వారికి సహాయం సేకరించటం కష్టంగా వుంది

ఈ మూడు సంవత్సరాలలో ఎంతకు పేలు గడించారని ఇప్పటికి మూడు కార్లు ట్రాన్సు ఫర్లు వచ్చినప్పటికీ, తమ వదుకుబడిని ఉపయోగించి రద్దు చేయించుకున్నారని తెలియవస్తున్నది. ప్రస్తుతం తిరువూరుకు రావాలనుకునే డాక్టర్లకు. వీరికి పోటాపోటీలు వున్నట్లు వినికిడిగా వుంది.

'ఆవుచేలోమేసేదూడ గట్టునపేడేస్తోందా?' అన్నట్లు డాక్టర్ల స్థితి యిలా వుండగా మిగతా ఆసుపత్రి సిబ్బంది ఎవరికి అందినట్లు వారు అర్థించుతున్నారని తెలుస్తోంది. ఆసుపత్రిలో చేర్చుకుంటే రెండు రూపాయలు. పురిట్లో వదిలిపోయిన శిశువును పార వేసినందుకు అయిదు రూపాయలు యివ్వాలి. అలా యివ్వలేనివారు తామే చేసుకొనుటకు అస్కారముండదు ఆసుపత్రికి వచ్చిన రోగి చచ్చినా. బ్రతికినా వెళ్ళిపోయే సందర్భంలో ఆయా కేటగిరీగా నిర్బంధంగానైనా. బిచ్చికంగానైనా మామూళ్లు చెల్లించవలసిందే తిట్లు. దీవెనలు తప్పుటంలేదని అనుభవించినవారు తెలియచేస్తున్నారు.

## రాజమండ్రి కల్చరల్ ఆర్టుసెంటర్ పంచమ నాటక నాటిక పోటీలు

రాజమండ్రి, డిసెంబరు 9

రాజమండ్రి కల్చరల్ ఆర్టు సెంటర్ పంచమ నాటక, నాటిక పోటీలు ఈ నెలరవ తేదీన స్థానిక అప్సర ఆడిటోరియంలో ప్రారంభమయ్యాయి

మున్సిపల్ చైర్మన్ శ్రీపోతుల వీరభద్రరావు. కల్చరల్ సెంటర్‌వారి చిహ్నాన్ని ఆవిష్కరించారు. పలువురు ప్రముఖులు ఆ చిహ్నానికి పూలమాలలు వేశారు.

అనంతరం సెంటర్ అధ్యక్షులు శ్రీ జూపూడి అధ్యక్షతన పోటీల ప్రారంభోత్సవ సభ జరిగింది

మొదటి సారిగా సుప్రసిద్ధ నటులు శ్రీ బందా కనక లింగేశ్వరరావు మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ. సభికులు కొద్ది క్షణాలు మౌనం వహించారు.

స్థానిక ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఏ.ఎస్.ఎన్. మూర్తి మాట్లాడుతూ మానవ జాతిని నీతి నియమబద్ధంగా చేయడమే నాటక కళ ప్రయోజనమనీ, అన్నారు.

శ్రీ కాళ్ళకూరి కళాశాల కార్యదర్శి శ్రీపతి అడ్వేల్లి విశ్వేశానందదేవి మాట్లాడుతూ ఈనాడు సరైన నాటకాలు రాదడంలేదు, నీతి మాలు ప్రేక్షకులను ప్రక్కదారులు పట్టించేవిలా వున్నాయి అన్నారు.

శ్రీ పోతుల వీరభద్రరావు మాట్లాడుతూ కళానికి, కళాకారునికి పుపయోగపడే కళ నాటకం, సంఘ సంస్కారానికి, హృదయ పరివర్తనకు, ఉపయోగపడే కెరును తొలగించేలా వుండాలన్నారు తర్వాత మరికొందరు ప్రముఖులు మాట్లాడుతూ ఆంధ్ర నాటక రంగానికి మూలపీఠం, రాజమండ్రి అని. నాటకం చూచిన తర్వాత, కలిగిన అనుభూతి ప్రేక్షకునిలో చిరకాలంగా వుండే నాటకాలు రావాలి అన్నారు.

కార్యదర్శి శ్రీ కంబుమెట్టి శ్రీరాములు నివేదికను సమర్పించారు

మధ్యాహ్నం విశాఖపట్నం నటరాజనాటక కళా నికేతన్‌వారి జగన్నాథరావు రచించిన 'మిస్టర్ - వైశాఖ్' నాటక ప్రదర్శనతో పోటీలు ప్రారంభమైనాయి.

## ఒంగోలులోని భంగీ కాలనీలో పారిశుద్ధ్య కార్యక్రమం

ఒంగోలు, డిసెంబరు 9

స్థానికహిందీ ప్రేమీమండలి నెలవారీ కార్యక్రమం క్రింద ఒంగోలులోని భంగీ కాలనీలో పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహింపబడినది

మండలి కార్యకర్తలు, హిందీమహాలయ విద్యార్థి విద్యార్థినులు, మొత్తం నుమారు. 100 మందిదాకా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాలనీలోని 4 వీధులలోవున్న ఒంటరుగురుకర్రతో చెత్తా చెదారం తొలగించి గుంటలనుపూడ్చి వీధులన్నీ ఊడ్చి పరిశుభ్రం చేశారు.

ఈకార్యక్రమం అనంతరం జరిగిన బహిరంగసభలో డాక్టర్ రాతూపాధ్యాయులు తమ తమ ప్రసంగాలు చేశారు.

## చిన్న పరిశ్రమలే లాభదాయకమంట

### భారీపరిశ్రమలవల్ల లాభం తక్కువని ఆర్. వెంకట్రామన్ వెల్లడి

బెంగుళూరు, డిసెంబరు 8

కొన్ని రాష్ట్రాలు తమకు భారీ పరిశ్రమలు కావాలని కోరుతున్నాయనీ, కాని మధ్యరకం చిన్న పరిశ్రమలే ఆ ప్రాంతాలకు సంపన్నవంతం చేస్తాయనీ ప్రణాళికాసంఘ సభ్యుడు శ్రీ ఆర్ వెంకట్రామన్ నేడిక్కడ అన్నారు

వీరోయిన్ ప్రభుత్వరంగ పెట్టుబడుల వాటా చాలా ఎక్కువనీ. అయినా తలసరి ఆదాయం చాలా తక్కువనీ. వంకాబులో ప్రభుత్వరంగ పెట్టుబడి వాటా చాలా తక్కువనీ అన్నారు భారీ పరిశ్రమల వల్లనే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని భావించడం సరికాదని అన్నారు.

## కందుకూరు తాలూకా ప్రైవేట్ ప్రాక్టీషనర్ల మహాసభ

కందుకూరు, డిశంబరు 6

నెల్లూరు జిల్లా కందుకూరు తాలూకా ప్రైవేటు మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ప్రథమమహాసభకందుకూరులోని జిల్లా పరిషత్ హైస్కూలులో డిసెంబరు 1వ తేదీన డా॥ కె. వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సభకు తాలూకా నలుమూలలనుండి 50 మంది వైద్యులు హాజరైనారు.

జిల్లాసంఘ కార్యదర్శి శ్రీయస్.బాబూరావు సభ ఉద్దేశమును అసోసియేషన్ ప్రాముఖ్యతను వివులముగా వివరించినారు. 11 మందితో తాలూకా కార్యవర్గమును ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు శ్రీ డా॥ వి. సుదర్శనరావు (గుడ్లూరు). ఉపాధ్యక్షులు శ్రీ డా॥ పి. వి. కిష్టమోహన్ (లింగసముద్రం). ప్రధాన కార్యదర్శి: కోశాధికారి శ్రీ డా॥ కె. వెంకటేశ్వర్లు (కందుకూరు), సంయుక్త కార్యదర్శి శ్రీ ఒల్లూరు రామకోటయ్య (కందుకూరు).

కార్యవర్గ సభ్యులు (1) శ్రీయుతులు డి. మూలకొండయ్య యెద్దూరుపాడు.(2) కె నరసారెడ్డి కందుకూరు. (3) శ్రీ రంగాచార్యులు జనార్దనపురం. (4) వి. వెంకటేశ్వర్లు దాకి చెర్ల. (5) ఎ. వెంకటేశ్వర్లు కొండపి (6) ఎస్. వేటురామమూర్తి. ముప్పవరం. (7) వి. గోపాలరావు. పొన్నలూరు. పై 11 మందిని ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు.

అనంతరం బహిరంగసభ జరిగినది.

## సభలు - సమావేశాలు

వరంగల్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ సమావేశం యీనెల 18 వ తేదీన జిల్లాకమ్యూనిస్టుసమితికార్యాలయంలో జరుగుతుంది సమావేశానికి శ్రీ జి. యల్లయ్య మందారెడ్డి హాజరవుతారు. సభ్యులంతా ఉదయం 10 గంటలకు తప్పక హాజరుకావాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ ఎల్.వెంకట్రామయ్యకోరుతున్నారు.

• • • •

నల్గొండజిల్లా రైతుసంఘ కార్యవర్గ సమావేశం యీ నెల 15 వ తేదీన ఉదయం 11 గంటలకు తిరుమలగిరి గ్రామంలో జరుగును. ఈ సమావేశానికి శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు హాజరవుతున్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం నిర్మాణం

### మద్దాలిలో

గూడూరు, డిసెంబరు 9

నెల్లూరు జిల్లా, గూడూరుతాలూకా మద్దాలి గ్రామంలోని వ్యవసాయ కార్మికులు ఈ నెల 3 వ తేదీన శ్రీ దాసరి నరసయ్య అధ్యక్షతన సమావేశమయ్యారు.

వ్యవసాయ కార్మిక సంఘ అవసరతను గురించి రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణ, హైద్రాబాద్ వెళ్లిన కామ్రేడ్ అందోళన వలితంగా బంజరు భూములను పట్టాల కిస్తున్న విషయాన్ని గూడూరు డివిజన్ వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ వి హెచ్. రమణయ్య వివరించారు

మద్దాలి గ్రామంలో శ్రీయుతులు ఎస్.ఎం. మొత్తం 112 మంది వ్యవసాయ కార్మిక సంఘంలో సభ్యులుగా చేరారు. గ్రామ వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ

విశాలాంధ్ర

1968, డిశంబరు 10 మంగళవారం

# మధ్యధరా ప్రాంతంలో ఉద్రిక్తత

సోవియట్ ఆధిపత్యంలో గల నల్ల సముద్రంలో విన్యాసాలు జరపటానికి అమెరికా అరవ నౌకాదళానికి చెందిన రెండు డిస్ట్రాయర్ యుద్ధ నౌకలు డార్డెనల్సు జలసంధిని దాటి బోస్పొరస్ జలసంధి దిశగా సాగిపోతున్నట్లు నేటి వార్త.

మెడిటరేనియన్ సముద్రంలో సోవియట్ నౌకలపై ఉత్తర అట్లాంటిక్ కూటమి విమానాలు పర్యవేక్షణ చేయటానికి అమెరికా బ్రిటన్, ఇటలీలు తీసుకున్న నిర్ణయంపై సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రావ్దా మొన్ననే తీవ్ర హెచ్చరిక చేసింది.

టర్కీ జలసంధులగుండా శాంతి కాలంలో యుద్ధనౌకల ప్రయాణానికి సంబంధించిన మాంట్రెకన్వెన్షన్‌ను అమెరికా ఉల్లంఘిస్తున్నదని సోవియట్ విమర్శించింది.

అంకారాలోని అమెరికన్ రాయబార కార్యాలయ ప్రతినిధి ఒకరు అమెరికా నౌకలు వారంరోజుల విన్యాసాలకు మాత్రమే వెళ్తున్నట్లు కుంటి సమాధానం చెప్పారు.

మధ్యధరా సముద్రప్రాంతంలో అమెరికా అరవ నౌకాదళం వుండవలసిన అవసరంగాని, సోవియట్ అధీనంలోని నల్ల సముద్రంలో విన్యాసాలు జరపవలసిన పరిస్థితిగాని దేనికికలిగింది?

తాను అట్లాంటిక్ మహాసముద్రం దాటి జిబ్రాల్టర్ జలసంధిగుండా మధ్యధరా సముద్రం ప్రవేశించటమే కానిపని. పైపెచ్చు డార్డినెల్సు జలసంధి దాటిపోవటం అంతకన్నా పొగరుబోతుతనం అనిపించుకుంటుంది.

పశ్చిమాసియాలో తిరిగి ఉద్రిక్త వాతావరణం రెచ్చగొట్టే దురుద్దేశమే దీని వెనుకగల కారణం. వియత్నాం యుద్ధంలో చావుదెబ్బలు తిని, సొమ్మసిల్లిన అమెరికన్ యుద్ధోన్మాదులు ఈ ప్రాంతంలో ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణాన్ని సృష్టించాలని చూస్తున్నారు

పశ్చిమాసియా సమస్యపై ఐక్యరాజ్య సమితి తీర్మానాన్ని ఖాతరు చేయకుండా, జోర్డాన్ మైదానంలోని అరబ్ స్థావరాలపై పెద్దయెత్తున దాడికి తలపడ్డ ఇజ్రాయిల్ తలబిరుసు తనానికి ప్రోత్సాహమిచ్చేందుకే ఈ చర్యలకు తలపడినట్లు కనిపిస్తోంది.

ఇటీవల ఇజ్రాయిల్ దాడివల్ల పొందిన నష్టాల నుండి అరబ్ దేశాలు తమ రక్షణ పాటవాన్ని పెంపొందించుకునే ప్రయత్నాన్ని భగ్నంచేసే దురుద్దేశంతోనే ఈ కవ్వింపు చర్యలు చేయబడుతున్నాయి.

మధ్యదరాప్రాంతంలో పోలీసు కాపలా వేసేందుకుతనకుహక్కు దఖలుచేయబడినట్లు ప్రవర్తిస్తూ, అరబ్‌దేశాలను బెదిరించి లొంగగొట్టాలని చూచే అమెరికన్ యుద్ధ పిపాసులకు మధ్యధరాసముద్ర ప్రాంతంలో సోవియట్ నౌకాబలం ప్రత్యక్షం కావటం పట్టరాని కోపం కలిగించిందంటె ఆశ్చర్యంలేదు. తమ అరవ నౌకాదళానికి సోవియట్ నౌకాదళం తోక వెంటనే వుంటుందని వారికితెలుసు. బెదిరించి లొంగగొట్టాలనే సామ్రాజ్యవాదుల ప్రయత్నాలు సాగ పని గమనించి ఈ కవ్వింపు చర్యలకు పూనుకుంటున్నారు.

పద్దానుగేళ్ళ క్రితం వియత్నాం ఊబిలోదిగి ఒడ్డుచేరే దిక్కులేక తారుమారౌతున్న వాషింగ్టన్ యుద్ధోన్మాదుల తల పొగరు ఇంకా తగ్గినట్లు కనిపించదు.

మధ్యధరా సముద్రంలో ఇలాంటి దుశ్చేష్టలకు దిగటం ద్వారా తీవ్ర పరిణామాల నెదుర్కోవలసి వుంటుందనే విషయం వారి ఆలోచనకు తట్టి వుండదు.

అరబ్ ప్రపంచంలోని సామ్రాజ్య వాద వ్యతిరేక శక్తుల ఆగ్రహానికి, ప్రపంచ శాంతి శక్తుల నిరసనకూ గురికావటమే గాక సోషలిస్టు శిబిరంతోనే తలపడ టానికి సిద్ధపడే ఉన్మాద స్థితిలో వున్నారా అనిపిస్తోంది.

ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణాన్ని సృష్టించజూచే ఈ కవ్వింపు చర్యలను శాంతినికోరే దేశాలన్నీ నిరసించవలసి వుంది

# అరటితోటల పెంపకం!

నాల్గవ ప్రణాళికా కాలంలో నలభై వేల ఎకరాల అరటి తోటల పెంపకానికి అరటి పండ్ల అభివృద్ధి సంస్థ ఒక భారీ పథకాన్ని తయారు చేసినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టరు తెలియజేశారు.

ఈ పథకానికి సహాయకారిగా ఉత్పత్తిదారులకు పరపతి సౌకర్యాలు కలుగజేసేందుకు స్టేట్ బ్యాంకు సిద్ధం కాగలదని గూడా చెప్పారు.

సంవత్సరం పొడవునా నష్టపై జరుగుతుందనే హామీవుంటే ఎగుమతికి విదేశాలతో దీర్ఘకాలిక ఒప్పందాలను కుదుర్చుకోగల అవకాశాన్ని గూడా వివరించారు.

పథకం చూస్తే బాగానేవుంది. సంస్థ ఏర్పడిన చాలాకాలానికి ఒక పథకం తయారు చేయటం సంతోషకరమే కాని అమలు అనతికాలంలో జరుగుతుందనే నమ్మకమే కలగాలి

ఇప్పటికే ఉత్పత్తి అవుతున్న అరటిపళ్ళను చెడిపోకుండా కాపాడి ఎగుమతి చేయగల సౌకర్యాలను ప్రభుత్వం కలిగించక పోవటంబహుధాన లోపంగాకనిపిస్తోంది. విజయవాడ పరిసరాల్లో పండ్లు, కూరగాయల ఉత్పత్తి విస్తారంగా జరుగుతున్నా వాటిని నిల్వచేయటానికి అవసరమైన కోల్డుస్టోరేజి స్థానాలు ఏర్పాట్లకు ప్రభుత్వం సంసిద్ధం కాకపోవటం గమనిస్తే, ఆ విషయం ఇంత వరకూ ఈ సంస్థ ఆలోచనకే రాకపోవటం గమనిస్తే చెప్పే మాటల్లో వున్నంత చురుకుదనం ఆచరణలో వుండదేమో అనిపిస్తుంది.

# సమ్మెను అనివార్యం చేస్తున్న జీవిత భీమా మేనేజ్‌మెంటు మొండి వైఖరి

## నిరుద్యోగానికి బలిచేసే ఆటొమేషన్‌కు వ్యతిరేకంగా పోరాటానికి ఉద్యోగుల సమాయత్తం

జీవితభీమా పాలకవర్గంతోవిధివిరామం లేని సంప్రదింపులూ. కేంద్ర ప్రభుత్వం జరిపిన కన్సిలియేషనూ. స్టాండింగు లేబరు కమిటీ సమావేశాలూ అన్నీ విఫలమైపోగా. గత్యంతరంలేక జీవితభీమాలో పనిచేస్తున్న క్లాసు III క్లాసు IV ఉద్యోగులు 40 వేల మంది నిరవధిక సమ్మెకుపూనుకుంటున్నారు.

చాలినంత జీతం కావాలన్న ఉద్యోగుల కోర్కెను నిరాకరించి, భీకరానికి పాల్పడేసినట్లు, ఏ నాలుగో. అయిదో తన్న మించి యివ్వనన్న మేనేజిమెంటు తన ఆఫీసర్లపు సహాయక భృతి క్రింద నెలకు రు. 100 లగాయతూ. రు. 300 లకు పెంచివేసింది. జీవిత భీమాకి ఉపాంగాలుగా ఉన్న ఓరియంటల్ ఫైర్ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీలో ఒక గుమాస్తా పొందుతున్న జీతమైన ఇవ్వనిరాకరించింది

కన్సిలియేషను ఆఫీసరు, 'బి' తరగతి ప్రాంతంలోని స్టేటు బ్యాంకు ఉద్యోగుల స్కేళ్ళనైనా ఇస్తే బాగుంటుందని సలహా యిచ్చాడు.దాన్ని జీవితభీమా మేనేజిమెంటు త్రోసిపుచ్చింది.

పైగా వారికి గతంలో నుండి ఇస్తున్న తాత్కాలిక భృతిని (క్లాసు III ఉద్యోగులకు రు 6.00 లు, క్లాసు IV ఉద్యోగులకు రు8.00న్నూ) నవంబరునుండి నిలిపివేశారు. నిలిపివేస్తూ ఆ భృతిని గత సెప్టెంబరునుండి వసూలు చేశారు.

### యూనియన్ నాయకులపై కక్షసాధించే వైఖరి

ఉద్యోగులపై. ఉద్యోగుల నాయకులపై యూనియన్‌పై కక్ష సాధింపు చర్యలను చేబట్టారు. అంతకుక్రితం డివిజన్‌లో ఆఫీసులో అపెండెన్సు రిజిష్టరు సుగం. 10-15 ల వరకూ ఉండేది. ఇప్పుడు 10 గంటలకే పరిమితం చేశారు. అనేకమంది ఉద్యోగులను సస్పెండు చేశారు. కొందరిని డిస్మిస్ చేసినారు. వారి నాయకులపై దొంగ రిపోర్టు లిచ్చి కేసులుపెట్టారు. కడకు కేంద్ర ప్రభుత్వాన్ని బానిసగా చేసుకొని వారి యూనియన్ గుర్తింపునే ఉపసంహరించుకున్నారు. నూటికి 73 వంతులు సభ్యులుగల యూనియన్ గుర్తింపును ఉపసిద్ధమని చెప్పారు. 'కంప్యూటర్లు అవసరమా?' అన్న యూనియన్ ప్రతిపాదనకు ఒక కారణముంది—

1954 లో మొట్టమొదట సారిగా అమెరికాలో యీ కంప్యూటర్లు ప్రవేశపెట్టబడ్డాయి. అప్పటికి అమెరికా జీవిత భీమా కంపెనీ పాలసీదార్లు 7 కోట్ల 80 లక్షలమంది ఉన్నారు. కాని భారత దేశంలోనున్న 38 డివిజన్లలోనూ ఇప్పుడున్న పాలసీదార్ల సంఖ్య 1 కోటి 20 లక్షలకు మించిలేదు. అటువంటప్పుడు మనకు కంప్యూటర్లు అవసరమేమున్నది?

బొంబాయి డివిజన్‌లో నున్నకంప్యూటరు 20 లక్షల పాలసీల పనికి తగినట్టిది. కాని అభ్యటనున్న పాలసీలు పదిలక్షలకు మించి లేవుగదా? ఉన్న 10 లక్షల పాలసీలకూ, తగినంత సిబ్బంది వుంది. సంతృప్తికరంగా పని చేస్తున్నప్పుడు కంప్యూటరు అవసరాబట్టి పరిస్థితులోనూ ఉత్పన్నం కాదుగదా?

కేంద్ర కార్మిక మంత్రి శ్రీ హాథీ కూడా యీ సత్యాన్ని గమనించి, కంప్యూటర్ల ప్రవేశాన్ని ఆపుచేయమని జీవిత భీమా పాలకవర్గానికి సలహా ఇవ్వగా, జీవిత భీమా కార్పొరేషన్ చైర్మన్ దాన్నితృణీకరించారు. ఉద్యోగుల యూనియన్ నాయకులు అతని నిజస్వరూపాన్ని బైటపెట్టగా. దేశంలో జీవితభీమా సంస్థలన్నింటిలో కంప్యూటర్లను ప్రవేశపెట్టి ఉద్యోగులందరినీ బయటికినెట్టి, పథకంవేసిన అతని కుట్ర వెల్లడైంది. దీనికి కేంద్రంలో శ్రీ మురార్జీ దేశాయ్ అంగీకారం చూపినట్టు, శ్రీ శెడే బాహాటంగా ప్రకటించిన విషయం అందరెరిగినదే.

మిల్లుల్లో రేషన లైజేషనుపెట్టి కొన్ని వేల మందిని కార్మికులనూ చేసేతి రంగంలో వదరు మగ్గాలు ప్రవేశపెట్టి. కొన్ని లక్షల కుటుంబాలను బలిగొన్న కేంద్ర ప్రభుత్వం, యీ సారి తెల్లబొక్కా కార్మికులను కంప్యూటర్ల ద్వారా బలిగొనుటకు సిద్ధంగా ఉన్నది.

ఈ దుష్టకాంగ్రెసు విధానాలవల్ల, మొదటి సంహరించుకోవడమంటే-ఇంతకన్నా చర్య ఏమౌతుంది?

ఇంకో ప్రత్యేక సమస్య - జీవిత భీమా ఉద్యోగులను ఎదుర్కొంటున్నవి. అది - ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం జరుగుతున్న గడ్డుదినాల్లో జీవితభీమా మేనేజిమెంటు దొడ్డిదారిన బొంబాయిడివిజన్లో ప్రవేశపెట్టిన కంప్యూటరు సమస్య. ఈ బొంబాయి డివిజన్‌లో పెట్టిన కంప్యూటరుగాక మరొక దాన్ని కలకత్తాలో దింపారు, ఈ రెండు కంప్యూటర్లూ వాటి శక్తి మేరకు పనిచేస్తే. ఇప్పుడు జీవిత భీమా సంస్థలో పనిచేస్తున్న

**శ్రీ పడాల రామారావు**

తరగతి III. తరగతి IV ఉద్యోగులు40వేల మందిలో 30 వేలమంది నిరుద్యోగ సహస్రాలికి బలైపోతారు,

కలకత్తాలో ప్రవేశపెట్టిన కంప్యూటరును పనిచేయిస్తే. దాన్ని నిర్వహించేయటకో. లేక తమ ప్రాణాలు బలి చేయటో తప్ప వేరేమార్గం లేదని కలకత్తా డివిజనుఉద్యోగులు కొందరు తమకర్తవ్యతో ఆత్మబలిదానానికే సిద్ధులై సంతకాలు చేశారంటే, దాని భయానకమైన శక్తిని గ్రహించుకోవచ్చు.

### కంప్యూటర్ల ప్రవేశం

ఇట్టి భయానకమైన కంప్యూటర్లు అవసరమా? అనే విషయంగురించి. స్టాండింగు లేబరు కమిటీలో చర్చించాలన్న జీవిత భీమా ఉద్యోగుల యూనియన్ డిమాండును పాలకవర్గం తిరస్కరించి, అట్టి కంప్యూటర్లు ప్రవేశపెట్టినందువల్ల ఉత్పన్నమయ్యే పరిస్థితిని చర్చించేందుకు సిద్ధమని చెప్పారు. 'కంప్యూటర్లు అవసరమా?' అన్న యూనియన్ ప్రతిపాదనకు ఒక కారణముంది—

1954 లో మొట్టమొదట సారిగా అమెరికాలో యీ కంప్యూటర్లు ప్రవేశపెట్టబడ్డాయి. అప్పటికి అమెరికా జీవిత భీమా కంపెనీ పాలసీదార్లు 7 కోట్ల 80 లక్షలమంది ఉన్నారు. కాని భారత దేశంలోనున్న 38 డివిజన్లలోనూ ఇప్పుడున్న పాలసీదార్ల సంఖ్య 1 కోటి 20 లక్షలకు మించిలేదు. అటువంటప్పుడు మనకు కంప్యూటర్లు అవసరమేమున్నది?

బొంబాయి డివిజన్‌లో నున్నకంప్యూటరు 20 లక్షల పాలసీల పనికి తగినట్టిది. కాని అభ్యటనున్న పాలసీలు పదిలక్షలకు మించి లేవుగదా? ఉన్న 10 లక్షల పాలసీలకూ, తగినంత సిబ్బంది వుంది. సంతృప్తికరంగా పని చేస్తున్నప్పుడు కంప్యూటరు అవసరాబట్టి పరిస్థితులోనూ ఉత్పన్నం కాదుగదా?

కేంద్ర కార్మిక మంత్రి శ్రీ హాథీ కూడా యీ సత్యాన్ని గమనించి, కంప్యూటర్ల ప్రవేశాన్ని ఆపుచేయమని జీవిత భీమా పాలకవర్గానికి సలహా ఇవ్వగా, జీవిత భీమా కార్పొరేషన్ చైర్మన్ దాన్నితృణీకరించారు. ఉద్యోగుల యూనియన్ నాయకులు అతని నిజస్వరూపాన్ని బైటపెట్టగా. దేశంలో జీవితభీమా సంస్థలన్నింటిలో కంప్యూటర్లను ప్రవేశపెట్టి ఉద్యోగులందరినీ బయటికినెట్టి, పథకంవేసిన అతని కుట్ర వెల్లడైంది. దీనికి కేంద్రంలో శ్రీ మురార్జీ దేశాయ్ అంగీకారం చూపినట్టు, శ్రీ శెడే బాహాటంగా ప్రకటించిన విషయం అందరెరిగినదే.

మిల్లుల్లో రేషన లైజేషనుపెట్టి కొన్ని వేల మందిని కార్మికులనూ చేసేతి రంగంలో వదరు మగ్గాలు ప్రవేశపెట్టి. కొన్ని లక్షల కుటుంబాలను బలిగొన్న కేంద్ర ప్రభుత్వం, యీ సారి తెల్లబొక్కా కార్మికులను కంప్యూటర్ల ద్వారా బలిగొనుటకు సిద్ధంగా ఉన్నది.

ఈ దుష్టకాంగ్రెసు విధానాలవల్ల, మొదటి ప్రణాళిక అఖరుకు 53 లక్షలూ, రెండవ ప్రణాళిక అఖరుకు 90 లక్షలూ. మూడవ ప్రణాళిక అఖరుకు 1 కోటి 20 లక్షలూ. నిరుద్యోగులు తయారయ్యారు. ఈ సంఖ్య నాలుగో ప్రణాళికాంతానికి 2 కోట్లకు చేరవచ్చు.

### భయభ్రాంతులౌతున్న ఉద్యోగులు

దీన్ని తలచుకొని జీవితభీమా ఉద్యోగులు భయభ్రాంతులవడం సహజం, తాము కష్టపడి పనిచేస్తున్నప్పుడు జీవితదానికి హక్కుకోసమే నేడు వారు నిరవధిక సమ్మెకు తలపడుతున్నారు. యీ సమ్మెను దేశంలోని అన్ని కార్మికసంస్థలూ బలపరుస్తున్నాయి.

ఈ విషయంలో హార్మిస్టులు వైఖరిని గురించి ఒక్కమాటచెప్పాలి. వారి నవంబరు 12 'పీపుల్స్ డెమోక్రసీ' సంచికలో కంప్యూటర్లను నిర్దయంగా స్టాండింగు లేబరు కమిటీ సమావేశంలో ఎదుర్కొన్న అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు నాయకులపై 'కంప్యూటర్లను బలవరుస్తున్నారంటూ నిందా ప్రచారం చేయబడింది. కుక్క కాటుకు చెప్పుదెబ్బన్నట్టు దీనికి జీవిత భీమా ఉద్యోగుల యూనియన్ తన దక్షిణ ప్రాంతపు బులిటిన్ 3వ సంచికలో "జీవిత భీమా సంస్థలో తీవ్ర అసంతృప్తికి కారణమైన 'ఆటోమేషన్'ను మొదట చర్చించాలని ఎ. ఐ. టి. యు. సి. ప్రతినిధులు ప్రతిపాదించగా ఆ ప్రతిపాదను మరో రెండు కేంద్ర కార్మిక సంస్థలైన హెచ్. యమ్. యస్., యు. టి. యు. సి. లు బలపర్చాయి" అని ప్రకటించింది. ఇంతకన్నా హార్మిస్టుల నిందా ప్రచారంలోని బూటకత్వానికి వేరే నిదర్శన ఏంకావాలి. ఇకనైనా హార్మిస్టులు చిత్తశుద్ధిని ప్రదర్శించి ఐక్య ఉద్యమానికి చేదోడు యివ్వాలి.

అలా అన్ని పక్షాలూ, సహకరించినప్పుడే జీవిత భీమా ఉద్యోగుల సమ్మె సఫలమౌతుంది. జీవిత భీమాసంస్థ పాలకవర్గం క్రిందికి దిగి, వారి కోర్కెలను అంగీకరిస్తుంది. దాలీదాలనీ జీతాలతో, నిరుద్యోగి బడబానలంలోకి నెట్టి బడుతున్న జీవితభీమా ఉద్యోగుల కోర్కెలకు, జీవితభీమా కార్పొరేషన్ పాలక వర్గంచే అంగీకరింపజేయాలని ప్రజలంతా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడిచేసి. వారి సమ్మె జయప్రద మగుటకు తోడ్పడ మని విజ్ఞప్తి చేస్తున్నాను.

# వరికోతల ద్వారా కమ్యూనిస్టుపార్టీ నిధి సేకరణ

తణుకు తాలూకాలో

తణుకు, డిసెంబరు 9

పశ్చిమగోదావరి జిల్లా, తణుకు తాలూకా, ఓగిడి, ఏలేటిపాడు, పేకేరు. జి. ఇండ్రికనాలుగు గ్రామాల వ్యవసాయ కార్మికులు డిసెంబరు 2 వ తేదీన తాలూకా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ సత్తి మల్లారెడ్డి నాయకత్వాన ఎర్రజెండాలతో. దప్పుళవాయిద్యాలతో. మైకులో ఊరేగింపుగా బయలుదేరి వరిచేనులో కోతకోసి (11 ఎకరములు) రూ 253-00 లు కమ్యూనిస్టు పార్టీ నిధికి ఇచ్చినారు.

కోతలలో పాల్గొన్నవారు మొత్తం 160 మంది. వీరిలో పురుషులు60 స్త్రీలు100 మంది పాల్గొన్నారు. యీ రీతిగా ఇంతమంది పూరేగింపులో వెళ్ళి కోతకోయుట ప్రజలలో మంది పుత్సాహము కలిగించినది.

# జాతీయ లేబర్ కమిషన్ నివేదిక

మార్చివాటికి పూర్తి

న్యూఢిల్లీ డిసెంబరు 9

జాతీయ లేబర్ కమిషన్ తుది నివేదిక మార్చి నాటికి వెలువడుతుందని భావించబడుతుందని కార్మిక మంత్రి శ్రీ జె. ఎల్. హథీ లోక్‌సభలో చెప్పారు.

ఈ కమిషన్ నివేదిక సమర్పించిన అనంతరం భారతీయ కార్మిక త్రైపాక్షిక సదస్సు కార్మిక స్టాండింగ్ కమిటీ పునర్వ్యవస్థీకరణ చేసే విషయమై ప్రభుత్వం నిర్ణయంచేస్తుందని శ్రీ హథీ శ్రీ చేసీశంకర్ శర్మలో చెప్పారు.

# అధిక ఫలసాయం యిచ్చే 4 రకాల బంగాళ దుంపలు

న్యూఢిల్లీ. డిసెంబరు 9

అధిక ఫలసాయమిచ్చే 4 రకాల బంగాళదుంపలను జలంధర్‌లోని సెంట్రల్ పొటాటో రీసెర్చి యిన్‌స్టిట్యూట్ ఉపకేంద్రం విడుదల చేసింది

వాతావరణం ప్రయోగాలు చేసినమీదట. కఫ్రీ. సిందురీ. చంద్రముఖి. శక్తి' అలంకార్ అనే యీ నాలుగు రకాలను కనుగొన్నారు

ఒకే ప్లాటులో యీ బంగాళ దుంపలు 2 నుండి 3 పంటల వరకు పండుతాయి.

# కరువునిధుల వినియోగంలో ప్రభుత్వ పిసినారితనం

## శాసనమండలి చర్చలో పాల్గొంటూ శ్రీ విజయరామరాజు విమర్శ

హైదరాబాదు. డిసెంబరు 7

రాష్ట్రంలో కరువు పరిస్థితులు, తుపానుపై నిన్న రాష్ట్ర శాసనమండలిలో మాట్లాడుతూ ప్రభుత్వం రు. 21 కోట్లు సహాయకార్యక్రమాలకు కేటాయిస్తామని, 12 కోట్లుముందుగా విడుదలచేసిందనీ, దానిలో 8 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, మిగిలిన దానిని వెన్వెంటనే తుపాను బాధితులకు, అనావృష్టి బాధితుల సహాయ కార్యక్రమాలకు ఖర్చు చేయాలని శ్రీ విజయరామరాజు కోరారు.

రాష్ట్రంలో ఒకవైపున తీవ్రమైన క్లిష్ట పరిస్థితులు వుంటే ఖర్చుచేయనున్న దానిని ఖర్చుచేయక మిగులు ఎందుకు వచ్చిందని సూటిగా ప్రశ్నించారు. మిగులు ఎందుకు వుందారో ఎందువల్ల ఖర్చు చేయలేక పోయారో బాధ్యులైన అధికారుల నుంచి వివరణ తెప్పించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

రాష్ట్రంలో ధాన్య సేకరణను త్వరితంగా చేయాలని అన్నారు పశుగ్రాసాన్ని కూడ ప్రభుత్వం సరఫరా చేయాలని కోరారు.

చౌకడిపోల వారికి వచ్చిన ధాన్యాన్ని దొంగచాటుగ అమ్ముకుంటున్నారని అలాంటి వర్తమానాలు తమకు అందుతున్నాయని శ్రీ రాజు విమర్శిస్తూ తాము పాఠశాలలో పిల్లలకు పాఠాలు కంఠస్థం చేయరాదు అని చెప్పేవారమని. కానినేడు ప్రభుత్వాన్ని తాము ప్రతివిషయానికి కంఠోపాఠంగా రాష్ట్ర పరిస్థితులను గురించి చెబుతున్నామని. వాటిని ప్రభుత్వం వినిపించుకోవటంలేదని చమత్కరించారు.

అంతకుముందు శ్రీయుతులు యస్. టి పి వి. కూర్మాచార్యులు. కె. రామచంద్రారెడ్డి (కాంగ్రెసు). పైడా వెంకటనారాయణ (స్వతంత్ర). దంగల్‌రెడ్డి (కాంగ్రెసు) అయ్యంగారామరాజు (జనసంఘ). జి. దామోదర్యయ్య (మార్క్సిస్టు) నాగభూషణం. కె. యజ్ఞనారాయణ (జనసంఘ). యస్. అప్పలనాయుడు. శ్రీ రామకృష్ణలుకూడా చర్చలో పాల్గొన్నారు.

రాజస్థాన్‌కోసం బికనీర్ జిల్లాలో ప్రభుత్వ నిర్వహించిన సహాయక బిరాల్లో చెడిపోయిన జొన్న ఎదార్థాలు తిన్న ఫలితంగా గాని. తిండి లేకగాని 50 మంది మృతి చెందినట్లు పి.ఎస్ పి. కేంద్ర కార్యాలయం ఒక ప్రకటన చేసింది.

# యు. పి.లో చెరకు ధర పెంపుకుయోచన

## ఎన్నికల సభలో ప్రధాని ప్రకటన

లక్నో. డిసెంబరు 8

ఉత్తరప్రదేశ్‌లో చెరకుధరను పెంచే విషయాన్ని గురించి కేంద్రం పరిశీలిస్తున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడుఅన్నారు. బేరేలిం పూర్‌లో ఒక ఎన్నికల సభలో ఆమె ప్రసంగిస్తూ చెప్పారు.

సంయుక్త విధాయకదళ్ ప్రభుత్వ యత్నాల కారణంగానే చెరకు ధరను ప్రభుత్వం పెంచిందనే ప్రతిపక్షం వాదనను ఆమె నిరాకరించారు.

చెరకు ధరను పునర్నిర్ణయం చేయడం కేంద్రానిదేగాని రాష్ట్రాలదిగాదని తెలిపారు.

# పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థుల సమావేశం

చండీఘర్. డిసెంబరు 8

అమెరికా ఎద్దటుల్లోమొత్తం భారతవిద్యను యాపొందించినందువల్ల ఉత్పన్నమౌతున్న సమస్యలపై చర్చించేందుకు పంజాబు పంజాబీ కురుక్షేత్ర. ఢిల్లీ. లూథియానా. వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థి నాయకుల సమావేశం వచ్చేనెలలో చండీఘర్‌లో జరపాలని పంజాబ్ విద్యార్థి సంఘం నిర్ణయించింది.

అమెరికా ఎద్దటులను ప్రవేశపెట్టడం వల్ల భారతవిద్యా సంఘం, సంస్కృతి నాశనమై పోతున్నాయని యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీదర్శన్ సింగ్ అన్నారు.

భారత విద్యావిధానాన్ని. సంస్కృతిని అమెరికాను అమ్మివేయడానికి నిరసనగా. దేశవ్యాపిత విద్యార్థి ఉద్యమం ప్రారంభించేందు తొలివర్యగా పైబడు విశ్వవిద్యాలయాల విద్యార్థుల ఉద్యమం జనవరి సమాప్తానంతరం ప్రారంభించిందని చెప్పారు.

# భౌగోళిక మహాసభ ముగింపు

న్యూఢిల్లీ. డిసెంబరు 8

ఇక్కడ జరుగుతున్న అంతర్జాతీయ భౌగోళిక మహాసభ నేటితో ముగిసింది

22వ మహాసభను 1972 లో కెనడాలో జరపాలని రహస్య ఓటింగు ద్వారా నిర్ణయించారు.

కెనడా. సోవియట్ యూనియన్ హంగరీలు ఆ మహాసభను జరపడానికి ముందుకు రాగా ఎన్నికలో కెనడా నెగ్గింది.

# పునాస శిస్తులు రద్దు చేయాలనిడిమాండ్

## దేవరకొండ తాలూకా కమ్యూనిస్టు సమితి తీర్మానం

దేవరకొండ. డిసెంబరు 8

నల్గొండ జిల్లా దేవరకొండ తాలూకాలో వేసినపైర్లు వర్షాభావం వల్ల ఎండిపోయిన దృష్ట్యా వెంటనే పునాస శిస్తులు రద్దు చేయాలనీ, అన్నిరకాల ప్రభుత్వ తక్కావీ బకాయిల వసూళ్లు వాయిదావేయాలనీ, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం తీర్మానించింది.

తెల్దేవరపల్లి గ్రామంలో గత నెల 25 వ తేదీన జరిగిన యీ సమావేశం యీ క్రింద విషయాలు వివరిస్తూ తీర్మానాలు చేసింది.

తాలూకాలో యీ సంవత్సరం తొలకరి వర్షాలు అనంతరం జూలై ఆగస్టు మాసాల్లో వర్షాలు లేనందున వేసిన పునాస పైర్లు పూర్తిగా ఎండిపోయాయి. ఎండిపోయిన చెరువులను కూడా తమ పర్యటన సందర్భంగా గవర్నరుకు చూపడం జరిగింది. సెప్టెంబరు 2 వారంలో పడిన వర్షాలవల్ల ఎండిపోయిన సజ్జ జొన్న కొంతభాగం పచ్చబడి మూడెణాలు వంతు పంట మాత్రం వచ్చింది

రెమిషన్ పట్టాపకారం 4 అణాల పంట పుంటే మొత్తం శిస్తురెమిషన్ యివ్వాల్సి వుంటుంది అయినా ఇంతవరకు శిస్తు రెమిషన్ విషయంలో ప్రభుత్వం ప్రకటించలేదు వేసిన ఆముదపుచేలు పచ్చగావున్నా తర్వాత వర్షాలు పరిపోయినంత లేనందున దిండుపంట పండే అవకాశంలేదు 50 శాతం మాత్రం పండవచ్చు.

కనుక ప్రభుత్వం వెంటనే పునాస శిస్తులు రద్దుచేయాలనీ అన్నిరకాల ఎత్తు తక్కావీ బకాయిలు వసూళ్లు వాయిదా వేయాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడమైనది.

### సమితి అధ్యక్షుని పక్షపాత బుద్ధి

మంచినీటి సౌకర్యంలేని గ్రామాల్లో రిగ్గుద్వారాసౌకర్యాలుకల్పిస్తామనిచెప్పారు. కానీ చింతపల్లి పంచాయతీ సమితి అధ్యక్షుడు ఎక్కడెక్కడ తమకు యిష్టమైన గ్రామాల్లో మాత్రమే రిగ్గుల ద్వారా నీటిసౌకర్యం కల్పించ ప్రయత్నించడం అక్రమం కనుక అన్ని గ్రామాల్లో రిగ్గులద్వారా మంచినీటి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి ఈ సమావేశం విజ్ఞప్తి చేయడమైనది.

### రైతులకు పునరావాస సౌకర్యం

నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద నష్టపోయిన రైతులకు పునరావాస సౌకర్యం కల్పించబడలేదు. ఏలేశ్వరం. కన్నాపురం. పేదమునగల్లు చినమునగల్లు గ్రామాల రైతులకు నేటివరకు భూపట్టా కల్పించబడలేదు. ఇండ్లకొరకు యిచ్చినడబ్బు. ప్లాటుయిచ్చుకోవటం తీరగుడుకు సరిపోయింది.

స్థానిక కాంగ్రెస్ శాసనసభ్యుడు. విజయపురి కలెక్టరు కాలనీ పునరావాస సౌకర్యాలపేరులో వేల రూపాయలు లంచాలు కాజేశారు. అయినా వారి సమస్య పరిష్కారం కాలేదు. తెల్దేవరపల్లి నెందులోకూడా 20 మంది రైతులకు స్థలాలు చూపించబడలేదు. కనుక ప్రభుత్వం వెంటనే జోక్యం చేసికొని కలెక్టరు అవినీతి వర్యలపై విచారణ జరిపి, నీటి మునకకు రైతులకు పునరావాస సౌకర్యాలుగా చేయవలసిందిగా కోరుతూ తీర్మానం చేశారు.

దేవరకొండ తాలూకాలోని 28 గ్రామాలు నీటిమునిగాయి వాటిలోఅనేక గ్రామాల రైతులకు పునరావాస సౌకర్యం కల్పించబడలేదు. ఏలేశ్వరం. కన్నాపురం. పేదమునగల్లు చినమునగల్లు గ్రామముల రైతులకు నేటివరకు భూపట్టా కల్పించబడలేదు. ఇండ్లకొరకు యిచ్చినడబ్బు. ప్లాటుయిచ్చుకోవటం తీరగుడుకు సరిపోయింది.

స్థానిక కాంగ్రెస్ శాసనసభ్యుడు. విజయపురి కలెక్టరు కాలనీ పునరావాస సౌకర్యాలపేరులో వేల రూపాయలు లంచాలు కాజేశారు. అయినా వారి సమస్య పరిష్కారం కాలేదు. తెల్దేవరపల్లి నెందులోకూడా 20 మంది రైతులకు స్థలాలు చూపించబడలేదు. కనుక ప్రభుత్వం వెంటనే జోక్యం చేసికొని కలెక్టరు అవినీతి వర్యలపై విచారణ జరిపి, నీటి మునకకు రైతులకు పునరావాస సౌకర్యాలుగా చేయవలసిందిగా కోరుతూ తీర్మానం చేశారు.

# ఎరువుల అమ్మకం సంస్థ అవశ్యకత

న్యూఢిల్లీ. డిసెంబరు 8

దేశంలో ఎరువుల అమ్మకాలను అభివృద్ధి పరిచేందుకు శక్తివంతమైన మార్కెటింగ్ సంస్థను నెలకొల్పాల్సిన అవసరంకలదని భారత ఎరువుల ఆసోసియేషన్ ఏర్పాటు చేసిన గోష్ఠిలో ప్రత్యేకంగా చెప్పబడింది.

దేశంలో ఉత్పత్తి పెరిగిన దృష్ట్యాను, విదేశాలనుండి తగినంతగా దిగుమతులు చేసుకుంటున్న దృష్ట్యాను ఎరువుల కొనుగోలుదార్ల సంస్థ ఏర్పడిన అంశాన్ని ఆ గోష్ఠి గుర్తించబడింది మూడు రోజులుగా జరుగుతున్న పై గోష్ఠి నేటితో ముగిసింది.

# విజయవాడ-అనంతపురంకు ఆర్.టి.సి. బస్సు అవశ్యకత

అయ్యా!

విజయవాడనుండి, గుంటూర

# ఈజిప్టులో ఇజ్రాయిల్ గూఢచార్లు అరెస్టు

కైరో డిసెంబరు 8

బ్యాక్‌అరబ్ రిపబ్లిక్‌లో గూఢచారికార్యకలాపాలు కొనసాగిస్తూన్న నాలుగు ఇజ్రాయిల్ గూఢచారి బృందాలను పట్టివేయడం జరిగిందని మధ్యప్రాచ్య వార్తా సంస్థ నిన్న రాత్రి ప్రకటించింది.

ఈ ఇజ్రాయిల్ గూఢచారి బృందాలతో సంబంధాలుగల అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్ బైరోలాకి డిప్యూటి బ్యూరో చీఫ్‌ను ఈజిప్టు పోలీసులు నిన్న అరెస్టు చేశారు.

లండన్ డైలీ ఎక్స్‌ప్రెస్ విలేకరి ఆలీ మహమ్మద్‌ను సైతం వచ్చే బుధ 23 వ తేదీన అరెస్టు చేశారు.

10 రోజుల క్రితం ఇజ్రాయిల్ గూఢచారి బృందాలలోని మొదటి దళం పట్టుబడింది. వీరిలో ముఖ్యుడు ఫొటో గ్రాఫర్ మహమ్మద్ అబ్దుల్‌గాని ఇస్తాం. సూయజ్ కాల్వపై అరబ్ రిపబ్లిక్ రక్షణ స్థావరాలను ఫొటో తీసి, దేశ కోవి ఆర్థిక, సైనిక సమాచారాన్ని అందించేందుకుగాను ఇజ్రాయిల్ గూఢచారి శాఖ యిరజ్జీ నియమించింది ఇతగాడు తన ఏజెంట్లతో యూరప్ వెళుతుండగా విమానాశ్రయంలో పట్టుబడ్డాడు. ఇతని కృషిలో తోడ్పడిన చూసా నైరం అరెస్టయియినాడు.

ఈ గూఢచారి వర్గంలకుగాను పట్టుబడిన వారిలో ఇద్దరు ఈజిప్టు పౌరులే. ఒక స్పానిష్‌వ్యక్తి ఒకరిద్దరు వైనికారికారి అరబ్ రిపబ్లిక్ విదేశాంగ మంత్రిత్వశాఖకు చెందిన ఒక మాజీ సీనియర్ ఉద్యోగి వున్నారు.

# బెనారస్ యూనివర్శిటీలో ఉద్రిక్తత

## హాస్టళ్ళపై పోలీసు దాడి

వారణాసి, డిసెంబరు 8

బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం ఆవరణలో నేటికి మూడు రోజులుగా ఉన్న ఉద్రిక్తత తగ్గకపోగా పెరిగింది.

విద్యార్థుల హాస్టళ్ళలో పోలీసులు జొరబడి విపరీతంగా బాదారు

హాస్టల్‌లోపల విద్యార్థులకు విజ్ఞప్తి చేస్తున్న రాజపుటానా హాస్టల్ అధ్యక్షులు శ్రీ అజిత్‌సింగ్‌ను 3 సార్లు కత్తితో పొడిచారు. లాల్‌తాసింగ్ అనే విద్యార్థిని రెండంతస్తుల భవనంపైనుంచి త్రోయగా అతని కాలికి పెద్ద గాయం తగిలింది. అయితే వీరిద్దరి పరిస్థితి ప్రమాదంగా లేదు

అస్పత్రిలోవున్న ఇద్దరు విద్యార్థులను విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా. ఎ. సి. జోషీ పరామర్శించారు.

## 150 మంది అరెస్టు

పోలీసులపై రాళ్ళు విసిరారనే నేరంపై 150 మంది విద్యార్థులను అరెస్టు చేశారు. అందులో 181 మందిని విడుదల చేశారు. మిగతా వారిని జైలుకు పంపించారు.

రామకృష్ణా హాస్టల్ సమీపంలో కలవ సామాగ్రికి విద్యార్థులు నిప్పంటించారనీ, పోలీసులు అక్కడికి వెళ్ళగా హాస్టళ్ళలో నుంచి విద్యార్థులు రాళ్ళు విసిరారని పోలీసుల కథనం.

హాస్టళ్ళలోనున్న విద్యార్థులను పోలీసులు నిర్దాక్షిణ్యంగా కొట్టారని విద్యార్థి కార్యాచరణ కమిటీ ప్రతినిధి ఒకరు తెలిపాడు.

# లక్షలకు లక్షలు మింగిన ఉద్యోగులపై కేసులు

## నేరపరిశోధక శాఖచే

న్యూఢిల్లీ, డిసెంబరు 8

లంచం, దుర్వినియోగానేరం, నమ్మక ద్రోహం నేరాలలో చిక్కుకున్న ప్రభుత్వ ఉద్యోగులపై గత అక్టోబరు మాసంలో కేంద్ర నేరపరిశోధక శాఖ అనేక కేసులు పెట్టింది.

నౌకా బహుమతి నిధి నుంచి ఆ నిధి నిర్వాహకుడుగా మాజీ న్యాయమూర్తి అప్పిచేటు జనరల్, రు. 8 లక్షలు కాజేసిన సందర్భంగా అతనిపై నమ్మక ద్రోహం నేరం క్రింద కేసు పెట్టారు.

ఒక వ్యాపారస్తునివద్దనుంచి రు. 34,500 తీసుకొనడానికి సమ్మతించి. ఆ వ్యాపారస్తుని పట్ల అకారణమైన అనుకూలతను చూపించినందుకు ఎస్టేటు సుంకం అసిస్టెంటు కంట్రోలరుపై కేసు పెట్టారు.

ఆఫీసు గుమాస్తా తన చేతికిచ్చిన రు. 2 వేలను దుర్వినియోగపరిచిన, మరొక వ్యక్తిని మోసంచేసి వేయి రూపాయల మొత్తాన్ని కాజేసిన భారత్ - నార్వే ప్రాజెక్టులలోని ఒక ఇంజనీర్‌నుకూడ ప్రాసిక్యూట్ చేశారు.

56 మంది రంతి - రపాలా ఉద్యోగుల తప్పుడు మందుల బిల్లులను (కెమికల్స్ మెంటు) వైద్యాధికారులు జారీ చేసిన తప్పుడు సర్టిఫికెట్ల ప్రాతిపదికపై అయాచేసినందుకు 4గురు వైద్యాధికారులపై 4గురు కెమిస్టులపై కేసులుపెట్టారు. 58 మంది ఉద్యోగులపై కూడా ప్రాసిక్యూషన్ కేసులు పెట్టారు. తప్పుడు బిల్లులద్వారా రు. 80 వేల నుంచి రు. 85 వేల మేరకు ప్రభుత్వాన్ని మోసం చేశారు.

మొత్తం 61 కేసులలో 8 మంది గజిటెడ్ అధికారులు, 71 మంది ఉద్యోగులు చిక్కుపడ్డారు.

మరీ ప్రమాదకరమైన ఘోరణకు దారితీసే లాంతిని తాము వాంఛించడంలేదని ఆయన అన్నారు.

# హారిమన్‌తో సైగాన్ ప్రతినిధి మంతనాలు

పారిస్, డిసెంబరు 8

వియత్నాం శాంతి సంధానంలో పాల్గొనే నిమిత్తం సైగాన్ ఉపాధ్యక్షుడు ఎన్‌గుయెన్ కావోకీ నేడు తన ప్రతినిధి వర్గంతో యిక్కడికి వచ్చిన వెంటనే అమెరికా ప్రతినిధి వర్గ సారథుడు హారిమన్‌తో 50 నిమిషాలపాటు మంతనాలు జరిపాడు.

అమెరికా, ఉత్తరవియత్నాం, సైగాన్, వియత్నాం జాతీయ విముక్తి సంఘటన కలసి సమావేశం జరపడానికి యింకా తేదీ నిర్ణయించబడలేదని హారిమన్, కీ, ప్రభృతులు నేటి రాత్రి ప్రకటించారు.

భవిష్యత్‌లో జరిగే ఈ సమావేశానికి దర్పనీయాంశాలను సైతం నిర్దేశించలేదని కీ అన్నారు. అయితే "మా శత్రువులు లొంగిపోవాలని మేము కోరడంలేదు అలా లొంగిపోతారని కూడా మేము అనుకొనడం లేదు" అని కీ అన్నారు.

# ద. వియత్నాం ప్రతినిధివర్గం పారిస్‌కు ఆగమనం

## ప్రతినిధివర్గ నాయకుని పాత పాట

పారిస్, డిసెంబరు 8

వియత్నాం సమస్యపై పారిస్ వర్సలో పాల్గొనడానికి దక్షిణ వియత్నాం శీఘ్రబొమ్మ ప్రతినిధివర్గం నేడిక్కడకు విచ్చేసింది.

ఈ ప్రతినిధివర్గం రాక సందర్భంగా వామపక్షాల నిరసన ప్రదర్శనలు యేమైనా జరుగుతాయేమోనని భీతిచెంది ప్రెంచి అధికారులు విమానాశ్రయం చుట్టూ ప్రత్యేక పోలీసు దళాలనుంచారు.

ఈ ప్రతినిధివర్గానికి స్వాగతం చెప్పేందుకు దక్షిణ వియత్నాం అధికారులు పేనుచున్న వక్రకం ప్రెంచి ప్రభుత్వ అభ్యర్థనపై ఉన్న సంహరించబడింది.

## ప్రతినిధివర్గం ప్రధాన సలహాదారు ప్రకటన

ఈ ప్రతినిధివర్గానికి ప్రధాన సలహాదారుగా వ్యవహరించనున్న దక్షిణవియత్నాం ప్రభుత్వ ఉపాధ్యక్షులు ఎన్‌గుయెన్ కావోకీ ఒక ప్రకటనచేస్తూతమ్రతికక్షులను లొంగిపోవలసిందిగా తాము పట్టుబట్టడంలేదని, తాము న్యాయాన్ని మాత్రమే కోరుతున్నామని చిలక పలుకులు వల్లించారు.

సోవియట్, చైనా లేక అమెరికా దుర్దిన సమావేశంగా శాంతి చర్చలను తాము చూడలేదని, ఉత్తర; దక్షిణ వియత్నామీయులు యుద్ధానికి స్వస్తిచెప్పాలనే దృఢనిశ్చయం ఫలితంగా ఏర్పాటైన సమావేశంగా భావిస్తున్నామని ఆయన చెప్పారు.

## పాత పాట

ఈ సమావేశాన్ని రెండు పక్షాల సమావేశంగానే గుర్తిస్తున్నామని, అందుకుకారణం తాము జాతీయ విమోచన సంఘటనను గుర్తించడంలేదని, అయితే ఉత్తరవియత్నాం జాతీయ విమోచన సంఘటన ఈ సమావేశాన్ని నాలుగు పక్షాలమధ్య సమావేశంగా పరిగణిస్తున్నాయని దక్షిణ వియత్నాం ప్రతినిధివర్గ నాయకులు పొందాంగ్‌లాం తమ పాతపాటను వల్లించారు.

# నిర్ణీత ప్రాంతంలో వ్యవసాయ రుణాలు

## వాణిజ్య బ్యాంకులకు రిజర్వు బ్యాంకు సెమినార్ సూచన

బొంబాయి, డిసెంబరు 8

వాణిజ్య బ్యాంకులు వ్యవసాయానికి పెట్టుబడి పెట్టే సందర్భంగా నిర్ణీతప్రాంతాలలో లేదా ప్రాజెక్టు ప్రాంతాలలోని భూములకు రుణాలు ఇచ్చే పద్ధతిని అనుసరించాలని, రిజర్వు బ్యాంకు సెమినార్ నేడిక్కడ సూచించింది.

"వాణిజ్య బ్యాంకులు - వ్యవసాయం పెట్టుబడి" అనే అంశంపై రిజర్వుబ్యాంకు ఎస్వీహించిన గొష్ఠి నేటితో ముగిసింది. 3 రోజులపాటు ఈ విషయంపై చర్చించారు.

జాతీయ రుణ సమితిని రూపొందించిన తరువాత వ్యవసాయానికి బ్యాంకులు రుణాలు యివ్వడాన్ని గొప్పవర్యగా అగోష్ఠి వర్ణించింది.

రానున్న సంవత్సరాలలో వ్యవసాయ రంగంలో పెద్దయెత్తున పెట్టుబడి జరుగబోతున్నదృష్ట్యా అరంగంలో రుణాలుఎక్కువగాయివ్వవలసి వస్తుందని భావించారు.

సహకార ప్రాతిపదికపై వాణిజ్య బ్యాంకులు, సహకార రుణసంస్థలు సమన్వయంగా వ్యవహరించాల్సిన ఆవశ్యకత ఉన్నదనీ, సహకార రంగాన్ని పటిష్టం చేసే ఎద్దలోనే వాణిజ్య బ్యాంకులు పని చేయాలని ఈ గోష్ఠిలో పాల్గొన్నవారు భావించారు.

ఈ గోష్ఠిలో పరిపాలకులు, రుణాలు యిచ్చే బ్యాంకర్లు ప్రణాళికా సంఘం, రిజర్వు బ్యాంకు అధికారులతో సహా 200 మంది పాల్గొన్నారు. వీరు 3 గ్రూపులుగా విడిపోయి వివిధ సమస్యలపై చర్చించారు

వ్యవసాయ రుణాలకొరకు మాత్రమే భారతీయ బ్యాంకింగు విధానాన్ని తీవ్రంగా మార్చాల్సిన పనిలేదని భావించారు.

వివిధ రంగాలలో సమన్వయం అవసరం. వాణిజ్య బ్యాంకులు, సహకార రంగం మధ్య సమాలోచనల నిమిత్తం జాతీయ స్థాయిలో ఏర్పాటైన యంత్రాంగాన్ని జిల్లా స్థాయికి కూడ విస్తరింపచేయాలని భావించారు

రుణాలు యిచ్చేముందు చిన్న రైతుల శక్తినికూడా ఎరిగణనలోకి తీసుకోవాలని, నిర్ణయాధికారాన్ని గ్రామీణ శాఖలకు వదలాలని తెలిపారు.

# ఎయిర్ హోస్టెస్‌ల వివాహాలపై నిషేధం రద్దు

న్యూయార్కు, డిసెంబర్ 8

అమెరికా విమాన సర్వీసులలో పనిచేసే ఎయిర్ హోస్టెస్‌ల వివాహాలపై వున్న నిషేధాన్ని రద్దుచేశారు. ఇందుకు సంబంధించిన ఒప్పందం నవంబరు మాసంలో జరిగింది వివాహాలపై నిషేధం రద్దు అయ్యేందుకు ఎయిర్ హోస్టెస్‌ల యూనియన్ ప్రచండోద్యమం జరిపింది

అమెరికాలో పెద్దదైన యునైటెడ్ ఎయిర్‌లైన్సులో ఎయిర్ హోస్టెస్‌గా పని చేస్తున్న కుమారి సండి అండర్సన్ తన వివాహానికి అనుమతి ఇవ్వవలసిందిగా విమానాధికారులను కోరగా అందుకు వారు నిరాకరించారు. అమెరికా అంతటా ఎయిర్ హోస్టెస్‌లు, సమ్మె చేసిన తరువాత విమాన అధికారులు ఎయిర్ హోస్టెస్‌లు వివాహం చేసుకునేందుకు అంగీకరించారు. ఇందుకు సంబంధించిన ఒప్పందం ప్రకారం అమెరికా ఎయిర్‌లైన్సులో ఎనిచేస్తున్న 6 000 మంది ఎయిర్ హోస్టెస్‌లు కూడా వివాహం చేసుకొనవచ్చు

వివాహాలపై నిషేధంవున్నప్పటికీ దాదాపు 90 శాతం ఎయిర్ హోస్టెస్‌లు రహస్యంగా వివాహం చేసుకొన్నారని అండర్సన్ తెలియచేసింది.

వివాహాలపై నిషేధం రద్దు చేయక పూర్వం ఎవరయినా రహస్యంగా వివాహం చేసుకున్నట్లయితే కంపెనీ వివాహాలకు వ్యతిరేకంగా వివాహం చేసుకున్నదనే ఆరోపణలో వారిని పనినుండి తొలగించివేసేవారు. అయితే ఎవరైనా వివాహం చేసుకోకుండానే గర్భిణీ అయినట్లయితే కంపెనీ ప్రసూతి శెలవును మంజూరు చేసేది. ప్రస్తుత ఒప్పందం ప్రకారం ఎయిర్ హోస్టెస్‌లు వివాహం చేసుకొనవచ్చును

# స్వేచ్ఛాయుత ఆర్థిక వ్యవస్థకై చతుర్థ ప్రణాళికలో యత్నం

## ప్రణాళికా సంఘం సభ్యులు శ్రీ వెంకట్రామన్ వివరణ

బెంగుళూరు, డిసెంబరు 8

పోటీకి అవకాశం వుండే, స్వేచ్ఛాయుత ఆర్థిక వ్యవస్థ ఏర్పాటు దిశగా వయనించటానికి 4 వ పంచవర్ష ప్రణాళిక యత్నిస్తుందని ప్రణాళికా సంఘ సభ్యులు శ్రీ ఆర్. వెంకట్రామన్ నేడిక్కడ అన్నారు.

అయితే, ఈ గమనంలో సమస్యలు, డిమాండ్‌లను జాగ్రత్తగా పరిశీలించటం జరుగుతుందని అన్నారు

మైసూరు వాణిజ్యమండలి తన గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో శ్రీ వెంకట్రామన్ మాట్లాడుతూ "స్వేచ్ఛాయుత ఆర్థిక వ్యవస్థ" బలం పుంజుకున్నకొద్దీ "ఇబ్బందులకు కారణమయిన కంట్రోళ్ళు" దూరమవుతాయని అన్నారు

"పారిశ్రామికాభివృద్ధిని సాధించటానికి వున్న ఏకైక మార్గం ఉత్పత్తిని అభివృద్ధి చేయటమేనని ఉత్పత్తిపై ఆంక్షలు పెట్టడం కాదని అన్నారు. ప్రైవేటు రంగానికి ఉత్పత్తివిషయంలో పూర్తిస్వేచ్ఛ, పోటీ వుండాలని, అలా వుంటే ధరలు తగ్గుతాయని అన్నారు.

ఆర్థిక మాధ్యం కంటే మానసిక మాధ్యం ప్రమాదకరమైనదనీ ఆయన హెచ్చరించారు

ఆర్థికాభివృద్ధిరేటు విషయంలో ఈ సంవత్సరం అనుకూలంగా వుందని అన్నారు. గత 8 నెలలుగా ఉన్నంతగా ధరలు స్వాతంత్ర్యానంతరం ఏనాడూ స్థిరంగా లేవని చెప్పారు. ఎగుమతులు పెరుగుతున్నాయని. విదేశీ ద్రవ్యమారకం పరిస్థితి మెరుగవుతున్నదని అన్నారు.

స్వాయంబలనకు వర్తమాన పరిస్థితి అనువుగా వుందని స్పష్టంచేశారు.

జాతీయ వనరులను కొన్ని ముఖ్యమైన రంగాల అభివృద్ధికోసం వినియోగించానీ, అనేక రంగాలకు వనరులను ఎంపటంవల్ల ప్రయోజనం వుండదని అన్నాడు. అన్ని రంగాలకు, విస్తరించే ప్రణాళికా విధానం సోవియట్ యూనియన్‌లాంటి దేశానికి చెల్లుతుందని మానవ శక్తిమీద, వినియోగంమీద పూర్తి కంట్రోలు అదేశాలలో వుందని అన్నారు.

విదేశీ ద్రవ్యమారకం అక్కరలేని పరిశ్రమల స్థాపనకు లైసెన్సింగ్ పద్ధతిని రద్దుచేసే మానవ విధానాన్ని రూపొందించటానికి ప్రణాళికా సంఘం ప్రయత్నిస్తున్నదని చెప్పారు.

# భారతదేశంలో సైనిక తిరుగుబాటు అసాధ్యం

## రక్షణశాఖ కార్యదర్శి శ్రీ ఖేరా అభిప్రాయం

న్యూఢిల్లీ, డిసెంబరు 8

"భారతదేశంలో సైనిక తిరుగుబాటు జరపడం అసాధ్యమైన విషయమని రక్షణ శాఖ కార్యదర్శి శ్రీ యస్. యస్. ఖేరా పేర్కొన్నారు.

సైనిక తిరుగుబాటు జరిపేందుకు అవసరమైన రహస్య సన్నాహాలు భారతదేశంలో జరపటం సాధ్యం కాదని ఆయన రాసిన "భారతదేశ రక్షణసమస్య" అనే పుస్తకంలో పేర్కొన్నారు.

సైనిక తిరుగుబాటు సాధ్యం కాకపోయినప్పటికీ, పరిపాలన సరిగా లేకనే సాయుధ మొత్తం అధికారాలను రాష్ట్రపతి హస్తగతం చేసుకునే అవకాశం వున్నదని ఆయన పేర్కొన్నారు.

1967 ఎన్నికల పట్ల మాజీ రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ వెలిబుచ్చిన అసంతృప్తిని పేర్కొంటూ, ప్రస్తుతపరిపాలన పై పత్రికలపై రాష్ట్రపతి అసంతృప్తి చెందినట్లయితే ప్రభుత్వాన్ని రద్దుచేసి, సర్వసైన్య అధ్యక్షుడుగా ప్రభుత్వాన్ని స్వాధీనం చేసుకోవలసిందిగా సైనిక సిబ్బంది అధికారులను కోరవచ్చును.

ఈ విషయంలో రాష్ట్రపతికి అసాహిత సంస్థలనుండి, వ్యక్తులనుండి పద్దతు లభించవచ్చును. ప్రస్తుత ప్రభుత్వ పరిపాలనలో అసంతృప్తి చెందిన రాజకీయ పార్టీలు కూడ సహాయంచేస్తాయని శ్రీ ఖేరా పేర్కొన్నారు.

ఇందుకు రాజ్యాంగంకూడా అనుమతిస్తుందని. రాజ్యాంగంలో ఎక్కడా రాష్ట్రపతి తిరుగుబాటును నిషేధిస్తూ లేదని శ్రీ ఖేరా అన్నారు. ఒక విధంగా రాష్ట్రపతి తిరుగుబాటును "రాజ్యాంగ బద్ధమైన తిరుగుబాటు"గా కూడ పేర్కొనవచ్చునని ఆయన అన్నారు

పాకిస్తాన్‌లో జరిగినతిరుగుబాటును ప్రస్తావిస్తూ, అటువంటి తిరుగుబాటు భారతదేశంలో జరగటం నష్టంఅని ఆయన అన్నారు. పాకిస్తాన్ సైనికశక్తి మాదిరిగా కాకుండా, భారతదేశ సైనికులను, భారతదేశంలోని వివిధ ప్రాంతాలనుండి తీసుకోవటం జరిగింది. దక్షిణ భారతం నుండి 40 శాతం. ఉత్తర భారతంనుండి 40శాతం మిగిలిన 20శాతాన్ని ఇతర ప్రాంతాల నుండి తీసుకోవడమే ఇందుకు కారణమని అన్నారు.

భారతదేశ ఫెడరల్ రాజ్యాంగ వ్యవస్థను గురించి నొక్కి చెబుతూ జిల్లాలో అన్ని అధికారాలు తీసుకోవటంవలన తిరుగుబాటు పూర్తికాదని అన్నారు.

తిరుగుబాటు జరపాలని ఎవరైనా కోరినట్లయితే, అందుకు అనుగుణ వివిధరాష్ట్రాలనుండి, ప్రాంతాలనుండి ప్రజలను సేకరించవలసి వుంటుందని. అప్పుడే తిరుగుబాటు విజయవంతంఅయ్యే అవకాశంవుంటుందని అన్నారు.

భారత సైనిక సిబ్బంది ఆఫీసర్ల విషయం ప్రస్తావిస్తూ, వీరు వివిధ ప్రాంతాలకు, వివిధ తెగలకు చెందినవారని శ్రీ ఖేరా పేర్కొన్నారు. వారికి వృత్తి సంబంధమైన కోర్కెలు తప్ప వేరే భావాలు, కోర్కెలు లేవని శ్రీ ఖేరా పేర్కొన్నారు.

ఒక వేళ తిరుగుబాటు జరిపినప్పటికి ఆఫీసర్లందరూ అందులో పాల్గొనరని అందుకు సహకరించరని ఆయన పేర్కొన్నారు. బ్రిటిష్ కాలంనుండి ఈ ఆఫీసర్లను పరిపాలన, రాజకీయ, ప్రభుత్వ కార్యకలాపాల నుండి బయట వుంచటం మరొక కారణం.

ప్రభుత్వ వ్యవహారాలతో నిరుత్సాహం పొందినవారుసైనికసిబ్బందిలోనైనావుంటారు అయితే ఇందులో కొంతభాగం, క్రమశిక్షణ, బలమైన సైనికశక్తి వుండాలని భావిస్తారు. ప్రభుత్వం వున్న గందరగోళ పరిస్థితులలో క్రమశిక్షణా యుతమైన పరిపాలనా యంత్రాంగం వుండాలని భావిస్తారు.

# ఢాకాలో ఉద్రిక్తత

## ప్రదర్శకులపై పోలీసు అత్యాచారాలు

ఢాకా, డిసెంబరు 9

ప్రభుత్వ నిషేధాజ్ఞలను ధిక్కరించి ప్రదర్శనలను జరుపుతున్న అవామీ పార్టీ అనుకూలురపై నిన్న సాయంత్రం ఢాకాలో పోలీసులు నీటిగొట్టాలను చిమ్మి చెదరగొట్టారు.

మొన్న జరిగిన ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలపై పోలీసులు కాల్పులు జరిపి రెండు నిండుప్రాణాలను తీసినందుకు నిరసనగా సార్వత్రిక సమ్మె జరిపాలన్న పిలుపును బలపరుస్తూ ఈ ప్రదర్శన జరిగింది.

దీనికి ముందు పోలీసులు ఈ సమ్మెను బలపరిచే వారిపై లాఠీప్రయోగం జరిపి, కొంతమందిని అరెస్టుచేశారు.

ఢాకా వీధులన్నింటిని సైనికులు తుపాకీ బాయినెట్లు ఎక్కుపెట్టి కాపలాకాస్తున్నారు.

మంగళవారం "నిరసన దినం" జరపాలని నేషనల్ అవామీ పార్టీ నిన్న పిలుపిచ్చింది శుక్రవారంనాడు 'దమనకాండ వ్యతిరేకదినం' జరపాలని నేడు ప్రతిపక్షపార్టీలుపిలుపిచ్చాయి

ఢాకా, నారాయణగంజ్ ప్రాంతాల్లో ప్రదర్శనలపైనా, ముగ్గురు అంతకుమించి ప్రజలు గుమిగూడడంపైనా ప్రభుత్వం నిషేధం విధించింది

ఢాకాలో పోలీసు కాల్పులలో మరణించిన మృతవీరులకు శ్రద్ధాంజలి సమర్పించడానికి వామపక్షనాయకులూ, వారి అనుయాయులూ సింధుల్‌ఢాకాలో, తిన్నాఎవెన్యూలో నడవడానికి ప్రయత్నించారు ఢాకాలో తీవ్ర ఉద్రిక్తత అలముకొనివుంది.

రావల్పిండిలో పోలీసు అత్యాచారాల్లో ఒక పాత్రికేయుడు గాయపడినందుకు నిరసనగా పాత్రికేయులు అనేక సభలు జరిపారు

# నిర్బంధ మధ్యవర్తిత్వానికి వీలుగా సమగ్ర శాసనం

## ఐ. యన్. టి. యు. సి. కార్యవర్గం అభ్యర్థన

న్యూఢిల్లీ డిసెంబరు 9

ప్రభుత్వము, దాని ఉద్యోగులకు మధ్య ఉత్పన్నమయ్యే వివాదాల పరిష్కారానికి, వాటిని నిర్బంధ మధ్యవర్తి తీర్పుకు పంపడానికి వీలుకలిగిస్తూ సమగ్ర శాసనాన్నితీసుకురావలసిందిగా ఐ. ఎన్. టి. యు. సి. నిన్న భారత ప్రభుత్వాన్ని కోరింది.

శ్రీ అబిద్ అలీ అధ్యక్షతన ఇక్కడ జరిగిన కార్యవర్గం పైవిధంగా విజ్ఞప్తిచేసింది.

ప్రభుత్వము- ఉద్యోగుల మధ్య అప్పుడప్పుడు ఉత్పన్నమయ్యే సమస్యల పరిష్కారానికి సమర్థవంతమైన యంత్రాంగానికి వీలు కలిగిందనందాకేంద్రప్రభుత్వ సర్వీసులలోని ఉద్యోగుల సమ్మెలను నిషేధిస్తూ పార్లమెంటులో ప్రవేశ పెట్టబడిన బిల్లు పూర్తిగా విరుద్ధమైన దర్యాగా వుందని కార్యవర్గం భావించింది

పెరగలో శాంతి భద్రతలు క్షీణించిపోయాయని, కేంద్రం తక్షణం దర్యా తీసుకోవాలని మరో తీర్మానం చేసింది.

గుర్తింపబడిన యూనియన్ లన్నింటి గుర్తింపును రద్దుచేసి బ్యాలెటు పద్ధతిని ప్రవేశపెట్టిన మధ్యప్రదేశ్ ప్రభుత్వ దర్యను నిరసిస్తూ మరో తీర్మానం చేసింది. పారిశ్రామిక సంబంధాల దృష్ట్యా మధ్యప్రదేశ్ ప్రభుత్వం అ దర్యను ఉపసంహరించుకోవాలని కోరింది

ఈ దర్యను ప్రతిఘటించేందుకు రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని చేపట్టవలసిందని అన్ని సంఘాలకు పిలుపునిచ్చింది.

# పశ్చిమ దేశాల బ్యాంకర్ల చర్చలు

దాస్లీ, డిసెంబరు 9

పశ్చిమ దేశాల బ్యాంకర్లు నిన్న ఇక్కడ సమావేశమై ఇరవై ఐదు దేశాలకు ఒడి దుడుకులకు లోనుగాకుండా నిలుపుగోనే నిమిత్తమై ప్రధానంగా వీరు చర్చించినట్లు భావించబడుతున్నది.

# జి. వో. మేరకు డి.ఎ. పెంచకపోతే 10 వేల కాలేజీ ఉపాధ్యాయుల ప్రత్యక్ష చర్య

## ప్రధాన కార్యదర్శి ప్రకటన

హైదరాబాదు, డిసెంబరు 9

కళాశాల ఉపాధ్యాయులకు పెరిగిన కరువుభత్యం స్కేళ్ళను అమలుపరచడంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అనుచిత, అన్యాయ, అస్వవ్యస్త పైఖరిని ఖండిస్తూ, ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ ఉపాధ్యాయ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ దిగవల్లి సూర్య ప్రకాశరావు, ప్రభుత్వ కళాశాలల ఉపాధ్యాయసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వి. జె. యస్. దలవతి యీ క్రింది ప్రకటన చేస్తున్నారు:

ప్రభుత్వం తన 31-1-67 వ తేదీ 20 వ నంబరు జీ. వో.లో రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలల ఉపాధ్యాయుల కరువు భత్యాన్ని పెంచుతూ ప్రకటించింది. అలాటిగా అకౌంటెంట్ జనరల్ కార్యాలయం దీనిని లేవదీసిన చిన్న శంకను అవకాశం చేసుకుని, దరిమిలా ప్రభుత్వం ఈ జీవోలో ప్రకటించిన సౌకర్యాన్ని ఉపాధ్యాయులకు కల్పించటం మానేసింది. ఈ సందర్భంగా ప్రభుత్వం చెప్పినది కుంటిసాకు మాత్రమే నని. కళాశాల ఉపాధ్యాయుల, ఇతర రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల జీతాల, కరువు భత్యాల స్కేళ్ళను ఎరిశీలించినట్లయితే స్పష్టపడుతుంది

20 వనంబరుజి.వో.లో పెంపబడినకరువు భత్యంతోపాటు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు దరిమిలా రెండు ఇంక్రిమెంట్లు యివ్వబడ్డాయి. సాంకేతిక సంస్థల్లోని ఉద్యోగులకు (వారిస్కేళ్ళు కళాశాల ఉపాధ్యాయుల స్కేళ్ళ కన్న అధికం) కరువుభత్యాన్ని పెంచిన ప్రభుత్వం కళాశాల ఉపాధ్యాయుల పట్ల యిలా శీతకన్ను వెయ్యటం ఏ విధంగా చూచినా న్యాయబద్ధమైన పద్ధతికాదు.

స్కేళ్ళను పెంచుతూ, యు.జి.సి. చేసిన ప్రకటనలో విద్యారంగంలో ప్రతిభావంతులను నిలుపుకోవడం అవసరమనీ, అందుకుగాను వారి సామాజిక, ఆర్థిక హోదాను పెంచటంఅవసరమని పేర్కొన్న విషయాన్ని గమనించడం అవసరం. కరువుభత్యాన్ని అప్పుడప్పుడు పెంచటంలోని ఉద్దేశం ఉద్యోగుల నిజ వేతనాల విలువను కాపాడటమే.

అందుచేత, ప్రభుత్వంవారు చూపుతున్న కారణాలు కుంటిసాకులు మాత్రమేనని గమనించకోరుతున్నాము ప్రభుత్వం తన నైతిక బాధ్యతను గుర్తించి, 1-1-67 నుండి పెంచబడిన కరువు భత్యాన్ని కళాశాల ఉపాధ్యాయులకు చెల్లించాలని మరో మారు కోరుతున్నాం.

న్యాయబద్ధమైన మా యీ విన్నపాన్ని కూడా పెడచెవిని పెట్టటానికే ప్రభుత్వం పూనుకున్నట్లయితే బదివేలమంది ప్రభుత్వ ప్రైవేటుకళాశాల ఉపాధ్యాయులం, న్యాయబద్ధమైన మా కోర్కెను సాధించుకోడానికై అవసరమైన కార్యాచరణకు పూనుకుంటామని హెచ్చరిస్తున్నాం."

# అంధ్రలో 177 మంది చైనీయులు

## శాసనమండలిలో ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 8

ఆంధ్రశాసనమండలిలో శ్రీ చైనీ రంగారెడ్డి లేవనెత్తిన ఒక ప్రశ్నకుజవాబిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న మొత్తం 177 మంది చైనా వారిలోనూ 98 మంది జంట నగరాల్లోనే వున్నారని ముఖ్యమంత్రి నేడు చెప్పారు

అనుబంధప్రశ్నలకు జవాబిస్తూ వారంతా హోటళ్ళలో, డైర్లీ నింగ్‌లలో, క్షౌరశాలలలో, పాదరక్షల తయారీలోను, వంటవారిగాను దంతవైద్యులుగానూ పని చేస్తున్నారనీ, వారంతా 1941తర్వాతనే ఆంధ్రకు వచ్చారనీ ముఖ్యమంత్రి చెప్పారు.

గుంటూరు బాపయ్య వారిలో ఫార్మోసా వారెంతమంది, చైనా వారెంతమంది? అని ప్రశ్నించగా ఈ విషయంలో ప్రభుత్వంవద్ద సమాచారం లేదనీ. అయితే, వారిలో 78 మంది ఫార్మోసావారు గాని, చైనాకుగాని చెందినవారిమాత్రం తెలుసుననీ ముఖ్యమంత్రి చెప్పారు.

# మైలవరం రాజకీయ పాఠశాల

## కుంటముక్కలలో డిసెంబరు 14 వ తేదీన ప్రారంభం

మైలవరం, డిసెంబరు 8

కృష్ణాజిల్లా, మైలవరం బ్లాక్ కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన రాజకీయ పాఠశాల కుంటముక్కల గ్రామంలో డిసెంబరు 14, 15, 16 తారీఖుల్లో జరుగుతుంది. కాన, పార్టీ సభ్యులు 14 వ తేదీ ఉదయానికే తప్పకుండా హాజరుకావలెనని శ్రీ పిల్లంకి పర్వేశ్వరరావు గోడ రాస్తున్నారు రాజకీయ పాఠశాలలో శిక్షణపొందే ప్రతి కార్యకర్త పాఠశాలకు రు 8/- చెల్లించాల్సి వుందని, సాధ్యమైనంత ఎక్కువ మంది రాజకీయ పాఠశాలకు హాజరై జయప్రదం చేయాలని ఆయన తన ప్రకటనలో కోరినారు.

# లాటరీ పథకాలకు శ్రీ అన్నాదురై సమర్థన

మద్రాసు, డిసెంబరు 9

మద్రాసు ప్రభుత్వం లాటరీని నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై నేడిక్కడ సమర్థించారు. ఈ లాటరీ పథకం రాష్ట్ర అభివృద్ధి పనులకు అవసరపు అర్థిక వనరులను సమకూర్చేందుకూ, రాష్ట్ర ప్రజలపై పన్నుల విధింపును నిరోధించేందుకూ ఒక మార్గమని ఆయన అన్నారు.


SOVIET TEXT BOOKS

SCIENCE & TECHNOLOGY

ONLY METRIC SYSTEM USED

**Popular Prices**

Most of them prescribed or Recommended by the INDO - SOVIET Text Book Board

| | | | |
|---|---|---|---|
| Theoretical Physics | Kompineyets | pp 550 | 10-00 |
| The structure of Atoms and Molecules | Kondratyev | 544 | 5-40 |
| Hand book of Elementary Physics | Koshkin | 211 | 4-25 |
|

# అచ్చంపేటలో భూస్వాముల, జనసంఘీయులఅత్యాచారాలు

## సిద్ధాపురం గ్రామ సర్పంచిచే ఐ. జి. పి. కి మెమొరాండం సమర్పణ

హైదరాబాద్, డిసెంబరు 9

మహబూబ్‌నగర్ జిల్లా, అచ్చంపేట తాలూకాలో భూస్వాములు, జనసంఘ్ నాయకులు ప్రజలను భయోత్పాతులనుగావిస్తూ, కమ్యూనిస్టుకార్యకర్తలపైనా, నాయకులపైనా దాడులు చేస్తున్నారు. కమ్యూనిస్టు నాయకులు ఎన్ని విజ్ఞప్తులు చేసినా పోలీసు అధికారులు నిమ్మఎ నీరెత్తినట్లు మిన్నకున్నారు. అంతేగాక భూస్వాముల, జనసంఘీయుల దురాగతాలవల్ల భయోత్పాతంచెంది ఎక్కడ గ్రామాలకు పారిపోయిన కమ్యూనిస్టు కార్యకర్తలను, రైతులను గాలించుటకో పోలీసులు భూస్వాములకు సహాయపడుతున్నారు.

అచ్చంపేట తాలూకా సిద్ధాపురం గ్రామ సర్పంచ్ శ్రీ యస్. యం. జహంగీర్ ఈనెల 7 వ తేదీన ఆంధ్రప్రదేశ్ పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్‌ను కలుసుకొని భూస్వాములు, జనసంఘీయుల అత్యాచారాలకు సంబంధించిన వివరాలతోహత్తిన మెమొరాండంను సమర్పించాడు. తక్షిణం సరియైన చర్యలు గైకొనవలసిందిగా కోరారు.

వ్యవసాయ కార్మికోద్యమానికి రంగారెడ్డి జిల్లాలో, ఈ తాలూకా బలీయమైన కేంద్రంగా వున్న విషయం పాఠకులకు విదితమే. రానున్న పంచాయితీ ఎన్నికలలో కమ్యూనిస్టులను ఓడించాలన్న చింతనతో భూస్వాములు, కాంగ్రెసువాదులు, జనసంఘీయులు ప్రజలను భయోత్పాతులను గావిస్తూ కమ్యూనిస్టులపై దాడులకు ఒడిగట్టుతున్నారు.

సిద్ధాపురం గ్రామంలో ప్రస్తుతం రిజర్వు పోలీసు క్యాంపు వుంది. ప్రక్క గ్రామాలకు పారిపోయిన కమ్యూనిస్టులను గాలించి కొరకివి వారిని ఐపేల్ ఫుల్లారెడ్డి గృహంలో నిర్బంధిస్తున్నారు. రిజర్వు పోలీసులు దేవరకొండ తాలూకా గొనబోయినపల్లిలోని కమ్యూనిస్టు కార్యకర్తలను కస్టడీనికితీసుకున్నారు, అని శ్రీ జహంగీర్ తన మెమొరాండంలో తెలిపారు.

అచ్చంపేట పట్టణంలో శ్రీ పోకలవిజయ మోహన్ (జనసంఘ అధ్యక్షుడు) మరికొందరు ఒక ముఠాగా ఏర్పడి ప్రజలను భయోత్పాతులను గావిస్తున్నారు కమ్యూనిస్టులందరినీ తంపుతాం అని బెదిరిస్తున్నాడు.

రిజర్వు క్యాంపు ఫలితంగా కొందరు రైతులు ప్రక్క గ్రామాలకు పారిపోయారు. వారి ఎంతటనో, ప్రధానంగా పంటకు వచ్చిన వరి పంటను అడవి జంతువులు, గ్రామంలోని ఎద్దులు పాడు చేస్తున్నాయి అని జహంగీర్ తెలిపారు.

సిద్ధాపురం నుండి రిజర్వు పోలీసు క్యాంపును ఎత్తివేయ—తలసింది గాను. నిష్పాక్షికమైన విచారణ జరిపి నేరస్థులపై చట్టరీత్యా స్థిరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఐ. జి. పి. ని కోరాడు. తద్వారా శాంతి భద్రతలు పునరుద్ధరింపబడతాయని, గ్రామస్థులలో ప్రశాంత జీవనానికి ప్రజల్లో విశ్వాసాన్ని కలిగించగలుగుతారని విజ్ఞప్తిచేశారు.

# గ్రామీణ ప్రాంతాలకు రేడియో టెలిఫోన్ సౌకర్యాల విస్తరణ

జైపూర్, డిసెంబరు 8

గ్రామీణ ప్రాంతాలకు టెలిఫోన్ సౌకర్యాలను విస్తరించ చేసేందుకుగాను తంతి తపాలా శాఖకుచెందిన పరిశోధనాశాఖ మిక్కిలి శక్తివంతమైన రేడియో టెలిఫోనును అభివృద్ధి చేసింది.

ఈ విషయాన్ని కమ్యూనికేషన్లు పార్లమెంటరీ వ్యవహారాలశాఖ సహాయ మంత్రి శ్రీ బి. కె. గుప్తాల్ నేడిక్కడ పత్రికా విలేకరులకు వెల్లడించారు.

టెలిఫోన్ సౌకర్యాలు యింతవరకూ పట్టణ ప్రాంతాలలోనే అధికంగా కల్పించబడ్డాయనీ, ఎక్కువ ఫ్రీక్వెన్సీగల యీ క్రొత్త పద్ధతి రేడియో టెలిఫోన్ ద్వారా యికముందు, తక్కువ పెట్టుబడితో గ్రామీణ ప్రాంతాలకు టెలిఫోన్ సౌకర్యాలను విస్తరించ చెయ్యటం సాధ్యమవుతుందని కూడా శ్రీ గుప్తాల్ చెప్పారు.

విజయా కెమెరాలు లభించే శ్రీ డి. వి. శేషయ్యగుప్తాగారి మనుమరాలు చిరంజీవి డి. వి. సౌజన్యనాథ్ గుప్తాకన్యా. చిరంజీవి సౌదామిని వెజయంతిదేవి (డాక్టరు ఎన్. వి. కృష్ణశాస్త్రిగారి మనుమరాలు) కిస్సు 10-11-68 వ తేదీన ధర్మ ప్రకాశ కల్యాణ విలాసము ముద్రాసు-7 నందు అతి వైభవముగా వివాహ మహోత్సవము జరిగినది. పురప్రముఖులు, బంధు మిత్రులు పద్మ వధూవరులను నీర్వదించి శ్రీ గుప్తాగారిచే సత్కరింపబడిరి.

# ఉత్తరప్రదేశ్ ఉపాధ్యాయ సమ్మె కొనసాగింపు

లక్నో, డిసెంబరు 9

ఉపాధ్యాయ ప్రతినిధివర్గం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. టి. లాల్‌ను నిన్న కలుసుకున్నప్పటికీ, సమ్మె విరమణ విషయమై లాంఛన పూర్వక చర్చలేమీ జరగలేదని ఉత్తరప్రదేశ్ మాధ్యమిక శిక్షణసంఘ అధ్యక్షుడు శ్రీ ఆర్. ఎన్ రాఘవరామ్ నిన్న పత్రికల వారికి చెప్పారు.

ప్రభుత్వ ఆహ్వానాన్ని పురస్కరించుకొని, శ్రీ హరిహర్‌పాండేయం. ఎల్. సి. నాయకత్వాన ప్రతినిధివర్గ మొకటి శ్రీ లాల్‌ను కలుసుకున్నదని చెప్పారు.

ఉపాధ్యాయ కోర్కెల విషయమై డిసెంబరు 11,12 తేదీలలో చర్చలకు ప్రతినిధివర్గాన్ని సంప్రదించిందిగా విద్యాశాఖ కార్యదర్శినుండి తనకు ఆహ్వానం అందిందని ఆయన చెప్పాడు.

సమ్మెవిరామాన్ని కొనసాగించాలని కార్యాచరణ కమిటీ నిశ్చయించిందని, తమ కోర్కెలను సాధించుకోవాలని ఉపాధ్యాయులు ఈ దృఢసంకల్పంలో వున్నారని ఆయన చెప్పారు.

### కేంద్రమంత్రికి ఫిర్యాదు

స్థానిక తపాలాధికారులు తమ టెలిగ్రాంలను త్రొక్కిపెడుతున్నారని ఉత్తరప్రదేశ్ మాధ్యమిక ఉపాధ్యాయసంఘం కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రికి నిరసనను తెలియచేసింది.

తపాలా అధికారుల ఈ ఎత్తుగడలు ఉపాధ్యాయుల లక్ష్యానికి చేటు కలిగిస్తాయని, ఈ విధంగా ప్రవర్తించవలదని అధికారులకు ఉత్తర్వు వంపవలసిందిగా మంత్రిని కోరారు.

ఉపాధ్యాయ సంఘ టెలిగ్రాంలు అధ్యాపరకమైన విషయంతో కూడినవన్నపాటితో, సంఘం జిల్లాశాఖలను ఉద్దేశించిన 50 టెలిగ్రాంలను కేంద్ర టెలిగ్రాఫ్ అధికారులు త్రొక్కిపెట్టారు.

# రైల్వేల పెట్టుబడిపై పరిపాలనా సంస్కరణ సంఘ సూచనలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 8

రైల్వేలపై సంవత్సరానికి రు. 125 కోట్లకన్న ఎక్కువ పెట్టుబడి పెట్టరాదని పరిపాలనా సంస్కరణల సంఘ అధ్యయన బృందం సూచించింది. ప్రస్తుతం రైల్వేలకు వున్న ట్రాఫిక్‌పై ఆధారపడి ఇంతకన్న ఎక్కువ పెట్టుబడి పెట్టరాదని ఆ బృందం రైల్వేశాఖకు సూచించింది.

ఎతి సంవత్సరం ట్రాఫిక్ 8 శాతం పెరిగినట్లయితే అదనంగా రు. 7.5 కోట్లు పెట్టుబడి పెట్టితే, సరిపోతుందని అధ్యయన బృందం సూచించింది. రైల్వేబోర్డు పెద్ద ఎదకాన్ని అమలు జరిపేటప్పుడు, అందుకు సంబంధించిన వర్షికములకు తెలియచేయాలని ఆ ఎర్పికములు వెనుకబడివున్నట్లయితే, పథకాన్ని వాయిదా వేయాలని పరిపాలనా సంస్కరణల సంఘ అధ్యయన బృందం పేర్కొన్నది.

రైల్వేలలో ట్రాఫిక్ తగ్గుతున్నందువలన పెట్టుబడిపై గట్టి కంట్రోలు వుంచుకోవాల్సిన అవసరంపై అధ్యయన బృందం నొక్కి చెప్పింది. రైల్వేల ఆర్థిక పరిస్థితిపై రైల్వేబోర్డు సమీక్షించుకోవాల్సిన అవసరం వున్నదని బృందం తయారుచేసిన నివేదికలో పేర్కొన్నారు. కొన్ని రైల్వే మండలాల్లో గతకొద్ది సంవత్సరాలుగా వస్తున్న నష్టాలను దృష్టిలో పెట్టుకుని అధ్యయన బృందం పై సూచన చేసింది.

# అమెరికా యుద్ధనౌకల కవ్వింపు చర్యలు

## ఇజ్వెస్తియా హెచ్చరిక

మాస్కో, డిశంబరు 1

రెండు అమెరికా డిస్ట్రాయర్ నౌకలు "దాంగల హుదిరిగా" నేటి ఉదయం నల్ల సముద్రంలోకి ప్రవేశిస్తూ కనిపించాయని సోవియట్ ప్రభుత్వ పత్రిక ఇజ్వెస్తియా నిన్న రాత్రి పేర్కొన్నది.

అయితే తమ యుద్ధనౌకలు నిన్న మధ్యాహ్నం వరకూ నల్లసముద్రంలో ప్రవేశించ లేదనీ, ఒహుశా సోమవారం నాటికి గానీ యివి నల్లసముద్రంలోకి ప్రవేశింపబోవని అమెరికా నౌకాదళం ఒక ప్రకటనలో పేర్కొన్నది

బాస్పొరస్ జలసంధి ద్వారా సోవియట్ అధీనంలోగల నల్లసముద్రంలోకి ఈ అమెరికా యుద్ధనౌకలు ప్రవేశించినట్లు ఇజ్వెస్తియా విలేకరి ప్రత్యక్ష కథనాన్ని ఈ పత్రిక ప్రచురించింది

మాంట్రియన్స్ ఒప్పందాన్ని ఉల్లంఘించి అమెరికా యుద్ధ నౌకలు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నాయని ఇజ్వెస్తియా హెచ్చరించింది.

మాంట్రియన్స్ ఒప్పందం ప్రకారం యుద్ధనౌకలు రాత్రిపూట జలసంధుల గుండా ప్రయాణించరాదు. అణ్వాయుధ మోసలు గగిగిన టార్పెడో మిస్సైల్ ఆయుధాలను తమ యుద్ధనౌకలలో ఒకటి కొనిపోతున్నదని ఇజ్వెస్తియా విలేకరి వ్రాశారు.

అమెరికా యుద్ధనౌకలు నాలుగైదురోజుల పాటునల్ల సముద్రంలో వుంటాయని అమెరికా నౌకాదళ వర్గాలవారు నిన్న వేపల్సులో చెప్పారు.

# సోవియట్-జెక్ నాయకుల చర్చలు

మాస్కో, డిసెంబరు 8

సోవియట్, జెకోస్లోవేకియా నాయకుల మధ్య చర్చలు ప్రారంభం అయినాయి.

ఉక్రేనియా రాష్ట్రంలోని కీవ్‌లో నిన్న ఈ చర్చలు ప్రారంభం అయినట్లు మాస్కో రేడియో నేడు ప్రకటించింది.

సోవియట్-జెకోస్లోవేకియా కమ్యూనిస్టు పార్టీలు సహకారాభివృద్ధి, యితర ఉమ్మడి సమస్యలను ఉభయ పక్షాలు చర్చించినట్లు తరువాత విడుదల చేసిన ప్రకటనలో తెలియచేయబడింది.

సోవియట్ ప్రతినిధివర్గాలకి బ్రెజ్నెవ్ జెక్ ప్రతినిధి వర్గానికి డ్యూబ్‌చెక్ నాయకత్వం వహించారు.

చర్చలు స్నేహపూరిత వాతావరణంలో జరిగాయని మాస్కో రేడియో తెలిపింది.

# జపాన్‌లో పెద్ద భూకంపన

టోక్యో డిసెంబరు 9

జపాన్‌లో నేటి ఉదయం పెద్ద భూకంపన సంభవించింది దీని ఫలితంగా గిడియారాలు కదలడం ఆగిపోయాయి. భవనాల కిటికీలు గలగలమని శబ్దంచేస్తూ ఊగిపోయాయి.

ఈ భూకంపనవల్ల ప్రాణ నష్టంగానీ, పెద్ద ఆస్తినష్టంగానీ జరిగినట్లు వార్తలేమీ అందలేవని, టోక్యోలోని పోలీసు ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

ఈ భూకంపన ఫలితంగా టోక్యో, యోకహామాలో సహా సెంట్రల్ జపాన్‌లోని విస్తృత ప్రాంతంలో 40 సెకండ్ల పాటు భూమి కంపించింది.

# పారిస్‌లో బాంబు పేలుళ్ళు

పారిస్, డిసెంబరు 9

నిన్న పారిస్‌లో కొత్తగా మరో మూడు బాంబు పేలుళ్ళు జరిగాయి. పెర్రరిస్టు రాజకీయ వాదులుగానీ తదితర మూరాలుగానీ ఈ పేలుళ్ళు జరిపినట్లు భావించబడుతూవుంది "ఈ ప్రదర్శనలను" నిరోధించవలసిందిగా ఆ ధ్యక్షుడు డిగోల్ భద్రతా దళ ప్రధానాధికారిని ఆదేశించిన కొన్ని గంటల్లోనే ఈ పేలుళ్ళు సంభవించాయి.

గత వారంరోజుల్లో ఫ్రాన్సులో 10 పేలుళ్లు జరిగాయి. ఈ పేలుళ్ళలో ముగ్గురు వ్యక్తులు గాయపడారు.

నిన్నటి పేలుడువల్ల చాంప్ ఎలెసీరోపై రేనాల్ట్ పానకాల భవనం ధ్వంసమైంది. ఈ మొత్తం సంఘటనలో నాలుగు పేలుళ్ళు వామపక్ష విద్యార్థి గ్రూపులవర్యలని, రేనాల్ట్ ఆస్తిని, మరో మూడుబ్యాంకులనూ ధ్వంసం చేయడానికి యిని ఉద్దేశించినవనీ పోలీసులు ఆరోపిస్తున్నారు.

అదనపైన విషా వర్యలు గైకొనాలని అధ్యక్షుడు డిగోల్ దేశీయాంగమంత్రిని ఆదేశించారు.

# ఉత్తర వియత్నాం ఆరోగ్యమంత్రి మృతి

టోక్యో, డిశంబరు 9

ఉత్తర వియత్నాం ఆరోగ్యశాఖ మంత్రి ఫామ్ నాథాన్ గత శనివారం మరణించారని నిన్న ఇక్కడ అధికార యుతంగా ప్రకటింపబడింది.

ఈయన యుద్ధరంగంలో పర్యవేక్షిస్తుండగా తీవ్రమైన అనారోగ్యానికి గురై మరణించినట్లు ఈ ప్రకటన పేర్కొన్నది.

# మైసూరుచే 5 వికెట్ల నష్టానికి 93 పరుగులు

బెంగుళూరు, డిసెంబరు 9

నేడిక్కడ జరిగిన దక్షిణ మండల రంజీ ట్రోఫీ పోటీలో మైసూరు, లంచ్ విరామ సమయానికి 4 వికెట్లు నష్టపోయి 93 పరుగులు సాధించింది.

నిన్న జరిగిన పోటీలో హైద్రాబాద్ జట్టు 174 పరుగులుచేసి ఆలౌటు అయిన తరువాత మైసూరు జట్టు బ్యాటింగ్ ప్రారంభించి, ఆట ముగిసే సమయానికి ఒకవికెటు నష్టపోకుండా 18 పరుగులు సాధించింది.

తిరిగి ఈ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన మైసూరు జట్టు ఆట ప్రారంభమయిన కొద్దిసేపటికే 2 వికెట్లు నష్టపోయింది. తరువాత లంచ్ సమయానికి 93 పరుగులు చేసి మైసూరు మరొక రెండు వికెట్లను కోల్పోయింది.

ఇప్పటి వరకు మైసూరు జట్టు హైద్రాబాద్‌పై 118 పరుగుల ఆధిక్యతతో వున్నది.

# రఫియా లతీఫ్‌కు స్త్రీల సింగిల్స్ టైటిల్

హైద్రాబాద్, డిసెంబరు 8

పూనాకుచెందిన రఫియా లతీఫ్ నేడిక్కడ జరిగిన దక్షిణ భారత బాడ్మింటన్ స్త్రీల సింగిల్స్ పైనల్స్ పోటీలో గెలుపొంది ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకున్నది

ఎగ్జిబిషన్ క్లబ్‌లో నేటితో ముగిసిన పోటీల్లో మైసూరుకు చెందిన సతీష్ భాటియా పురుషుల సింగిల్స్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకున్నాడు.

వివరాలు:

రఫియాలతీఫ్ 11-7, 7-11, 11-2 స్కోరుతో శోభామూర్తి (బొంబాయి) ని ఓడించింది. సతీష్ భాటియా 15-12, 15-8 స్కోరుతో రోషన్‌ఘోష్ (రైల్వేస్) ను ఓడించాడు. దారికల ఛాంపియన్ షిప్ శేరకు చెందిన జెస్సీపీరిస్ 11-1, 11-1 స్కోరుతో ఉమాసుబర్యన్‌ను ఓడించి గెలుచుకున్నది.

డబుల్స్ టైటిల్‌ను రోషన్‌ఘోష్, సి.డి దొరస్‌లు 11-15, 15-7, 15-5 తో సతీష్ భాటియా, ఫిరోజ్‌లాదరిలను ఓడించి గెలుచుకున్నారు. శోభామూర్తి, మందాకెల్కరులు 15-8, 15-10 స్కోరుతో రఫియా లతీఫ్, జెస్సీ పీరిస్‌లను ఓడించి స్త్రీల డబుల్స్ టైటిల్‌ను గెలుచుకున్నారు.

గెలుపొందినవారికి రెవెన్యూ శాఖామంత్రి శ్రీ వి. వి. రాజు బహుమతులను యిచ్చారు.

## సదరన్ కమాండ్ విజయం

హైద్రాబాద్, డిసెంబర్ 8

నేడిక్కడ జరిగిన ఇంటర్ సర్వీసెస్ వాలీబాల్ లీగ్ ఛాంపియన్‌షిప్ పోటీలో సదరన్ కమాండ్ 15-6 11-15, 15-7 తో వెస్ట్రన్ కమాండ్‌ను ఓడించి ఛాంపియన్ షిప్‌ను నిలుపుకున్నది.

ఈ రోజుతోముగిసిన పోటీలో సదరన్ కమాండ్‌కు మొత్తం 8 పాయింట్లువచ్చాయి. వెస్ట్రన్- సెంట్రల్‌కమాండ్‌లు సమానంగా 6 పాయింట్లు సంపాదించి సంయుక్త రన్నర్సుగా గెలుపొందాయి. నావేవ, విమానదళాలు సమానంగా 4 పాయింట్లు సంపాదించి తృతీయస్థానాన్ని గెలుచుకున్నాయి

## రాజస్థాన్ గెలుపు

ఉదయపూర్, డిసెంబరు 8

9 సార్లు మండల ఛాంపియన్ షిప్‌ను గెలుపొందిన రాజస్థాన్ నేడిక్కడ జరిగిన మధ్యమండల రంజీ ట్రోఫీ పోటీలో 10 వికెట్ల అధిక్యతతో ఉత్తరప్రదేశ్ జట్టును ఓడించింది.

ఈరోజు జరిగిన పోటీలో రాజస్థాన్ బౌలర్ జోషి 45 పరుగులకు 4 వికెట్లను పడగొట్టాడు. రాజ్‌సింగ్ రెండు వికెట్లను, గట్టని, బాబ్‌నగర్, పార్థసారథిలు ఒక్కొక్క వికెట్‌ను పడగొట్టారు. ఉత్తర ప్రదేశ్ ఆలౌట్ అయిన తరువాత రాజస్థాన్ బ్యాటింగ్ ప్రారంభించి అవసరమయిన 33 పరుగులను చేసి విజయాన్ని సాధించింది.

స్కోరు వివరాలు:

ఉత్తరప్రదేశ్ : 147, 147 రాజస్థాన్ : 202, 32 (ఒక్కవికెట్‌నష్టపోకుండా)

## ఉత్తర ప్రదేశ్ గెలుపు

ఉదయపూర్, డిశంబరు 8

ఆయుర్వేదిక సేవాశ్రమ వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలో ఉత్తర ప్రదేశ్ జట్టు ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకున్నది.

ఉత్తర ప్రదేశ్ 15-7, 15-8 15-8 స్కోరుతో. బొంబాయి వాలీబాల్ అసోసియేషన్‌ను ఓడించింది. స్త్రీల ఛాంపియన్‌షిప్ పోటీలో 15-9, 15-4 స్కోరుతో బికనీరుజట్టు ఉదయపూర్‌ను ఓడించింది.

# విజయవాడలో పోర్కుక్లబ్ స్థాపన

విజయవాడ, డిసెంబరు 8

గతరాత్రి ఇక్కడ జరిగిన అధికారుల, అనధికారుల సమావేశంతో పోర్కుక్లబ్‌ను ఏర్పాటు చేశారు. సమావేశానికి జిల్లాలోని ప్రముఖ కోళ్ళపెంపకందార్లు ఎక్కువమంది హాజరయ్యారు.

ప్రస్తుతంవున్న ఆహార కొరతను తీర్చేందుకు ఎక్కువగా ప్రజల సాంఘిక ఆహారాలను ఆహారాలనుమార్చాలని సమావేశంలో ప్రసంగించినవారు పేర్కొన్నారు. ఇంతవరకు సంప్రదాయమైన ఆహార వాడకంను పెంచాలనీ, దేశంలో కొరతగావున్న మాంసకృతులను పెంపు చేయాలని సమావేశంలో నిర్ణయం చేశారు.

విజయవాడలో ఈరోజు స్థాపించిన పోర్కుక్లబ్‌తో కలిపి ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 4 పోర్కుక్లబ్‌లు వున్నాయి. మిగిలిన మూడు పోర్కుక్లబ్‌లు తిరుపతి, నెల్లూరు, గుంటూరులలో వున్నాయి.

# రోగనిరోధం దృష్ట్యా వైద్య పరిశోధనలు జరగాలి

## రాష్ట్రపతి సూచన

బొంబాయి, డిసెంబరు 9

ప్రజారోగ్యంపట్ల శ్రద్ధ వహించటంలో రోగ నిరోధం, తొలిదశల్లోనే రోగాలను గుర్తించడం అన్నవి రెండు ముఖ్యమైన అంశాలని రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుసేన్ నిన్న యిక్కడ చెప్పారు.

హృద్రోగాల నిరోధానికి, హృద్రోగం పునరావాసానికి సంబంధించిన సంస్థానికి ప్రాముఖ్యత్వం చేస్తూ రాష్ట్రపతి యీ విషయం చెప్పారు.

రోగ నిరోధం అన్నది అన్ని దేశాలకూ అవసరమే. అయితే, వనరులు తక్కువగా గల భారతదేశం వంటి పేద దేశంలో యిది మరింత అవసరమని రాష్ట్రపతి అన్నారు.

నిరంతరం మానసిక, శారీరక ఒత్తిడితో, వేగవంతమైన జీవితాలుగడపవలసి వస్తున్న పట్టణ ప్రాంతాల్లో హృద్రోగాలు అధికంగా ఉన్నాయనీ, కాగా, హృద్రోగాల విషయంలో ముఖ్యంగానూ, యితర రోగాల విషయంలోనూ పరిశోధన జరగాలని రాష్ట్రపతి సూచించారు.

ఎక్కువకాలం హాస్పిటల్లో ఉండి చికిత్స పొందే అవకాశాలు అధిక సంఖ్యాకులకు లేనందున రోగనిరోధం పట్లనే పరిశోధనలను కేంద్రీకరించాలని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు.

ప్రజల్లో చిన్నతనం నుండీ ఆరోగ్య దృష్టిని పెంపొందించేందుకు గాను వైద్యులకు, విద్యావేత్తలకు, ప్రచారకులకు మధ్య సమన్వయం సాధింపబడాలని రాష్ట్రపతి చెప్పారు.

ఇటీవల మస్తిష్క సంబంధమైన వ్యాధులు ఎక్కువవుతున్నాయనీ, యిందుకు సంబంధించిన పరిశోధనలు విశేషంగా జరగాలని మహారాష్ట్ర గవర్నరు డాక్టర్ పి. వి. చెరియన్ చెప్పారు.

పట్టు ప్రాంతాల్లోవైద్య నిపుణులసేవ లభ్యమవుతోందనీ, అయితేవారుకూడా ఎప్పటికప్పుడు నూతనంగా వస్తున్న వైద్య పరిజ్ఞానాన్ని సంతరించుకుంటూ ఉండాలనీ, నిపుణుల సేవను గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరింపచెయ్యాలనీ డాక్టర్ చెరియన్ చెప్పారు.

# బ్రహ్మపుత్రకు నదీ లోయ కమిషన్

## లోక్ సభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 9

దిగువ మినిసిపి నదికొరకు ఏర్పాటు చేసిన నదీ లోయ కమిషన్ వంటి కమిషన్‌ను బ్రహ్మపుత్ర నదికి కూడా ఏర్పాటు చేయాలని లోక్‌సభలో ఇరిగేషన్ శాఖా మంత్రి డాక్టర్ శ్రీ కె.ఎల్. రావు అన్నారు.

బ్రహ్మపుత్రనది వరదలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఏ చర్యలను తీసుకుంటున్నదని అస్సాంకు చెందిన నభ్యులు ప్రశ్నించగా శ్రీ రావు పై విధంగా సమాధానం చెప్పారు.

బ్రహ్మపుత్ర నదిపై ఆనకట్ట కట్టే అవకాశంలేదని శ్రీ రావు అన్నాడు. ఇందుకు ఎటువంటి పరిశీలన జరపలేదని, కనీసం స్థలపరిశీలన కూడ చేయలేదని అన్నాడు.

ప్రస్తుతం ఏర్పాటు చేయవలసివున్న నదీలోయ కమిషన్ ఈ విషయంపై దర్యాప్తు జరుపుతుందని శ్రీ రావు అన్నారు. ఇదివరకు ఉపయోగకరంగాను, పొదుపుగాను వుంటుందని అన్నారు.


# నన్నుమరిచిపోబోకండి



నేను మీ జీవిత బీమా పట్టాను. మీరు క్షామకం వుంచుకోవలసిన ప్రేమ పాత్రమును. మీకు, మీ పైన ఆధారపడివున్న వారికి భద్రతా చిహ్నాన్ని. కాగా, నన్ను అప్పుడప్పుడు గుర్తు చేసుకుంటూ వుండండి. కింది విషయాలను పరిశీలించండి.

- ఆమోదించబడిన మీ వయస్సు
- మీ చిరునామాలో మార్పు
- పట్టా పరిశీలించబడవలసినవారి పేరు

మీమ్మ ఇబ్బంది పెట్టడం నాకు నుతరాదూ ఇష్టంకాదు. అందుచేతనే నేనే పరిశీలించండి. సరియైన కార్యాలయంలో సూచించండి. ప్రేమియం చెల్లించండి.

జీవిత బీమాకు ప్రత్యామ్నాయం మరొకటి లేదు

SP LIC 12 71


# కేరళ ఉగ్రవాదుల విద్యార్థి నాయకుని అరెస్టు

తిరువనంతపురం డిసెంబర్ 9

ఉగ్రవాద విద్యార్థి నాయకుడు ఎ పి. ఫవుస్సును పోలీసులు నేడు ఒక పెద్ద హోటల్‌లో అరెస్టు చేశారు.

యూనివర్శిటీ కాలేజీలో యం. ఎ. చదువుతున్న శ్రీ ఫవుస్సు యూనివర్శిటీ గోడలనిండా మావో బోధనలు రాశాడనే ఆరోపణపై అతనిని అరెస్టుచేయటం జరిగింది. శ్రీ ఫవుస్సు రూములోవున్న మావో పటాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## ఉగ్రవాదుల ఆయుధాలు స్వాధీనం

కొట్టియార్ అడవులలో ఉగ్రవాదులు పదలిపోయారని చెప్పబడుతున్న ఆయుధాలను నిన్న రాత్రి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న వాటిలో 4 రైఫిళ్ళు, తుపాకీగుండ్లు, రెండు జతల పోలీసుల బట్టలు, ఇతర బట్టలు, నేవింగ్ టూల్స్, ఇంకా కొన్ని ఇతర వస్తువులు వున్నాయి అడవిలో మరికొన్ని ఆయుధాలను ఉగ్రవాదులు దాచి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.


SOVIET UNION — Illustrated Monthly — 1 - Year 7.00; 2 - Year 11.00; 3 - Year 14.00

SOVIET WOMAN — Monthly Magazine — 1 - Year 5.00; 2 - Year 7.00; 3 - Year 10.00

Moscow NEWS — Weekly Newsmagazine — 1 - Year 4.50; 2 - Year 7.00; 3 - Year 9.00

SPORT in the USSR — Sports Monthly — 1 - Year 4.00; 2 - Year 6.00; 3 - Year 8.00

soviet Film — Screen Monthly — 1 - Year 8.00; 2 - Year 12.00; 3 - Year 16.00

Culture and LIFE — Cultural Monthly — 1 - Year 7.00; 2 - Year 11.00; 3 - Year 14.00

INTERNATIONAL AFFAIRS — Foreign Affairs Monthly — 1 - Year 7.00; 2 - Year 11.00; 3 - Year 14.00

SOVIET LITERATURE — Literary Monthly — 1 - Year 7.00; 2 - Year 11.00; 3 - Year 14.00

New TIMES — Political Weekly — 1 - Year 6.00; 2 - Year 9.00; 3 - Year 12.00

Subscription Campaign

GIFT

12-sheet multi-coloured calendar 1969 depicting Folk Dances of the USSR. 2-year and 3-year subscribers will receive, in addition, calendar for 1970 and 1970, 1971 respectively. Calendars limited, subscribe early to avoid disappointment.

A WINDOW ON THE SOVIET UNION

COMPETITION — 1969

| | GIFT |
|---|---|
| Collectors of 50 to 250 subscribers | A Diary for 1969 |
| Collectors of 251 to 500 subscribers | Alarm Clock |
| Collectors of 501 to 800 subscribers | Electric Shaver |
| Collectors of 801 to 1500 subscribers | Wrist Watch |
| Collectors of 1501 to 2500 subscribers | Camera |
| Collectors of above 2500 subscribers | Transistor Radio |

FOR TOP COLLECTORS : Ten day's Free Trip to the USSR

All the above collectors will receive, in addition, a Diary for 1969.

SUBSCRIBE NOW

ACMARK

Visalaandhra Publishing House
Eluru Road Centre : : Vijayawada-2

Visalaandhra Book House
Sultan bazar : : Hyderabad


విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: నేమురుపల్లి శ్రీకృష్ణ, ముద్రణ : స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్, విజయవాడ-4.